తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-8-2017 మంగళవారం సంపుటి :23 సంచిక : 181 పేజీలు :12 వెల : 5.00

డిసెంబర్‌కు భగీరథ పూర్తి

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు నీటి సరఫరా

జలాశయాల్లో కనీస నీటి నిల్వలు

అధికారులకు మంత్రి హరీష్ ఆదేశం



సోమవారం హైదరాబాద్‌లో మిషన్ భగీరథపై సమీక్ష జరుపుతున్న మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకాన్ని ఈ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని నీటి పారుదలశాఖ మంత్రి టి.హరీష్‌రావు ఆదేశించారు. రాష్ట్రంలో డిసెంబర్ నుంచే తాగునీటి సరఫరా ప్రారంభం కావాల్సి ఉంద న్నారు. ఇందుకోసం జలాశయాల్లో కనీస నీటి మట్టాలను పాటించాలన్నారు. జాతీయ జలవిధానంలో భాగంగా తాగు నీటి పథకాలకు మొదటి ప్రాధాన్యతనివ్వాల్సి ఉందన్నారు. ఇందుకోసం జలాశయాల్లో కనీస నీటి మట్టాలను గుర్తిం చాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథకు ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి పనులను ప్రభుత్వం ముందుకు నడిపిస్తుందన్నారు. కాళేశ్వ రం ప్రాజెక్టులో ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు కీల క బ్యాలెన్సింగ్ జలాశయాలుగా ఉన్నాయి. దీంతో గోదా వరి నీటిని ఈ జలాశయాల్లోకి నింపగలిగితే హైదరాబాద్‌కు తాగునీటి అవసరాలతో పాటు మిషన్ భగీరథ ద్వారా పరి సరాల్లోని వందలాది గ్రామాలు,పట్టణాలకు తాగునీటి సమ స్య శాశ్వతంగా పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. ఈ దిశగా తాగునీటి పథకాల అధి కారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని ముం దుకు సాగాలని సూ చించారు. తాగునీటి పథకాలను అమ లు చేస్తున్న వివిధ సంస్థల అధికారులతో మంత్రి హరీష్ రావు జలసౌధలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్, పట్టణ తాగునీటి సరఫరా అధికారుల తో పలు అంశాలపై చర్చించారు. వివిధ జలాశయాలపై ఆధారపడిన తాగునీటి పథకాల అమలు ఏ స్థాయిలో ఉన్నదో ఈ సందర్భంగా అధికారులు ≫2



సోమవారం విజయవాడలో మీడియాతో పవన్ కల్యాణ్

అక్టోబరు తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి

రాజకీయ లబ్ధికోసం పనిచేస్తే నష్టమే

కాపు రిజర్వేషన్ల అంశం సున్నితమైంది

విజయవాడలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

విజయవాడ, జూలై31 ప్రభాతవార్త: దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ఉన్న కిడ్నీ సమస్యను మీడియా ముందుకు తీసుకొచ్చిందని, తన బాధ్యతగా అక్కడ పర్యటించి బాధితుల ఆవేదనను ప్రపంచానికి తెలయజేప్పానని జనసేన అధినేత, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అనంతరం తొలిసారిగా ఆయన విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ≫2

ఎస్టీ ఆవాస ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యం

మొత్తం 1200 ఎస్టీ ఆవాస ప్రాంతాలు, మొదటి ఏడాది రూ.250 కోట్ల ఖర్చు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై31: రాష్ట్రంలోని అన్ని గిరిజన ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించడానికి రూపొందించిన మూడేళ్ల ప్రణాళికను ఈ యేడాది నుంచే పకడ్బందీగా అమలు చేయాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేక స్థానికులు అత్యవసర సమయాల్లో పడుతున్న ఇబ్బందులపై సిఎం కెసిఆర్ స్పందించారు. సిఎంఓ ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డితో పాటు ఇతర అధికారులతో మాట్లాడారు. ఉట్నూరు ప్రాంతంలోని దొంగచింత-సోనాపూర్ రహదారిని వెంటనే నిర్మించాలని ఆదేశించారు. మొదటి ఏడాది నిర్మించతలపెట్టిన రహదారుల జాబితాలో దీనిని చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగతా ఎస్టీ ≫2

కెల్విన్, జీషాన్ ఎలా తెలుసు?

వాళ్ల డైరీల్లో మీ పేరెందుకుంది?

డ్రగ్స్ విచారణలో నటుడు తనీష్‌ను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసిన ఎక్సైజ్ అధికారులు

నాలుగు గంటల పాటు కొనసాగిన విచారణ

మరో ఇద్దరు వ్యాపారులనూ నాలుగు గంటలపాటు ప్రశ్నించిన సిట్

నేటి విచారణకు మరో నటుడు నందు



సోమవారం విచారణ కోసం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయానికి వచ్చిన నటుడు తనీష్

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన డ్రగ్స్ మాఫియాపై అబ్కారీ శాఖ విచారణ 11వ రోజుకు చేరింది. సోమవారం నాటి విచారణకు యువ హీరో తనీష్ హాజరుకాగా ఆయనతో పాటు అఖిల్ చౌదరి, నిరుపమా రెడ్డి అనే ఇద్దరు వ్యాపారులను సిట్ అధికారులు 4 గంటల పాటు భిన్న కోణాల్లో విచారించారు. వీరి విచారణ అంతా డ్రగ్స్ మాఫియా డాన్ కెల్విన్, అతని ముఖ్య అనుచరుడు జీషాన్ చుట్టూ తిరిగినట్లు సమాచారం. కాగా సిట్ అధికారుల ప్రశ్నల కు తనీష్ ఇబ్బంది పడినట్లు సమాచారం. కాగా మంగళవారం నాటి విచారణకు మరో యువ హీరో అనంద కృష్ణ అలియాస్ నందు హాజరు కానున్నాడు.

హైదరాబాద్ కేంద్రంగా వెలుగు చూసిన డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్న అబ్కారీ శాఖ ఇందులో సంబంధం వున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వా రిని వరుసగా ప్రశ్నిస్తున్న వైనం కొనసాగుతూనే వుంది. ఇప్పటి వరకు ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ మొదలుకొని క్యారక్టర్ నటుడు సుబ్బరాజు, హీరోలు తరుణ్, నవదీప్, హీరోయిన్లు చార్మికౌర్, ముమైత్‌ఖాన్‌లతో పాటు మరికొందరు టాలీవుడ్ ప్రముఖులను విచారించిన అబ్కారీశాఖ వారం రోజులుగా వీరితో పాటు రోజుకు ఇద్దరు వ్యాపారులను క్రమం తప్పకుండా విచారిస్తోంది. ఇందులో భాగంగానే సోమవారం నాడు యువ హీరో తనీష్‌తో పాటు నగరానికి చెందిన ఇద్దరు యువ వ్యాపారులు అఖిల్ చౌదరి, నిరుపమా రెడ్డిలను సిట్ అధికారులు ప్రశ్నించారు. కెల్విన్ డైరీ, అతని సెల్‌ఫోన్ కాల్‌లిస్టులో తనీష్‌తో పాటు వ్యాపారులు అఖిల్ చౌదరి, నిరుపమారెడ్డిల పేర్లు వుండడంతో వారిని విచారించిన అధికారులు డ్రగ్స్ మాఫియాతో వీరికున్న సంబంధాలపై నిగ్గు తేల్చారని తెలిసింది. ఇందులో భాగంగా మొదట త నీష్‌ను విచారించిన సిట్ అధికారులు జీషాన్ డైరీలో నీ పేరు ఎందుకు వుందని అడిగారని తెలిసింది. జీషాన్‌తో పాటు కెల్విన్ డైరీలో కూడా నీ నంబర్ వుండడం వెనుక మతలబు ఏమిటీ...? అని ప్రశ్నించారని సమాచారం. నీకు మాదకద్రవ్యాల అలవాటు వుందా...? వుంటే ఎప్పటి నుంచి వుంది....? ఎవరికైనా మాదక ద్రవ్యాలు సరఫరా చేసేవాడివా...? చేస్తే ఎప్పటి నుంచి చేసేవాడివి...? ఇందుకోసం మాదకద్రవ్యాలను ఎక్కడి నుంచి కొనేవాడివి...? కెల్విన్ నుంచా...? జీషాన్ నుంచా...? అని సిట్ అధికారులు పదే పదే ప్రశ్నించారని సమాచారం. టాలీవుడ్‌లో మాదకద్రవ్యాల అలవాటు వున్న వారు ఎంత మంది...? ఈ విషయంలో నీ వద్ద వున్న సమాచారం ఏమిటీ..? అని కూడా సిట్ అధికారులు గుచ్చి గుచ్చి అడిగారని తెలిసింది. మాదకద్రవ్యాల ≫2

వణికిస్తున్న స్వైన్ ఫ్లూ

గాంధీ ఆసుపత్రిలో పెరుగుతున్న 'స్వైన్' కేసులు

ఇప్పటికే ముగ్గురు మృతి, ఆరుగురికి వైద్య చికిత్సలు

ముందు జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు



హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: తెలంగాణలో స్వైన్ ఫ్లూ క్రమంగా విస్తరిస్తోంది. గాంధీ ఆసుపత్రిలో పాజిటివ్‌గా నిర్ధారించిన కేసుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే స్వైన్ ఫ్లూ వ్యాధి కారక హెచ్1ఎన్1 వైరస్ బారిన పడి ఇద్దరు గర్భిణులు మృతి చెందగా, సోమవారం బాలుడు మృతి చెందాడు. దీంతో తాజాగా స్వైన్ మహమ్మారికి బలైన వారి సంఖ్య మూడుకు చేరింది. కాగా, మరో ఆరుగురు అనుమానితులకు చేసిన పరీక్షలలో పాజిటివ్‌గా తేలడంతో గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్వైన్ ఫ్లూ వార్డులో వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. ఇటీవలి కాలంలో కాస్త తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన స్వైన్ ఫ్లూ తిరిగి విజృంభిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అయితే, వీరి మరణానికి స్వైన్ ఫ్లూతో పాటు ఇతర కాంప్లికేషన్స్ కూడా కారణమని వైద్యులు పేర్కొంటున్నారు. గత నెలలో దాదాపు 60 మందికి స్వైన్ అనుమానంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో పది మందికి పాజిటివ్ రిజల్ట్ వచ్చింది. రాబోయే రోజుల్లో ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య క్రమక్రమంగా పెరిగే అవకాశం ఉందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమయంలోనే స్వైన్ ఫ్లూ వైరస్ ఒకరి నుంచి మరొకరికి త్వరగా వ్యాప్తి చెందుతోంది. ఇదిలా ఉండగా, ప్రజలు స్వైన్ ఫ్లూ పట్ల అత్యంత జాగ్రత్తగా ≫2



సరిహద్దుల్లోకి చొచ్చుకొని వచ్చిన చైనా దళాలు

ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ఉద్రిక్తత

ఢిల్లీ, జూలై 31, ప్రభాతవార్త: భారత సరిహద్దులోకి మరోసారి చైనా చొచ్చుకొచ్చింది. సిక్కిం, భూటాన్, చైనాల సరిహద్దుల్లోని ట్రైజంక్షన్ డోక్లామ్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో మరల చైనా దళాలు భారత్‌లోకి దూసుకొచ్చాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లా బారాహౌతి ప్రాంతంలో ఈనెల 26వ తేదీన పది మంది చైనా సైనికులు అక్రమంగా ప్రవేశించారు. ఇప్పటికే నెల రోజులకు పైగా డొక్లామ్‌లో ఇరు సేనలు భారీ ఎత్తున మోహరించాయి. డొక్లామ్ సమస్య పరిష్కారం కాకముందే చమోలీ జిల్లాలోకి చైనీయులు చొచ్చుకురావడంపై సరిహద్దు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాఖండ్, చైనాకు మధ్య దాదాపు 350 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉంది. అప్పుడప్పుడు భారత్‌లోకి రావడం తిరిగి వెళ్లడం తదితర చర్యలు పాల్పడడం ద్వారా చైనా మైండ్‌గేమ్‌కు పాల్పడుతోందని రక్షణ నిపుణలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ చైనా పర్యటనలో ఉండగా ఈ సంఘటన నెలకొనడం గమనార్హం. గతంలో కూడా ఇదే ≫2

మరో నాలుగు రోజులు అధిక ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో మరో 4రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. విదర్భ నుండి దక్షిణ తెలంగాణ వరకూ భూ ఉపరితల ద్రోణి ఉన్నప్పటికీ అది అల్పపీడనంగా మారే అవకాశాలు లేకపోవడంతో అగస్టు 3, 4 తేదీల వరకూ వర్షాలు కురిసే వీలు లేదని స్పష్టం చేశారు. ఈ 4రోజులూ ఉష్ణోగ్రతలు సాధారణంతో పోలిస్తే అధకంగా నమోదవుతాయని తెలిపారు. కాగా బంగాళాఖాతంలోని పడమర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తున సముద్రంపై ఉన్న ఉపరితల ద్రోణి ప్రభావంతో దక్షిణ ఒడిశా, కోస్తా ఆంధ్రల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే బలహీనంగా ఉన్న రుతుపవనాలు మరింత బలహీనపడతాయని, తదుపరి వారం రోజుల వ్యవధిలో వాతావరణంలో మార్పులు పెద్దగా చోటు చేసుకోకపోవచ్చని అంచనా వేశారు.



నేటి నుంచి కొత్త ట్రాఫిక్ నిబంధనలు

వాహనదారులు తప్పులు చేస్తే జరిమానా పాయింట్లు

12 పాయింట్లు దాటితే ఏడాది పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలో అంతకంతకూ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, వాహనదారులు నియమ నిబంధనలకు లోబడి వాహనాలను నడిపేందుకు వీలుగా సర్కారు ముందుగా ప్రకటించినట్లుగా నేటి నుంచి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధుల్లో నూతన ట్రా ఫిక్ నిబంధనలు అమలు కానున్నాయి. ఈ నిబంధనల ప్రకారం తప్పులుచేసే వాహనదారులకు ఒక్కో తప్పుకు కొన్ని జరిమానా పాయింట్లు విధిస్తారు. ఈ పాయింట్లు రెండేళ్ల వ్యవధిలో 12 దాటితే మొదటిసారి ఏడాది పాటు, రెండవసారి రెండేళ్లు, మూడవ సారి మూడేళ్ల పాటు ≫2

ఇంత దారుణమా?

పరామర్శకు సిఎం ఎందుకు రాలేదు?

జరిగిన అన్యాయం అత్యంత బాధాకరం

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

కంటతడిపెట్టిన లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

పోలీసు బాధిత కుటుంబాలకు పరామర్శ

సిరిసిల్లకు తరలి వచ్చిన కాంగ్రెస్ నేతలు



సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల, జిల్లెళ్ల గ్రామాల్లో బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్. చిత్రంలో ఉత్తమ్, గీతారెడ్డి, వి.హెచ్ తదితరులు

రాజన్న సిరిసిల్ల, జూలై 31, ప్రభాతవార్త: చనిపోయిన, పోలీస్ దెబ్బలకు గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు రాలేదని అఖిల భారత కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ ప్రశ్నించారు. సోమవారం మధ్యాహ్నం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలం నేరెళ్ళ, జిల్లెళ్ల గ్రామాల్లో దళితులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించిన భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటన గురించి మీరాకుమార్‌కు భాదిత కుటుంబ సభ్యులు విలపిస్తూ తమ గోడు వెల్లబోసుకోగా మీరాకుమార్ ఓదార్చారు. అనంతరం ఇసుక లారీ ఢీ కొని మృతి చెందిన రెండు కుటుంబాలకు 50 వేలరూపాయలు, పోలీసుల హింసకు గురైన బాధిత కుటుంబాలకు 25 వేల రూపాయల చొప్పున నగదును ఆర్థిక సహాయంగా మీరాకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మీరాకుమార్ మాట్లాడుతూ దళితులు, బిసీలను పోలీసులు చిత్రహింసలకు గురి చేస్తే సిఎం, మంత్రి కెటిఆర్, ఎంపి వినోద్‌కుమార్‌లు పరామర్శించడానికి ఎందుకు రాలేదన్నారు. ఇసుక మాఫియాతో బందుత్వముందా తెలుపలాని డిమాండ్ చేశారు. దళితులపై పోలీసుల దాడితో సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. హింసకు గురి చేసిన వారు జైలుకు వెళ్ళాల్సిందేనని వారిని వదిలిపెట్టవద్దన్నారు. బాధిత కుటుంబాలకు అండా ఉంటామని హామీ ఇచ్చారు. భాదిత కుటుంబ సభ్యుల పిల్లలను మంచి స్కూల్ చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసకుంటామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ఉత్తంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ దళిత, బిసీలను చిత్రహింసలకు గురి చేశారని ఈ సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. బాదితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు షబ్బీర్‌అలీ, జానారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, మాజీ ఎంపీలు పొన్నం ప్రబాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు హన్మాంతరావు, ఆరెపల్లి మోహన్, నేరెళ్ళ శారద, కటుకం మృత్యుంజయం, తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు తరలివచ్చారు.



సోమవారం న్యూఢిల్లీలో పార్లమెంటు అనుబంధ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో స్పీకర్ సుమిత్రా మహాజన్ తదితరులు

మొదటి త్రైమాసిక ఆదాయం రూ.19వేల 489 కోట్లు

కేంద్రం నుంచి టాక్స్‌లో వాటా వచ్చింది రూ.2వేల 366 కోట్లు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై31: తెలంగాణ రాష్ట్రం 2017-18 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసిక ఆదాయ వ్యయాలను వివరాలను ప్రభుత్వం సోమవారంనాడు వెల్లడించింది. మొత్తం ఆదాయం రూ.19వేల 489 కోట్లు, ఇందులో కేంద్రం నుంచి వచ్చిన టాక్స్‌లో వాటా రూ.2వేల 366 కోట్లు. గ్రాంట్ ఎయిడ్‌లు రూ.2వేల 262 కోట్లు. మొత్తంఖర్చు రూ.31వేల 29 కోట్లు. ఇందులో రెవెన్యూ ఖర్చు రూ.21వేల 930 కోట్లు, కాపిటల్ ఎక్స్‌పెండీచర్ రూ.9వేల 99 కోట్లు. రెవెన్యూ లోటు రూ.10వేల 540 కోట్లు. ఈ లోటును అప్పులు, ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వం సేకరించింది.

రావిర్యాలలో ఎలక్ట్రానిక్ తయారీకి కేంద్రం అనుమతి

ఇదిలా ఉండగా, రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్‌కు కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. రూ.667 కోట్లతో 600 ఎకరాల్లో క్లస్టర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

లెదర్ పార్క్‌కు రూ.10 కోట్లు విడుదల

తెలంగాణలో మొదటి లెదర్ పార్క్ ఏర్పడుతోంది. ఇది ఆర్మూర్ నియోజకవర్గంలో ఏర్పడుతుంది. ఈ మేరకు ప్రభుత్వం రూ.10కోట్ల ఒక్క లక్ష రూపాయలు మంజూరు చేసింది. దాదాపు 10 సంవత్సరాల నుంచి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్న లెదర్ పార్క్‌కు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎంపీ కవితకు ధన్యవాదాలు తెలిపారు.

సరిహద్దుల్లోకి చొచ్చుకొని వచ్చిన చైనా దళాలు

>> తీరున చైనా సైనికులు భారత్ సరిహద్దులోకి వచ్చారు. కొద్ది రోజుల క్రితం బారాహౌతి ప్రాంతంలోకి చైనా సైన్యం రావడంతో స్థానిక జిల్లా యంత్రాంగం, ఐటీబీపీ దళాలు రంగంలోకి దిగి వెళ్లిపోమ్మని చైనా సైనికులను కోరాయి. కొని రోజుల పాటు జరిగిన చర్చల అనంతరం చైనీయులు వెనక్కు వెళ్లిపోయారు. ఇటీవలే చైనా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఒక హెలికాప్టర్ భారత గగనతలంలోకి వచ్చి చక్కర్లు కొట్టి కొంతసేపటికి వెళ్లిపోయింది. కశ్మీర్‌లోని లద్దాఖ్ నుండి అరుణాచల్‌ప్రదేశ్ వరకూ చైనాతో సుదీర్ఘమైన సరిహద్దు ఉంది. కేవలం సిక్కింలోనే ఇరు దేశాలు సరిహద్దును అధికారికంగా గుర్తించాయి. బ్రిటిష్ పాలనలో చైనా, బ్రిటిష్ ఇండియాల మధ్య మెక్‌మోహన్ రేఖను సరిహద్దుగా గుర్తించారు. 1950 తరువాత చైనా ఈ రేఖను గుర్తించ లేదు. ఎంతగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఎక్కువ భాగం తమదేనని వాదిస్తుండడం విశేషం. చైనా సరిహద్దుల్లో రోడ్ల నిర్మాణంతో పాటు సైనిక స్థావరాలను నెలకొల్పి ఆధునాతన ఆయుధాలను నిల్వ చేయడాన్ని రక్షణరంగ నిపుణులు సూచిస్తున్నారు.

వణికిస్తున్న స్వైన్ ఫ్లూ

>> ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అధిక జ్వరం, విపరీతమైన దీమిడి (రన్నింగ్ నోస్), విపరీతమైన దగ్గు, వంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరుతున్నారు. అలాగే, ఎక్కువ రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎక్కువ సేపు ఉండరాదని, ఎదుటి వారితో కరచాలనం చేయడం సాధ్యమైనంత మేర తగ్గించాలని, అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నోరు, ముక్కుకు శుభ్రమైన బట్టను అడ్డుగా పెట్టుకోవాలని పేర్కొంటున్నారు. మరోవైపు, స్వైన్ ఫ్లూ వ్యాధి విజృంభించకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలలోని ప్రధాన ఆసుపత్రులు మొదలు గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వైన్ ఫ్లూకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుతున్నారు. అనుమానిత వచ్చే ఎవరికైనా అన్ని పరీక్షలు నిర్వహించాలని, ఒకవేళ స్వైన్ ఫ్లూ లక్షణాలు కనిపించిన పక్షంలో రక్త నమూనాలను ఐపీఎంకు పంపడంతో పాటు ఆ వ్యక్తి వివరాలను ప్రత్యేకంగా ఉంచాలని వైద్యా సిబ్బందికి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తి ప్రైవేటు ఆసుపత్రిలో చేరడానికి అంగీకరించని పక్షంలో రాజధానిలోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని కోరుతున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని బోధనా కళాశాలలు, జిల్లా, ఏరియా ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నారు. అలాగే, వ్యాధి నిర్ధారణకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితంగానే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు, ఆలోపతి మందులతో పాటు హోమియో మందులు కూడా అందు బాటులో ఉంచామనీ, వీటిని అవసరమైన వారు రాజధాని నగరంలోని రామంతాపూర్‌లో ఉన్న ప్రభుత్వ హోమియో ఆసుపత్రిలో సంప్రదించాలని సూచిస్తున్నారు.

సిరిసిల్ల బాధితులకు కాంగ్రెస్ బాసట

జైలులో నేరెళ్ల బాధితులను పరామర్శించిన మీరాకుమార్

నేరెళ్ల, జిల్లెళ్ల గ్రామాలను సందర్శించిన కాంగ్రెస్‌నేతలు

సభకు అనుమతి లభించపోవడంతో పరామర్శలకే పరిమితమైన కాంగ్రెస్ ఛలో సిరిసిల్ల



సోమవారం సిరిసిల్లలో మీడియాతో మీరాకుమార్, ఉత్తమ్

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఛలో సిరిసిల్ల కార్యక్రమంలో నేరెళ్ల, జిల్లెల గ్రామస్థుల్లోని భరోసా నింపింది. పోలీసుల దాడుల్లో గాయపడి, జైలుకు వెళ్లిన దళిత, గిరిజన, బిసిలకు చెందిన బాదిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ బాసటగా నిలిచింది. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ ఈ కార్యక్రమానికి హాజరై దళిత వర్గాలకు మనోధైర్యం కల్పించారు. సిరిసిల్ల బహిరంగసభకు అనుమతి లభించకపోవడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ నేతలు బాదితుల పరామర్శకు పరిమితమైయ్యారు. ఉదయం మీరాకుమార్, టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టివిక్రమార్క,సిఎల్పీనేత జానారెడ్డి, షబ్బీర్ అలీ, ఎఐసిసి నేతలు ఆర్‌సి కుంతియా, కొప్పుల రాజు, విహనుమంతరావు, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, ఎస్ఎ సంపత్‌కుమార్, రాంమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పొంగులేటి, ఆకుల లలిత, మాజీ మంత్రులు దానం నాగేందర్, గీతారెడ్డి,మాజీ విప్ జగ్గారెడ్డి, తదితర నేతలు కరీంనగర్‌లోని జిల్లా కారాగారంకు చేరుకున్నారు. జైలు అధికారుల అనుమతితో మీరాకుమార్ జైలులో ఉన్న సిరిసిల్ల ఘటనకు సంబంధించిన వారినిపరామర్శించారు. 20నిమిషాల పాటు వారితో భేటీ అయి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ నుంచి బయలుదేరి సిరిసిల్లకు చేరుకున్నారు. సిరిసిల్ల జిల్లాలోని గ్రామాలు నేరెళ్ల, జిల్లెల గ్రామాలను సందర్శించి బాదిత దళిత,గిరిజన, బిసిల కుటుంబాలను పరామర్శించారు.

ఈ సందర్భంగా మీరాకుమార్ మాట్లాడుతూ నేరెళ్ల ఘటనపై జూడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని లోక్‌సభ, రాజ్యసభలో ప్రస్తావిస్తామని తెలిపారు.బాధ్యులైన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలన్నారు. ఇసుక దందాను వెంటనే రద్దు చేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాల కోసం మైనార్టీల కోసం ప్రభుత్వం పని చేస్తుందని కలలు కన్నాం కానీ దళితులు, గిరిజనులపై ఎన్నడులేని విధంగా దాడులు జరగడం బాధాకరమన్నారు. పోలీసులు పేదలను బాదితులను కాపాడాల్సింది పోయి వారినే పీడించడం మంచిదికాదని సూచించారు.మూడెకరాల భూమి దళితులకు ఇస్తారనుకుంటే జైలుకు పంపిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేరెళ్ల బాదితులను కలిసి వారి పరిస్థితిని చూస్తే కన్నీరు ఆగలేదన్నారు. ఆగ్రహంతో వున్న బాదితులు భూమయ్య మరణంతో లారీలకు నిప్పుపెట్టారని, అయితే పోలీసులు చర్యలు సరికాదన్నారు. తాము ఆశించిన తెలంగాణ రాలేదని అన్నారు.

తెలంగాణ చరిత్రలో మీరాకుమార్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ఉత్తమ్‌కుమార్‌రెడిడ అన్నారు. జైలులో ఉన్న నేరెళ్ల బాధితులకు ధైర్యం చెప్పామని తెలిపారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావడానికి మీరాకుమార్ ఎంతో తోడ్పాటు అందించారని తెలిపారు. తెలంగాణలో రైతులు, దళితులు అనేక వర్గాలు దగా పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ బంధువుల చేతిలో ఇసుకు మాఫియా ఉందని, డిజిపి అనురాగ్‌శర్మ నుంచి కింది స్థాయి పోలీసుల వరకు వేదింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నేరెళ్ల ఘటనలో 8మంది బాదితులకు కరెంట్ షాక్ ఇచ్చి చిత్రవధకు పాల్పడ్డారని ఆరోపించారు. మనుషుల ప్రాణాల కంటే ఇసుక లారీలే విలువైనవి అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. కెటిఆర్ ఈ రాష్ట్రం మీ జాగారు కాదని ఎవరి అండ చూసుకుని పోలీసులు రెచ్చిపోతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాను అడిగిన దానికి సమాధానం చెప్పకుండా తన గడ్డం గురించి మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నేరెళ్ల బాదితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ అండగాపోరాడుతుందని. బాదిత కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించారు.

డిసెంబర్‌కు భగీరథ పూర్తి

>> మంత్రికి వివరించారు. నాగార్జున సాగర్, సింగూరు, గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాల్లోకి నీరు తగినంతగా రాకపోవడంతో గత రెండు, మూడేళ్ళుగా కోటి జనాభా కలిగిన హైదరాబాద్ నగరానికి తాగునీటి సరఫరా సంక్లిష్టమవుతుందని హైదరాబాద్ మెట్రో అధికారులు వివరించారు. సాగునీటిశాఖ గతేడాది ఎల్లంపల్లి జలాశయంలో పూర్తి స్థాయికి నీటిని నింపడం వల్ల హైదరాబాద్ తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా సాగిందన్నారు. లేకపోతే హైదరాబాద్ తాగునీటి సంక్షో భాన్ని ఎదుర్కోవాల్సి వచ్చేదని అధికారులు వివరించారు. మిషన్ భగీరథ పనులను డిసెంబర్ 2017 నాటికి పూర్తి చేసి నీటిని అందించడానికి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎల్లంపల్లి జలాశయం నుంచి 4 టీఎంసీలు, మిడ్ మానేరు, దిగువ మానేరు నుంచి 9 టీఎంసీలు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయల్సి ఉందని వారు మ ంత్రికి వివరించారు. కరీంనగర్, సిద్ధిపేట, వరంగల్, మంచిర్యాల, పెద్దపల్లి, గోదావరిఖని తదితర పట్టణాలకు తాగునీటి సరఫరా జరగాలంటే ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాల్లో ఎల్లప్పుడు తగినంత నీరు నిల్వ ఉండేలా చూడాలని కనీస నీటి మట్టాలను నిర్ధారించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్‌కె.జోషి, ఇంజనీర్ ఇన్‌చీఫ్ మురళీశర్‌రావు, కాళేశ్వరంప్రాజెక్టు చీఫ్‌ఇంజనీర్లు హరిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ ఆవాస ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యం

>> ఆవాస ప్రాంతాల రహదారుల విషయంలో కూడా వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, కమిషనర్ లక్ష్మణ్‌లతో భూపాల్‌రెడ్డి సమావేశం అయ్యారు. మొత్తం రాష్ట్రంలోని 1200 ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించే ప్రణాళికపై చర్చించారు. మొదటి ఏడాది రూ.250 కోట్లతో 432 ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. సుమారు రూ. 89 లక్షల వ్యయం ఆయ్యే దొంగచింత-సోనాపూర్ రహదారిని మొదటి విడతలోనే నిర్మించనున్నారు.

దక్షిణాది రాష్ట్రాల మధ్య సరళమైన విద్యుత్ ఒప్పందానికి శ్రీకారం

మిగులు,లోటు విద్యుత్ విక్రయాలు, కొనుగోళ్లపై ఎస్ఆర్‌పిసి కీలక నిర్ణయం

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాలతో, అవసరమైన రాష్ట్రాలు తక్షణమే విద్యుత్‌ను అందించుకునేలా సరళమైన పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ (ఎస్ఆర్‌పిసి) నిర్ణయించింది. మిగులు, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాలు రెండింటికీ ప్రయోజనం కలిగే విధంగా విధివిధానాలు రూపొందించేందుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరా విషయాల్లో పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించాయి. సోమవారం విద్యుత్‌సౌధలో ఎస్ఆర్‌పిసి చైర్మన్ దేవులపల్లి ప్రభాకర్‌రావు అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుతం రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న మిగులు, లోటు విద్యుత్ విక్రయ, కొనుగోళ్లకు పరిష్కారం చూపాలని సమావేశం నిర్ణయించింది. దీనిపై సమావేశం ప్రాథమిక ముసాయిదాను తయారు చేసింది. ఇప్పటి వరకు మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు విక్రయించాలన్నా ..అదే విధంగా విద్యుత్‌లోటు ఉన్న రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలుచేయాలన్నా పవర్ ఎక్స్ఛేంజ్ ద్వారా లావాదేవీలు జరపాలి. ఒక రోజు ముందుగా సమాచారం అందించాల్సి ఉంటుంది. అయితే మిగులు ఏర్పడిన వెంటనే ఆ విద్యుత్‌ను బహిరంగ మార్కెట్‌లో విక్రయించడం కానీ, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రం వెంటనే విద్యుత్ పొందే వీలు లేదు. ఒక రోజు ముందుగానే డిమాండ్ అంచనా వేసి విద్యుత్ కొనుగోలు చేయాలి. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ సమావేశం కీలక మార్గదర్శకాలు రూపొందించింది. తాజా నిర్ణయం ప్రకారం విద్యుత్ ఒప్పందాల్లో జరిగే నష్టాలకు నివారించడానికి దక్షిణాది రా ష్ట్రాలు ఇకపై పరస్పర ఒప్పందానికి వస్తాయి. ఈ రెండు ఎస్ఆర్ఎల్‌డిసికి దరఖాస్తు చేసుకోవాలి ఎస్ఆర్ఎల్‌డిసి విద్యుత్ లోటు ఉన్న రాష్ట్రానికి మిగులు ఉన్న రాష్ట్రం నుంచి విద్యుత్ అందిస్తుంది. ఈ ప్రక్రియ అంతా కేవలం గంట సమయంలోనే ఆన్‌లైన్‌లో జరిగిపోతుంది. ఈ సమావేశంలో కర్ణాటక ట్రాన్స్‌కో ఎండి జావేద్ అక్తర్, కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు సిఎండి డాక్టర్ కె ఎలంగోవన్, తమిళనాడు ట్రాన్స్‌కో ఎండి ఎస్ షణ్ముగం, ఎపిట్రాన్స్‌కో డైరెక్టర్ నాగరాజు స్వామి, కర్ణాటక పవర్ కంపెనీ ఎండి టిహెచ్ఎం కుమార్, సదరన్ రీజియన్ లోడ్‌డిస్పాచ్ సెంటర్ జీఎం అంబునెసన్, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి రఘుమారెడ్డి, ఎన్‌పిడిసిఎల్ సిఎండి గోపాల్‌రావు ట్రాన్స్‌కో జెఎండి శ్రీనివాస్‌రావు తదితర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వారం - వర్జ్యం

1-8-2017 మంగళవారం

హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణమాసం, శుక్లపక్షం

నవమి మ. 12.28

విశాఖ రా. 2.08

రా. మ. 3.00-4.30

దు. మ. 8.17-9.08

వ. సా. 6.32-8.18

కొత్త ట్రాఫిక్ నిబంధనలు

>> డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేస్తారు. ఆ తరువాత కూడా తప్పులు చేస్తే కోర్టు కేసులను చవిచూడాల్సి వుంటుంది. ఈ తప్పులు మితిమీరితే జైలుకు కూడా వెళ్లాల్సి వుంటుంది. దీనికి సంబంధించి రవాణా శాఖ, సిటీ పోలీసు విభాగాలు వేరు వేరుగా రూపొందించిన యాప్‌లను ఇప్పటికే అనుసంధానం పూర్తి చేశారు. కొత్త నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనదారులు మంగళవారం నుంచి త ప్పనిసరిగా హెల్మెట్లు ధరించాల్సి వుంటుంది. ఇదే సమయంలో కార్లు నడిపే వారు సీటు బెల్టులు ధరించాల్సి వుంటుంది. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే మ రింత కఠిన చర్యలకు గురికావాల్సి వుంటుంది.

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలను ఆదేశించిన మీదట రాష్ట్ర సర్కారు దిద్దు బాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. తెలంగాణలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సర్కారు ఇప్పటికే పలు చర్యలు చేబట్టినా ఆశించిన మేర ఫలితాలు రాకపోవ డంతో పోలీసు, రవాణా విభాగాలు సంయుక్తంగా నూతన ట్రాఫిక్ నిబంధనలకు రూపకల్పన చేశాయి. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణమైన మానవ తపి ్పదాలను ని వారించేందుకు చేబట్టాల్సిన చర్యలపై దృష్టి సారించిన రవాణా శాఖ ఇందులో భాగంగా నూతన యాప్‌లను ఆవిష్కరించింది. ఈ యాప్‌లలో మొదటిది ఎం. వాలెట్ యాప్. ఈ యాప్‌ను వాడిన వాహనదారులు చాలా వరకు ప్రయోజనం పొందారు. ఇదే సమయంలో వాహనదారులు తప్పిదాలు చేయకుండా వుండేందుకుగానూ సిటీ పోలీసు విభాగం మరో ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది. నూతన నిబంధనలు వాహనదారులను కచ్చితంగా క్రమశిక్షణలో వుంచుతాయని పోలీసు, రవాణా విభా గాలు ఆశిస్తున్నాయి. వాహనదారులు నూతన నిబంధనలను పాటిస్తే ప్రమాదాలకు ఆస్కారం వుండకుండా ఏర్పాట్లు చేశారు. రవాణా శాఖ నూతనంగా రూపొందించి న ఎం. వాలెట్ యాప్ వల్ల 27 లక్షల మంది వాహనదారులు ప్రయోజనం పొందగా ప్రతి రోజు మూడు వేల మంది వరకు దీనిని డౌన్ లోడ్ చేసుకుంటుండడం వి శేషం. దీని వల్ల వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట తీసుకు వెళ్లాల్సిన అవసరం లేకపోగా, ఈ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లో డౌన్ లో డ్ చేసుకుని, అందులో వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను పొందు పరిస్తే సరిపోతుంది. ఎక్కడైనా ఎవరైనా అధికారి పత్రాలను చూపించమ ని అడిగినపుడు సెల్‌ఫోన్‌లో వున్న వివరాలు చూపితే సరిపోతుంది. కాగా నూతన ట్రాఫిక్ నిబంధనల ప్రకారం రవాణా వాహనాల్లో ప్రయాణీకులను తరలించేందుకు వీల్లేదు. పరిమితికి మించిన వేగంతో వెళ్లరాదు. సిగ్నల్ జంప్ చేయరాదు. రేసింగ్‌లకు పాల్పడే కుర్రకారుపై ఉక్కుపాదం మోపనున్నారు. తప్పుడు పత్రాలు, సరైన పత్రాలు లేకుండా రోడ్డుపైకి వాహనాలను తేరాదు. కాగా పదే పదే తప్పులు చేసే వారు తమ తప్పిదాలను సరిదిద్దుదకునేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా డ్రైవింగ్ పాఠశాలను ఏర్పాటు చేశారు నూతన ట్రాఫిక్ నిబంధనలు మంగళవారం నుంచి అమలు కానుండడంతో దీనికి సంబంధించిన అ న్ని ఏర్పాట్లను హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసులు ఇప్పటికే పూర్తి చేశారు.

ఆటోవాలలు ముందరి భాగంలో ప్యాసింజర్లను కూర్చోపెడితే ఒకటి, హెల్మెట్, సీటు బెల్టు లేకుండా వాహనం నడిపితే ఒకటి, సిగ్నల్ జంప్ చేయడం, లేన్ క్రాస్ చేస్తే రెండు, ఇన్సూరెన్స్ లేకుండా వుండే వాహనాలను నడిపితే రెండు, చైన్ స్నాచింగ్, దొంగతనాలు తదితర నేరాల్లో వుండే వాహనాలకు ఐదు.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి

>> తమ పార్టీ అధి కారికంగా నిర్వహించిన తొలి మీడియా సమావేశం ఇదేనన్నారు. అక్టోబర్ మాసం తరువాత నుంచి తాను ప్రత్యక్ష రాజకీయాలపై దృష్టి సారిస్తానని ప్రకటించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేయగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే ఈ భేటీలో ఎక్కువ సేపు ఉద్దానం సమస్యపైనే మాట్లాడినట్టు చెప్పారు.

రాజకీయ లబ్దికోసం పనిచేస్తే దిగజారుడుతనమే...

మనుషుల ప్రాణాలు కోలో ్పయే పరిస్థితుల్లో రాజకీయ లబ్ది పొందాలనుకుంటే అది దిగజారుడుతనమే అవుతుందని, రాజకీయ లబ్దికోసం విపక్షాలను విమర్శించుకుంటూ పోతే అసలైనా బాధితులకు మేలు జరగదు. ఇలాంటి అంశాలపై మానవాత కోణంలోనే ఆలోచించి ముందుకెళ్లాలి. సమాజానికి మేలు చేసే రాజకీయాలు కావాలి మనుషుల్ని ఏక చేసే రాజకీయాలు కావాలి, మనుషుల్ని ఒంటరితనం ఉంచే రాజకీయ విధానం రావాలి.ఉద్దానం సమస్యపై నేను ఎంచుకున్న మార్గమిదే. ఇప్పటికే ఉద్దానం కిడ్నీ సమస్యపై కొంత పరిశోధన జరిగింది. సీఎం కూడా నిధులు కేటాయించారు.

కిడ్నీ సమస్య అంతమే లక్ష్యం..

ఇప్పటికే ఉన్న కిడ్నీ సమస్యకు తోడు అక్కడి పిల్లల్లో ఎదుగుదల లేదు. హార్వర్డ్‌లో దీనిపై నేను మాట్లాడినప్పుడు అక్కడి వైద్య బృందం పరిశోధన చేసేందుకు ముందుకొచ్చింది. అక్కడ కిడ్నీ రీసెర్చిసెంటర్ ఏర్పాటు చేయాలి. అనాథలవుతున్న చిన్నారుల్ని ప్రభుత్వం దత్తతతీసుకుంటే బాగుటుంది. ఈ రెండు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తే ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. రీసెర్చి సెంటర్ ఏర్పాటుచేసి మూడు, నాలుగేళ్లపాటు పరిశోధన కొనసాగిస్తామన్నారు. ఉద్దానంలో కిడ్నీ సమస్యను పూర్తిగా రూపుమాపడమే జనసేన లక్ష్యమన్నారు.

పాదయాత్రకు సిద్ధంగానే ఉన్నా...

నేను కూడా పాదయాత్ర చేసేందుకు సిద్ధంగానే ఉన్నా 2014నుంచే చేద్దామనుకున్నా పాదయాత్ర చేసేందుకు అనుకూలంగా ఉందోలేదో చూస్తున్నా, నన్ను అభిమానించే వారు సహకరిస్తే పాదయాత్ర చేస్తానన్నారు. నన్ను కదలనివ్వరేమోననే భయం ఉందన్నారు. మిగితా వాళ్ల పాదయాత్రకు నా పాదయాత్రకు తేడా ఉందన్నారు. ఎవరిపైనా పలకరించడానికి వెళ్లాలన్నా.. శాంతి భద్రతలు సమస్య వస్తుందని భయం నాకు ఉందన్నారు.

ఎలా తెలుసు?

>> వాడకం వల్ల జరిగే నష్టం గురించి నీకు తెలుసా..? అని కూడా సిట్ అధికారులు అడిగినట్లు సమాచారం. కాగా సిట్ అధికారుల ప్రశ్నలకు తనీష్ బిత్తర పోయినట్లు సమాచారం. తనకు మాదకద్రవ్యాల అలవాటు లేదని, తనకు కెల్వి న్ కానీ, జీషాన్ కానీ ఎవరో తెలియదని తన సెల్‌ఫోన్ నంబర్ వారికి ఎలా వెళ్లాయో..? తనకు తెలియదని తనీష్ చెప్పాడని సమాచారం. అయితే నీవు చెబుతున్న విషయాలు అవాస్తవమని సిట్ అధికారులు అతని ఎదుటే మొహమాటం లేకుండా చెప్పినట్లు సమాచారం. నీవు ఈరోజు అబద్దాలు చెప్పి తప్పించుకోవచ్చు, కానీ రేపు నిజం వెలుగులోకి వచ్చినపుడు నీకే నష్టం అని సిట్ అధికారులు చెప్పారని సమాచారం. అవసరమైతే మరోసారి విచారణకు రావాలని తనీష్‌ను ఆదేశించి పంపించి వే శారు. తనీష్ విచారణ ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు కొనసాగింది. కాగా తనీష్‌తో పాటు అఖిల్ చౌదరి, నిరుపమా రెడ్డి అనే యువ వ్యాపారులను కూడా అంతే సమయం పాటు సిట్ అధికారులు విచారించారు. వీరిద్దరు కెల్విన్, జీషాన్‌లతో సంబంధాలు కలిగి వుండి మాదకద్రవ్యాల స్మ గ్లింగ్ చేసేవారని సిట్ అధికారుల వద్ద ఆధారాలు వుండడంతో వారిని విచారించారు.

నేను అమాయకుడిని...నాకు మాదకద్రవ్యాల అలవాటు లేదు...తనీష్ వివరణ

కాగా సిట్ అధికారుల విచారణ తరువాత బయటకు వచ్చిన హీరో తనీష్ మీడియాతో మాట్లాడుతూ మాదకద్రవ్యాల కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదని వివ రణ ఇచ్చాడు. సిట్ అధికారుల నోటీసులు అందుకున్న నేపథ్యంలోనే తాను విచారణకు వచ్చానని, అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని అత ను తెలిపాడు. ఈ మధ్యే నా తండ్రి చనిపోయాడని, ఆ విషాదం నుంచి ఇంకా తేరుకోలేదని, కుటుంబంలో తానే పెద్ద వాడినయినందున అన్ని వ్యవహారాలను చూసుకుంటున్నానని, ఇటువంటి సమయంలో తనపై వచ్చిన ఆరోపణలకు కుటుంబం అంతా బాధపడుతుందని తనీష్ ఆవేదన చెందాడు. మొదటి నుంచి తన కుటుంబం పద్ధతి ప్రకారంగా వుందని, విలువలకు ప్రాధాన్యం ఇచ్చిందని అతను తెలిపాడు.

నేటి విచారణకు రానున్న హీరో నందు

ఇదిలావుండగా డ్రగ్స్ మాఫియా 12వ రోజు విచారణకు మరో యువ హీరో ఆనంద్ కృష్ణ అలియాస్ నందు హాజరుకానున్నాడు. ఈ మేరకు సిట్ అధికారులు అత నికి నోటీసులు అందజేశారు. ఉదయం పదిన్నర గంటలకు అతను విచారణకు వస్తాడని సిట్ అధికారులు ప్రకటించారు.

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:112 DrawDate on:31/07/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 895013
2nd Prize Rs.7,000/- 02926
3rd Prize Rs.3,500/-
09332 33239 43439 50922 53094
72992 76222 91534 93182 96339
4th Prize Rs.200/-
0602 0951 1093 1477 1862 2010 2970
7927 8890 9758
5th Prize Rs.100/-
1748 2604 4366 6288 8128 8298 9023
9113 9265 9838
6th Prize Rs.50/-
0107 0768 2748 4489 5457 7189 8795
0149 0770 2840 4520 5550 7335 9095
0165 0850 3052 4534 5570 7507 9143
0184 0884 3120 4549 5693 7847 9273
0258 1243 3139 4579 5901 7855 9553
0308 1259 3338 4705 5938 7931 9646
0358 1317 3392 4858 5955 7943 9747
0396 1329 3410 4903 6325 8088 9814
0409 1394 3414 5105 6343 8268 9824
0467 1889 3436 5217 6367 8421 9848
0507 2268 3501 5285 6528 8465
0546 2417 3645 5301 6696 8496
0552 2509 4024 5302 6730 8601
0607 2556 4052 5336 6860 8644
0618 2659 4412 5408 6949 8703

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 337048
2nd Prize Rs.7,000/- 68783
3rd Prize Rs.3,500/-
15909 18646 24187 36759 46224
57770 58958 64862 94833 97612
4th Prize Rs.200/-
1323 1822 2337 2477 6896 7136 7684
7752 8624 8799
5th Prize Rs.100/-
0796 2514 2536 3928 4065 7119 7585
8576 8668 8802
6th Prize Rs.50/-
0085 1849 2910 4785 6502 7892 9465
0237 2016 2999 4816 6509 7967 9516
0297 2083 3277 4899 6618 8012 9532
0367 2139 3424 4927 6675 8121 9668
0420 2141 3517 5261 6878 8225 9696
0481 2295 3569 5419 6997 8365 9802
0777 2372 4104 5441 7090 8383 9807
0851 2445 4252 5467 7096 8441 9891
0857 2549 4274 5524 7322 8650 9976
1028 2606 4324 5581 7353 8844 9982
1211 2692 4445 5670 7371 8881
1526 2744 4481 5763 7391 8972
1589 2768 4523 5862 7526 8977
1764 2775 4695 6229 7616 9170
1783 2897 4715 6497 7864 9406

ROSA DEER ROYAL MONDAY
Draw No:112 DrawDate on:31/07/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 493385
2nd Prize Rs.7,000/- 89623
3rd Prize Rs.3,500/-
01442 05787 06038 24162 28257
41951 54044 61240 65428 90142
4th Prize Rs.200/-
1662 1997 2276 6333 6627 7089 8273
8295 8391 9743
5th Prize Rs.100/-
2930 3080 3178 4861 5361 7017 7714
8492 9226 9626
6th Prize Rs.50/-
0121 1578 2757 3983 5665 7342 8683
0401 1606 2788 4018 5828 7408 8807
0455 1607 2790 4051 6033 7473 8839
0513 1819 2920 4178 6174 7753 9088
0571 1837 2972 4218 6340 7781 9214
0708 1852 3047 4303 6424 7793 9279
0936 2015 3343 4320 6461 7871 9842
0976 2109 3355 4387 6701 7893 9879
0995 2155 3417 4486 6892 7997 9883
1136 2207 3486 4565 6899 8034 9968
1156 2213 3558 5003 7050 8087
1199 2331 3661 5079 7056 8117
1289 2527 3825 5370 7121 8198
1315 2581 3837 5530 7262 8500
1543 2679 3856 5586 7290 8606

DEER SERIES
1st Prize Rs.10,000/- D 070412
2nd Prize Rs.7,000/- 76834
3rd Prize Rs.3,500/-
20819 25026 42912 43284 53839
58843 70589 78393 93247 99256
4th Prize Rs.200/-
0303 1434 3544 3886 4082 4158 6247
7186 8819 9061
5th Prize Rs.100/-
3034 3137 5963 6483 6687 7589 8312
8370 9427 9984
6th Prize Rs.50/-
0092 1641 3618 5224 6520 7717 8695
0124 2024 3743 5232 6615 7818 9178
0292 2410 3827 5318 6640 7885 9293
0383 2508 3918 5479 6729 7936 9356
0534 2621 4046 5578 6854 8053 9508
0576 2946 4083 5622 6898 8113 9586
0688 3056 4148 5711 7142 8220 9591
0774 3058 4227 5848 7176 8280 9921
0878 3315 4304 5853 7177 8429 9977
0917 3362 4606 5920 7297 8504 9981
1316 3387 4783 6124 7318 8528
1365 3454 4840 6230 7374 8574
1410 3510 5033 6252 7379 8637
1490 3545 5125 6260 7496 8663
1603 3613 5214 6290 7661 8672

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:112 DrawDate on:31/07/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 978950
2nd Prize Rs.7,000/- 77402
3rd Prize Rs.3,500/-
08986 09786 50671 52308 55173
62775 67610 69293 80161 99781
4th Prize Rs.200/-
1521 1697 2939 5031 5251 5339 6070
7080 8342 8873
5th Prize Rs.100/-
0656 1040 2943 3222 4426 4830 6077
6120 7519 9927
6th Prize Rs.50/-
0079 1074 2270 3956 5411 7219 9072
0259 1129 2309 4123 5706 7378 9073
0399 1221 2310 4308 5767 7427 9124
0400 1299 2507 4564 5810 7449 9179
0416 1338 2533 4568 5990 7450 9353
0517 1344 2598 4794 6121 7478 9527
0575 1376 2716 4812 6267 7606 9834
0641 1439 2809 4846 6269 7703 9837
0705 1556 2980 4934 6309 7718 9882
0761 1687 3026 5015 6458 7899 9945
0869 1871 3463 5187 6473 8320
0881 1945 3749 5249 6639 8666
0916 2131 3852 5304 6711 8816
0997 2191 3877 5394 6717 8892
1012 2225 3920 5410 6718 9034

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 728813
2nd Prize Rs.7,000/- 24710
3rd Prize Rs.3,500/-
01251 23424 25829 44420 48005
57411 60720 85832 86366 93750
4th Prize Rs.200/-
0487 5659 6163 8586 8590 9096 9458
9641 9687 9783
5th Prize Rs.100/-
0669 0872 3519 4912 5319 5839 6454
7368 8433 9042
6th Prize Rs.50/-
0129 2496 3662 5088 6310 7622 9079
0173 2795 3979 5123 6384 7641 9189
0378 2825 4204 5183 6416 7663 9434
0497 2854 4267 5189 6625 7881 9670
0644 2886 4271 5199 6651 7958 9723
1137 2941 4290 5432 6714 8309 9794
1161 2995 4356 5594 6739 8336 9810
1235 2997 4369 5608 6929 8539 9822
1348 3042 4500 5624 6933 8649 9853
1689 3112 4535 5676 6994 8789 9996
1834 3151 4644 5748 7070 8826
1906 3241 4708 6097 7167 8864
1913 3250 4803 6156 7197 8878
1977 3438 5061 6195 7502 8971
2180 3534 5068 6278 7601 9001

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:112 DrawDate on:31/07/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 241757
2nd Prize Rs.7,000/- 19014
3rd Prize Rs.3,500/-
00888 09145 10223 51958 54950
55306 66628 70787 72810 88394
4th Prize Rs.200/-
0606 1190 3400 4007 4037 5572 5872
5946 6010 6026
5th Prize Rs.100/-
0070 0228 1551 3255 4278 5988 7066
7846 7998 8215
6th Prize Rs.50/-
0253 1593 3068 4127 5728 7490 8905
0445 1669 3164 4220 5800 7552 9021
0460 2106 3215 4282 5857 7553 9038
0502 2164 3390 4480 5958 7882 9101
0523 2177 3422 4633 6110 7987 9250
0555 2211 3458 4832 6228 8156 9304
0586 2319 3568 4933 6633 8188 9454
0685 2483 3577 4955 6792 8228 9827
0740 2712 3670 5273 6935 8243 9902
0825 2715 3742 5337 6987 8299 9959
0924 2760 3781 5359 7113 8532
1020 2780 3796 5461 7230 8691
1230 2815 3911 5602 7284 8714
1424 2929 4023 5613 7409 8750
1520 3002 4027 5718 7454 8847

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 973908
2nd Prize Rs.7,000/- 35516
3rd Prize Rs.3,500/-
20643 23712 29432 36376 50239
51455 52599 73971 75376 96183
4th Prize Rs.200/-
0485 0723 0971 1313 1943 2283 6410
7381 8688 9220
5th Prize Rs.100/-
0701 1078 2814 3563 4701 6046 7384
7762 8457 9247
6th Prize Rs.50/-
0159 2176 3294 4643 5435 7247 9225
0231 2186 3312 4688 5437 7482 9280
0240 2245 3325 4826 5445 7566 9404
0371 2249 3345 4923 5513 7582 9446
0434 2330 3508 4942 5668 7798 9530
0564 2367 3598 4961 5760 7833 9602
0583 2376 3650 5019 6123 7859 9604
0590 2486 3692 5043 6198 8081 9746
0733 2707 3817 5065 6207 8810 9836
0735 2841 3939 5070 6319 8842 9887
1397 2975 3989 5112 6374 8923
1617 3013 4130 5155 6430 9011
1807 3066 4242 5269 6582 9029
1900 3118 4417 5303 6895 9066
1930 3253 4531 5353 7141 9083

డ్రగ్స్, మద్యం మాఫియా కబంధహస్తం నుంచి విముక్తి చేసేందుకు బిజెపిశ్రేణులు సన్నద్ధం కావాలి: లక్ష్మణ్

అంబర్‌పేట, జూలై 31, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరం డ్రగ్స్,మద్యం మాఫీయ బందీలో ఉందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు డా॥కె.లక్ష్మణ్ తీవ్ర స్థాయిలో విర్చుకపడ్డారు.హైదరాబాద్ నగరంలో మద్యం ఏరులై పారుతుండడంపట్ల తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.డ్రగ్స్,మద్యం మాఫీయ కంబంధం నుంచి విముక్తి చేసేందుకు బిజెపి శ్రేణులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం మద్యాన్ని ఒక ఆదాయం వనరుగా మార్చుకుని ప్రజల జీవితాలతో చెలగాటం ఆడడం సిగ్గుచేటుగా ఉందన్నారు. అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్‌ఫంక్షన్ హాల్‌లో సోమవారం గ్రేటర్‌హైదరాబాద్ బిజెపిఅధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన నగర బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా॥ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ 2019లో జరగబోయే ఎన్నికల్లో కేంద్రంలో మళ్ళీ బిజెపిఅధికారం లోకి రావడం ఖాయమని నరేంద్రమోడీ తిరిగి ప్రధాని కావడం ఖాయమనిఅంటూరాష్ట్రంలో కూడా బిజెపి అధికారం లోకి రావడం తథ్యమని అన్నారు.రాష్ట్రంలో టిఆర్ఎస్‌పై ప్రజల లోభ్రమలో తొలిగిపోతున్నాయని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఆయన అన్నారు.హైదరాబాద్ నగరంలోరెండు వేల మురికివాడలు ఉన్నాయని,40శాతం ప్రజలు ఈ ముకివాడలలోనే జీవనం సాగిస్తు న్నారని,అనేకసమస్యలతో ప్రజలు జీవనాన్ని సాగిస్తున్నారని ఆయనఅన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు నమ్మి ప్రజలు 99మందికారో ్పరేటర్లనుగెలిపించి పట్టం కడుతే చేసిందేమి లేదని ఆయన అన్నారు.నగరాన్నివిశ్వనగరంగా,డల్లాస్‌లాతీర్చిదిద్దుతామన్న మాటలు,ఆకాశహర్మ్యాల, స్కైవేల, డబుల్‌బెడ్‌రూమ్‌ల నిర్మాణం మాటలన్ని నీటి మూటలుగానే మిగిలి పోయాయని ఆయన ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి మాటలు చెప్పి ప్రజలను నమ్మించడమే తప్ప చేసేదేమిలేదని ప్రజలకు ఈమూడేళ్ళ పాలనలో స్పష్టంగా అర్థమైపోయిందని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలపై,ప్రజాసమస్యలపై బిజెపి ఉద్య మాలను చేపట్టనున్నదని ఆయన అన్నారు.సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.మజ్లీస్‌కు తలవొగ్గి విమోచన దినాన్ని అధికారికంగా జరప కుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఈయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మజ్లీస్‌కు తొత్తుగా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరి స్తున్న తీరుపై ఆయన విర్చుకబడ్డారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పెద్దఎత్తున ఆందోళనచేపట్టనున్నదని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులు ఇచ్చి రాష్ట్రాభివృద్ధికి చేయూతనిస్తుందని బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా పేర్కొనగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఉలికి పడుతున్నారని, ముఖ్యమంత్రి వాస్తవాలను జీర్ణించుకోలేరని ఆయనవిమర్శించారు.బిజెపి జాతీయ నాయకత్వం పిలుపు మేరకు ఇటివల వరంగల్‌లో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గం సమావేశాలలో పలు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని, రాష్ట్రంలోని అన్ని జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాలను వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లాకమిటిలకు సూచించడం జరిగిందన్నారు. ఆగస్టు10వతేదీ నుంచి 25వతేదీవరకు రాష్ట్రవ్యాప్తంగా మండలస్థాయి, డివిజన్‌స్థాయిలలో స్థానిక సమస్యలపై,ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమాలు, ఆందోళనలు,ధర్నాలు నిర్వహించన్నట్లు ఆయన చెప్పారు.ఉద్యమాలు, ఆందోళనలతో పార్టీ ప్రజలకు చేరువ కావడానికి సన్నద్ధమవుతుందని ఆయన అన్నారు.నగరంలో పార్టీస్వర్గీయ ఆలే నరేంద్ర కాలంలో,బద్దం బాల్‌రెడ్డి కాలంలో ఎంతో బలమైన శక్తిగా ఉండదని,మళ్ళీ పార్టీకి ఆపూర్వ వైభవం తీసుకరావడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను సైతం రాష్ట్రప్రభుత్వం ప్రజలకు చెప్పకుండా అన్ని రాష్ట్రప్రభుత్వమే చేస్తున్నట్లు చెప్పుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా పార్టీని ప్రజలకు మరింత చేరవగా తీసుకెళ్ళడానికై వివిధరకాల కమిటీలను వేసి పని చేయిస్తున్నారని ఆయన చెప్పారు.పేదల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం పని చేస్తున్నదని, మోడీ సామాన్య ప్రజలకు కనక్టివ్ అయి పనిచేస్తున్నారని ఆయన అన్నారు.దీన్‌దయాళ్ ఉపాధ్యాయ భావజాలాన్ని ప్రజలలోకి తీసు కెళ్ళడం జరిగిందన్నారు.సబ్‌కాసాత్ సబ్‌కావికాస్ అనే నినాదంతో మోడీ సర్కార్ పనిచేస్తు న్నదని ఆయన అన్నారు. నగరంలో బూత్‌కు 25పమంది చొప్పున ఎంపికచేసి సెప్టెంబరు చివరివారం నగరంలో పెద్ద ఎత్తున వేలాదిమందితో పార్టీసమ్మేళనం నిర్వహిం చనున్నామని ఆయన అన్నారు.మూడేళ్ళు అయిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన అన్నారు.అమిత్‌షా సెప్టెంబర్ రాష్ట్రానికి వస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పార్టీబలోపేతానికై పెద్దఎత్తున టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై,ప్రజాసమస్యలపై ఉద్యమాలు చేయనున్నామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పాలొ ్న బిజెపి శాసన సభాపక్షనాయకుడు గంగాపురం కిషన్‌రెడ్డి,ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బద్ధంబాల్‌రెడ్డిలు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలపైవిర్చుకపడుతూ, కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.నగరాన్ని ఎదో చేస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు నీటిమూటలుగానే మిగిలి పోయాయని వారు విమర్శించారు.డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల మాట మాటగానే మిగిలిపో యిందన్నారు.నగరంలో బిజెపి పటిష్టతకు పార్టీశ్రేణులు కంకణబద్దులై పనిచేయాలన్నారు. గ్రేటర్ బిజెపి అధ్యక్షుడు రాంచందర్‌రావు మాటా ్లడుతూ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజలకు టిఆర్ఎస్ ఇచ్చిన హామీలన్ని వట్టినీటిమూటలేనని తేలిపోయిందన్నారు.నగరంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని,కార్పోరేటర్లకు డెవలప్‌మెంటు నిధులు కూడా ఇవ్వడం లేదని ఆయన అన్నారు.జీహెచ్ఎంసీ వివిధ రకాల పన్నులతో ప్రజలపై భారం వేసి భారీగా నిధులను రాబట్టినప్పటికి అభివృద్ధిలో పూర్తిగా విఫలమైందనరి, ఆనిధులు ఎకక్కడికి పోతున్నాయని ఆయన ప్రశ్నించారు. నగరంలోని సమస్యలపై బిజెపిపెద్దఎత్తున ఉద్యమాలను చేపట్టనున్నదని ఆయన అన్నారు.నగరంలో పార్టీకి పూర్వ వైభవం తీసుక వస్తామని,రానున్న ఎన్నికల్లో నగరంలోని 15 అసెంబ్లీ స్థానాలకు గాను 10స్థానాలతో పాటు హైదరాబాద్ పార్లమెంటు స్థానాన్ని కూడాఈ కైవసం చేసుకుంటామని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఇంద్రసేనారెడ్డి,బిజెపి నాయకులు బి.వెంకటరెడ్డి,వెంకటరమణి,టి.రాజేశ్వర్‌రావు,పాపారావు, మహిపాల్‌రెడ్డి,భరత్‌గౌడ్, ఛాయాదేవి,డా॥ ఎన్. గౌతంరావు,గడ్డం రామన్‌గౌడ్,రాజశేఖర్‌రెడ్డి, ఆలే జితేందర్.కన్నె రమేష్ యాదవ్,అట్లూరి రామకృష్ణ, సల్లా నరేందర్,భవర్‌లావర్మ, జి.ఆనంద్‌గౌడ్, ఎ.భిక్షపతి,ఎడెల్లి అజయ్‌కుమార్, కెంచె చంద్రశేఖర్, చుక్కజగన్,సింగీతం నర్సింగ్‌రావు, నాగభూషనం చారి, ఎం.శ్యామ్‌రాజ్,బండారు సంతోష్‌కుమార్, పందిళ్ళ ప్రసాద్, బి.పద్మవెంకటరెడ్డి, పడకంటి బ్రహ్మాచారి, ఆనెంబాలరాజు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం నగర బిజెపి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న డా॥కె.లక్ష్మణ్

'గాంధీ'లో స్వైన్‌ఫ్లూతో బాలుడి మృతి

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో స్వైన్‌ఫ్లూ లక్షణాలతో చికిత్స పొందుతున్న మరో బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కామారెడ్డికి చెందిన మహేష్(16) అనారోగ్యంతో బాధపడుతుండటంతో అతని కుటుంబసభ్యులు 27న గాంధీ ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం అందిన నివేదికలో స్వైన్‌ఫ్లూవల్లే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆస్పత్రిలో మరో ముగ్గురు స్వైన్‌ఫ్లూతో చికిత్స పొందుతున్నారని వైద్యులు తెలిపారు.

మైనర్ బాలికను గర్భవతినిచేసిన మైనర్ బాలుడు.. అత్యాచారం కేసు నమోదు

సికింద్రాబాద్ (అల్వాల్), జూలై 31, ప్రభాతవార్త: మైనర్ బాలికను బాలింతరాలిని చేసిన మరో మైనర్ బాలుడిపై అత్యాచారం కేసును అల్వాల్ పోలీసులు నమోదు చేశారు. కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఓల్డ్‌అల్వాల్‌లోని ఓ పాఠశాలలో మైనర్ బాలిక(15) తొమ్మిదవ తరగతి చదువుతోంది. బాలిక మేనమామ కోడుకు (16) ప్రేమించానంటూ పెళ్ళి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లోబరుచుకున్నారు. గర్భవతి అయిన బాలిక గాంధీ ఆసుపత్రిలో మగ శిశువుకు జన ్మనిచ్చింది. బాలిక కుటుంభ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై మైనర్ బాలుడిపై అత్యాచారం కేసును పోలీసులు నమోదు చేయడం జరిగింది.

వాణిజ్య పన్నుల్లో పదోన్నతులు, బదలీలు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతుల కల్పించగా, మరికొందరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదలీ చేసింది. వీటికి సంబంధించి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.సాంబశివరావు సోమవారం ఉత్తర్వులను విడుదల చేశారు. వాణిజ్యపన్నులశాఖల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతి కల్పించారు. డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాసరావు విజయవాడలోని కమిషనర్ కార్యాలయానికి, డిప్యూటీ కమిషనర్ ఎస్.రాంబాబును తిరుపతిలో డిప్యూటీ కమిషనర్‌గా బదలీ చేశారు. అదేవిధంగా అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న పి.రామకోటేశ్వరావును విజయవాడలోని కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ డి.రాంబాబును విజయనగరం డివిజన్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ సిఆర్ రాజేంద్రను చిత్తూరు డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ పి.గౌస్‌మొహిద్దీన్‌ను విజయవాడ కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ జె.లౌదయ్యనాయుడును కడప డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ జంగం నీరాజును గుంటూరు డివిజన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ జి.రాజేంద్రప్రసాద్‌ను విజయవాడ కమిషనర్ కార్యాలయానికి, అసిస్టెంట్ కమిషనర్ వి.బద్రీనాథ్‌ను విజయవాడ కమిషనర్ కార్యాలయానికి బదలీ చేశారు. అలాగే నెల్లూరు డిప్యూటీ కమిషనరు కార్యాలయంలో ఆడిట్ సెక్షన్‌లో అసిస్టెంట్ కమిషనరుగా పనిచేస్తున్న వై.భువనమోహన్‌కు డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి విజయవాడలోని కమిషనర్ కార్యాలయానికి, చిత్తూరులో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న వివిఎస్ కిరణ్‌చౌదరిని పదోన్నతిపై విజయవాడ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా బదలీ చేశారు. కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (సిటిఓ)గా పనిచేస్తున్న పలువురికి అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతి కల్పించారు. ఇందులోభాగంగా సిటిఓగా పనిచేస్తున ఇ.సుధాకరయ్యకు అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి కాకినాడ డివిజన్‌కు బదలీ చేశారు. సిటిఓ ఆర్‌విఎన్ ప్రసాద్‌ను అసిస్టెంట్ కమిషనర్ పదోన్నతిపై గుంటూరు డివిజన్ ఆడిట్ విభాగానికి, సిటిఓ ఎ.రవీంద్రనాథ్‌రెడ్డికి అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి కాకినాడ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఆడిట్ విభాగానికి, సిటిఓ కె.హనుమంతరావుకు అసిస్టెంట్ కమిషనర్ పదోన్నతిపై విజయవాడ సిసిటి కార్యాలయానికి, సిటిఓ సి.వేణుగోపాల్‌కు పదోన్నతి కల్పించి అసిస్టెంట్ కమిషనర్‌గా చిత్తూరు డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఆడిట్ విభాగానికి, సిటిఓ సిహెచ్.రవికాంత్ చక్కాను పదోన్నతిపై విజయవాడ-1 డివిజన్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా, సిటిఓ పి.సోమశేఖర్‌రెడ్డికి పదోన్నతి ఇచ్చి నెల్లూరు డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఆడిట్ విభాగానికి, సిటిఓగా పనిచేస్తున్న వి.పరదేశీనాయుడుకు అసిస్టెంట్ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి విశాఖపట్నం ఎపి వ్యాట్ ట్రిబ్యునల్‌కు బదలీ చేస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాంబశివరావు ఉత్తర్వులను విడుదల చేశారు.

ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది

కేంద్ర మంత్రి శ్రీరామ్‌దాస్ అథవలే

హైదరాబాద్ (రాజేంద్రనగర్), జూలై 31, ప్రభాతవార్త: ట్రాన్స్ జెండర్ వర్గానికి విద్య, ఉపాధి రంగాల్లో కోటా కల్పించే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి శ్రీరామ్‌దాస్ అఠావలే హామీ ఇచ్చారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థలో 'డెవలపింగ్ మాడ్యూల్స్ ఫర్ సెన్సిటైజింగ్ ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ అండ్ స్టేక్ హెుల్డర్స్' అంశం పై జరిగిన రెండు రోజుల వర్క్‌షాపును ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి శ్రీరామ్‌దాస్ అఠావలే మాట్లాడుతూ.. ఎన్‌డిఏ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రత్యేకించి సమాజంలోని అనాగరిన, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేస్తేందుకు కట్టుబడి ఉందని, ఈ కారణంగా ట్రాన్స్ జెండర్‌లకు రిజర్వేషన్‌ల అంశాన్ని పరిశీలించనున్నమన్నారు. పార్లమెంట్ తదుపరి సమావేశాల కాలంలో ట్రాన్స్ జెండర్‌ల బిల్లు అమోదం పొందగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్ విద్యార్థులు చదువుకునేటట్లు ప్రొత్సాహించడానికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. రిజర్వేషన్ కల్పించడానికి ఉద్దేశించిన బిల్లును సిద్ధంచేసి, ప్రభుత్వ పరిశీలనకు నివేధించినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ సముదాయ సభ్యుల హక్కులను పరిరక్షించే దిశగా శాయశక్తుల సహాయాన్ని అంధిస్తుందన్నారు. ప్రతిపాధిత చట్టం ట్రాన్స్ జెండర్ సముదాయం గౌరవంగా జీవించేందుకు, వారి హక్కులను కాపాడేందుకు అవసరమైన అన్ని నియమ నిబంధనలతో రూపోందించగలమని హామీ ఇచ్చారు. ముద్ర యోజనతోపాటు మేక్ ఇన్ ఇండియావంటి కార్యక్రమాలు ట్రాన్స్ జెండర్ సముదాయం, అటు సాంఘికంగా, ఇటు ఆర్థికంగా మెరుగైన జీవనం గడపడానికి తోడ్పడగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డి డైరెక్టర్ డబ్ల్యుఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిజ్రాలతో కేంద్ర సహాయ మంత్రి శ్రీరామ్‌దాస్ అఠావలే

50 ఏళ్లకే ఉద్యోగులను ఇంటికి పంపే జిఓ నిజం కాదా?

- మంత్రికి తెలియకుండానే ఉత్తర్వులు బయటకెలా వచ్చాయి?

- బలవంతంగా పదవీ విరమణ చేయిస్తే.. ఊరుకునేది లేదు: రోజా



హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఆధారంగా బలవంతంగా పదవీ విరమణ చేయిస్తే... వైఎస్సార్సీ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ ఎమ్మెల్యే ఆర్.కె.రోజా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వవైఖరిని ఖండిస్తున్నామని, ఈ విషయంలో ఉద్యోగులకు అండగా నిలుస్తామన్నారు. సోమవారం వైఎస్సార్సీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగికి 50 సంవత్సరాలు నిండగానే పనితీరును సమీక్షించి ఇంటింకి పంపేలా నిబంధనల్లో సవరణలు చేయాలనుకున్న ప్రభుత్వం ఆమేరకు జిఓలను సిద్ధంచేసిన విషయం ముమ్మాటికీ నిజమేనని అన్నారు. దీనికి సంబంధించి ఆధారాలు బయటపడడంతో టిడిపి తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండిపడ్డారు. ఈనెల 18న 50 సంవత్సరాలకే ఇంటికి ఫైలు మూడు శాఖలకు పంపారని, ఆర్థికశాఖ ఆమోదం అనంతరం ఆ ఫైలు 26న సిఎస్ వద్దకు చేరిందనేది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు. మంత్రి యనమలకు తెలియకుండానే ఆ శాఖలో నిర్ణయాలు జరుగుతున్నాయా? అంటూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన మంత్రి సోది అంటున్నారేతప్ప అసలు విషయం చెప్పడం లేదన్నారు. 50 సంవత్సరాలకే ఇంటికి జిఓపై ఆందోళన తెలిపేందుకే కదా ఉద్యోగ సంఘాలు ముఖ్యమంత్రి కలిసాయన్నారు. తమది ఉద్యోగ సంక్షేమ ప్రభుత్వమని టిడిపి కలరింగ్ ఇస్తున్నదన్నారు. కానీ ఉద్యోగులపట్ల ఇలా వ్యవహారించడం దారుణమన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ప్రజలకు మేలు చేసే ఏ ఒక్క పనీ చేయని సిఎం చంద్రబాబు పెర్ఫామెన్స్ జీరో అన్నారు. పనితీరు ఆధారంగా ఇంటికి పంపాల్సి వస్తే.. ముందు వెళ్లగొట్టాల్సింది చంద్రబాబునేనని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మొదటి నుంచీ ఉద్యోగులపట్ల నియంతృత్వ వైఖరి కలిగి ఉన్నాడని, అసలు కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్తకు ఆద్యుడే చంద్రబాబంటూ ఆమె విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే జీతాలవల్లే రాష్ట్రం ఆర్థికంగా నష్టపోతున్నదని తన మనస్సులో మాట పుస్తకంలో రాసుకున్న విషయం నిజం కాదా? అంటూ నిలదీశారు. ప్రజలకు సేవ చేయాల్సిన ఉద్యోగులను ఆ పనిచేయనీయకుండా ముఖ్యమంత్రి అడ్డుపడటం శోచనీయమన్నారు. విఆర్‌ఓల నుంచి ఐఎఎస్ అధికారుల వరకూ అందరినీ పిలిచి గంటలుగంటలు కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారని, చంద్రబాబు తీరుతో ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారని ఆమె తెలిపారు. సిఎం పనితీరును భరించలేక పలువురు ఐఎఎస్ అధికారులు కేంద్ర సర్వీసులకు వెళ్లిపోతున్నారని ఆమె గుర్తుచేశారు. అధికార తెలుగుదేశం పార్టీ నేతలు ఆయా ప్రాంతాల్లో సాగించే అక్రమ వ్యవహారాలకు అధికారులను ఇంటికి పంపించాలని ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని రోజా ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులంటే అంతగౌరవం ఉన్నట్లయితే.. వారిపై దాడులుచేసిన టిడిపి నేతల్లో ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే చేతిలో దెబ్బలుతిన్న ఎమ్మార్వో వనజాక్షికి న్యాయం చేశారా? అంటూ ప్రశ్నించారు. రవాణశాఖ అధికారి సుబ్రమణ్యంపై టిడిపి ఎంపి దాడిచేస్తే.. సారీతో సద్దుబాటు చేశారన్నారు. పలు జిల్లాల్లో ఇసుక దందాను అడ్డుకున్న పోలీసులపై ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు దిగుతోందన్నారు.

13న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 367వ జయంతి ఉత్సవాలు



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 367వ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కస్తున్న తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మన్‌రావు గౌడ్, రామారావుగౌడ్ తదితరులు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 367వ జయంతి ఉత్సవాలను ఈనెల 13న రవీంద్రభారతిలో నిర్వమిస్తున్న జైగౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు వెల్లడించారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని గౌడహాస్టల్‌లో తెలంగాణ గౌడసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మన్‌రావుగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావుగౌడ్, రామారావుగౌడ్‌లు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రపై నేటి తరానికి అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తి నింపడమే లక్ష్యంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. జైగౌడ్ ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కమిటీ ప్రతినిధులు బూర మల్సూరగౌడ్, మురళీగౌడ్, పివిఆర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాగేంద్ర ప్రసాద్‌గౌడ్, లింగయ్యగౌడ్, ప్రభులింగంగౌడ్, సుభాష్‌గౌడ్, కందికంటి శ్రీనివాస్‌గౌడ్, బూడిగె చంద్రయ్యగౌడ్, సరితగౌడ్, గీతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె తాత్కాలిక విరమణ

6 డిమాండ్ల పరిష్కారం, మిగతా వాటికి హామీ: రేషన్ డీలర్ల సంఘం

హైదరాబాద్, జూలై31, ప్రభాతవార్త: ఆగష్టు1నుండితలపెట్టినసమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు రాష్ట్ర చౌకధరల దుకాణాల సంక్షేమ సంఘం ప్రకటించింది. 15 రోజుల్లోగా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పౌరసరఫల కమిషనర్ సివి ఆనంద్ ఇచ్చిన హామి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం నాయకులు వెంకటరమణ గుప్త, కుమార్, సోను, అశోక్‌రెడ్డిలు తెలిపారు. 42 డిమాండ్లకుగాను ఆరు డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని, అందులో ఒక డిమాండ్‌కు సంబంధించి ఇప్పటికే జివో జారీచేసిందని తెలిపారు. ఈ పాస్ యంత్రాలు అమలుచేస్తున్నచోట 1.5 శాతం తరుగును అనుమతిస్తూ ప్రభుత్వం జివో జారీ చేసిందని, తెలంగాణవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకరికి బెస్ట్ డీలర్ అవార్డును ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని, ఈ అవార్డును రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న ప్రదానం చేయనున్నారని రాష్ట్ర స్థాయిలో బెస్ మహిళా డీలర్ అవార్డులను కూడా ఇవ్వడం జరుగుతుందని ఇందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. గోదాముల్లో ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జీల ఏర్పాటు, చనిపోయిన డీలర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సహకారం అందించడానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. డీలర్లకు ప్రభుత్వోద్యోగులుగా గుర్తించడం, పట్టణ ప్రాంతాల్లో రూ.40 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.30 వేలు గౌవర వేతనంలాంటి ప్రధాన డిమాండ్లతోపాటు మొత్తం 36 డిమాండ్ల పరిష్కారానికి కమిషనర్ 15 రోజుల సమయం అడిగారని, ముఖ్యమంత్రితో డీలర్ల సమావేశం ఏర్పాటుచేయించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాననిహామీనిచ్చి, సమ్మెవిరమించాలని సూచించారన్నారు. దీంతో సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు తెలిపారు. కమిషనర్ హామీ ప్రకారం 15 రోజులు వేచిచూస్తామని, అప్పటికీ హామీ పరిష్కారానికి నోచుకోక పోతే నిరసన కార్యక్రమాలు చేపట్టి 60 రోజుల తర్వాత పోరాటాన్ని ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఒకే విధానం అమలుపరచాలని డిమాండ్‌చేస్తూ అఖిలభారత రేషన్ డీలర్ల సంక్షేమసంఘం ఇచ్చిన పిలుపుమేరకు అక్టోబరు 1న దేశవ్యాప్తంగా రేషన్ షాపులబంద్‌నుపాటిస్తున్నట్లు సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.

వార్త

ఎప్పుడు ఎలా చనిపోయేదీ నీవు నిర్ణయించలేవు. ఇప్పుడు ఎలా జీవించాలన్నదే నీవు నిర్ణయించగలవు.
-ఆడిసన్

ఇక్కడ మబ్బులు.. అక్కడ వర్షాలు

సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా, మరెన్నో కొత్త విషయాలు కనుగొన్నా, కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. వానరాకడ,ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు.ఆపరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వాతావరణ, తుపాన్లు, వరదలకు సంబంధించి ఒకరిద్దరోజులముందు కొంత స్పష్టమైన సమాచారం ముందుగా అందివ్వలేకపోతున్నారు. వాతావరణ శాఖ అందించే సమాచారం కొన్నిసందర్భాల్లో వారినే నవ్వులపాలు చేస్తున్నది. ఈ వర్షాల అంచనాల్లో స్పష్టత లేకపోవడం వల్ల నష్టపోయింది, నష్టపోతున్నది రైతాంగమన్నది నిర్వివాదం. ఈసారి ఖరీఫ్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఉత్తరభారతదేశంలో అనేక ప్రాంతాల్లో వరదలతో బీభత్సం సృష్టిస్తున్న వరుణుడు తెలుగురాష్ట్రాల్లో మబ్బులతో మురిపిస్తున్నాడు.రైతులు ఆకాశంవైపు ఆశతో గత మూడునాలుగు వారాలుగా ఎదురు చూస్తూనే ఉన్నారు. మబ్బులు ఇక్కడ, వర్షాలు అక్కడ అన్నట్లుగా పరిస్థితి కన్పిస్తున్నది. వాస్తవంగా చూస్తే రోహిణికార్తె ఆరంభంలోనే వర్షాలు కొన్ని ప్రాంతాల్లో ఆరంభమయ్యాయి. ఈసారి వర్షాలు సకాలంలో సమృద్ధిగానే ఉంటాయని ఉగాది పంచాంగ శ్రవణ పంచాంగ కర్తలు సెలవిచ్చారు. అది మూఢనమ్మకమని కొట్టేసినా వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా జూన్ మొదటివారం లోనే ఈశాన్య రుతుపవనాలు కేరళ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తాయని ఎంతో ముందుగానే అంచనా వేశారు. కేరళకు వచ్చాయన్నారు. ఒకటి రెండు రోజుల్లో రాయలసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్, ఆతర్వాత తెలంగాణలోకి ప్రవేశిస్తాయని చెప్పారు. అయితే రుతుపవనాలు ఏమో కాని బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలతో తెలుగు రాష్ట్రాల్లో మే రెండు, మూడు వారాల్లో వర్షాలు కురిశాయి. దీంతో రైతులు దుక్కులు తయారుచేసుకొని లక్షలాది ఎకరాల్లో మెట్టపంటలు విత్తారు. బోర్ల కింద వరిసాగు చేశారు. అక్కడక్కడ కురుస్తున్న వర్షాలతో ఈసారి ఖరీఫ్ ఆశాజనకంగా ఉంటుందని రైతుల్లో ఆశలు చోటుచేసుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొక్కజొన్న, పత్తి, మిర్చి, మినుము, తదితర మెట్టపంటలు లక్షలాది ఎకరాల్లో విత్తారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే మొత్తం ఖరీఫ్‌సాగు విస్తీర్ణంలో దాదాపు నలభైమూడున్నర లక్షల హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా అందులో ముప్పైఐదు లక్షల హెక్టార్లకు పైగా సాగైంది. ఇందులో అధికశాతం వర్షాల మీద ఆధారపడే సాగుచేశారు. గత రెండు మూడు వారాలుగా వరుణుడు ముఖం చాటేయడంతో ఈ పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. బోర్లకింద సాగుచేసిన వరిపంట నీటికోసం నోరుతెరుస్తున్నది. అవసరం మేరకు కరెంటు సరఫరా అవుతున్నా బోర్లలో నీళ్లు లేకపోవడంతో వాడుకునే పరిస్థితి లేదు. ఇక లక్షలాది ఎకరాల్లోని మెట్టపంటల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే భూమి పగుళ్లువారినట్లు వార్తలందుతున్నాయి. కృష్ణాగోదావరి, వాటిఉపనదుల్లో నీరు అంతంత మాత్రంగా రావడంతో నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ తదితర భారీ ప్రాజెక్టులతో పాటు మధ్య చిన్నతరహా ప్రాజెక్టులకు కూడా నీరు చేరలేదు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురుస్తున్నవర్షాలతో ఎగువనున్న ప్రాజెక్టుల్లోకి నీరువస్తున్నా ఆయా ప్రాంత ప్రజలు వాడుకోవడానికే సరిపోతున్నది. ఇప్పటి వరకు అల్మట్టి నుండి కిందికి నీరు రావడం లేదు. జూరాలకు ఒకటి రెండు రోజుల్లో రావొచ్చునని అంచనా వేస్తున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో కూడా సాగు అందించే స్థాయిలో నీరులేదు.వాయుగుండమో,తుఫానో బంగాళా ఖాతంలో ఏర్పడితే తప్ప వచ్చేవారంలోనూ పరిస్థితులు నెలకొన్నాయి. మరోపక్క అనేక ప్రాంతాల్లో వర్షాల కోసం పూజలు, యజ్ఞాలు చేస్తున్నారు. మొదట కురిసిన వర్షాలకు భారీగా పెట్టుబడి పెట్టిరైతులు పెట్టుబడుల సాగువేసిన పంటల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇంకొకపక్క ఈసారి నకిలీ,నాసిరకం విత్తనాలు అమ్మకాలను నిరోధించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తునే చర్యలే చేపట్టింది. ఏకంగా పోలీసులనే రంగంలోకి దించింది.ఊహించని విధంగా కోట్లాది రూపాయల విలువైన నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. కానీఅప్పటికే కొందరు దళారులు ఈ నకిలీ విత్తనాలను రైతులకు అమ్ముకున్న విషయం బయటపడింది.దీంతో ఏయే రైతులకు అమ్మారో తెలుసుకొని ఆ రైతులను అప్రమత్తం చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.ఈ నకిలీ విత్తనాలేవిత్తారు. ఇప్పుడవి మొలవలేదు. మొలిచినా అవి పంటలు పండుతాయనే నమ్మకం రైతుల్లో లేకుండాపోయింది. మళ్లీ విత్తనాలు వేద్దామంటే వర్షం లేదు. ఆలస్యమైనా విత్తనాలు తెచ్చుకొని వరుణదేవుని కోసం ఎదురు చూస్తున్నారు. ఒకరిద్దరు కాదు లక్షలాది రైతుల్లో వేలాదిమంది రైతుల పరిస్థితి ఇది. ఏదిఏమైనా మరో పది పదిహేను రోజులు వర్షాలు కురియకపోతే రైతులపరిస్థితి ఊహించలేం. ఇదేకాదు వ్యవసాయంలోనే అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నారు. అటు ప్రకృతి సహకరించక నిరాశ రణ, ఇటు తోటి మానవుడు చేస్తున్న దోపిడితో రైతులు అల్లాడిపోతున్నారు. ఆత్మహత్యల బాటపడుతున్నారు. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లోఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమించిన ఈ దురదృష్టపు రోజుల నుంచి రైతులను బయటపడేయాలి. అందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ త్రికరణ శుద్ధిగా కృషి చేసి అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

"దళితులపై జరిగిన దాడి అమానుషం. సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. దళితులపై దాడులు ప్రభుత్వానికి మంచిదికాదు."



■ లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

"చొరబడే శత్రువులందరిని ఓడించే సామర్థ్యం, ఆత్మవిశ్వాసం మన సాహసోపేతం సైన్యానికి ఉంది."



■ చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్

ప్రజావాక్కు

వివాహ రిజిస్ట్రేషన్లు తప్పనిసరి

గత ఐదేళ్ల ఏళ్లగా పెండింగ్‌లో ఉన్న వివాహ రిజిస్ట్రేషన్లను తప్పనిసరి చేయాలని, రిజిస్ట్రేషన్ ఆలస్యమైన పక్షంలో జరిమానా కూడా విధించాలని లా కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం ముదావహం.రెండు జీవితాలను, కుటుంబాలను ఏకంచేసే వివాహవ్యవస్థలో మహిళలు కుల, మత, వర్గ, ప్రాంత భేదాలు లేకుండా ఎంతో వివక్షను ఎదుర్కొంటున్నారు.దాదాపు ఆరవైశాతం పెళ్లిళ్లు అనధికారికంగా జరుగుతున్నాయి.రిజిస్ట్రేషన్ కాకపోవడం వలన,వివాహజీవితంలో సమస్యలుఎదురైనా, విడాకులు, భరణం కోసం కోర్టులకు వెళ్లే మహిళలకు చుక్కెదురు అవుతోంది.భార్యగా గుర్తింపు లేక,వారసత్వ హక్కులు లభించక మహిళలు రోడ్డునపడుతున్నారు.1993లోనే ఐక్యరాజ్య సమితి సభ్యత్వ దేశాలు మహిళలపై వివక్షను పారద్రోలేందుకు ఒప్పందం సంతకం చేసినా,మనదేశం ఇంతవరకు ఈ దిశగా ఒక్కఅడుగు కూడా ముందుకు వేయలేదు. మహిళలపట్ల ప్రభుత్వాలనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

సుప్రీం తీర్పు భేష్

వరకట్న వేధింపుల నిరోధక చట్టం 498ఎ నిజంగా బాధిత మహిళలకు ఓ రక్షణ కవచం లాంటిది. కానీ చాలా చోట్ల భర్తను, భర్తతరపు రక్తసంబంధీకుల్ని వేధించడానికి ఓ ఆయుధంలా తయారైందన్న అంశం గత దశాబ్దకాలంలో నమోదైన కేసుల విచారణ తదితరాల అంశాలతో తేటతెల్లమైంది. నిర్దోషులకు న్యాయం జరగాలన్నదే రాజ్యాంగ మౌలికసూత్రం.ఈ సందర్భంలో సుదీర్ఘంగా ఇలాంటి అన్ని అంశాల్ని నిశితంగా పరిశీలించి, సమీక్షించి జస్టిస్ ఆదర్శకుమార్ గోయల్, జస్టిస్ యుయుయు లలిత్‌ల సుప్రీంకోర్టు ధర్మాసనం 498ఎ అంశంలో స్పష్టమైన మార్గదర్శకాల్ని జారీ చేసింది. ఫిర్యాదులు అందిన తదుపరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీకి పంపాలి. ఆ కమిటీ పరిశీలించి ప్రాథమిక నివేదిక అందించిన పిదప అది నిజమని తేలితే అరెస్టులకు ఉపక్రమించాలని చాలా స్పష్టంగా తెల్పింది. కావాలనుకుంటే న్యాయస్థానం పరిధిలో ఇరుపక్షాలకు రాజీ కుదుర్చుకోదగినదిగా పేర్కొంది. ఈ తీర్పు కొందరికైనా ఊరట లభిస్తుంది.

● టి.సురేష్‌కుమార్, శ్రీకాకుళం

అపరిచితులను నమ్మవద్దు

సోషల్ మీడియా విషయంలో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలి. ఫేస్‌బుక్‌లో అపరిచితులు ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టడం, దాన్ని అమ్మాయిలు యాక్సెప్ట్ చేయడం వలన ఆ అమ్మాయిలతో పరిచయం పెంచుకొని చివరకు వారిని మోసం చేస్తున్నారు కొందరు దుర్మార్గులు.తరచూ ఇటువంటివార్తలు తెలుసుకుంటున్నాం. అందుకే అమ్మాయిలు జాగ్రత్త వహించాలి. సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో పరిచయం పెంచుకోవద్దు. మోసపోవద్దు.ఈ విషయంలో తల్లిదండ్రులు, పెద్దలు హెచ్చరించాలి.

● సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

మాటల్లో కాదు చేతల్లో కావాలి

పల్లెటూళ్లు దేశానికి పట్టుగొమ్మలు అంటారు. అది చదువుకోవడానికి, చెప్పుకోవడానికి బాగానే ఉంటుంది. ప్రత్యక్షంగా చూస్తే అసలు పరిస్థితి తెలుస్తుంది. అనేక గ్రామాలకు తాగునీరు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవు. తరగతి గదులు చాలినన్ని లేక పాకలు ఆవరణలోనే చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్నారు. సరైన రోడ్లు లేక, రోడ్లున్నా బస్సులు రాక గ్రామీణ ప్రజలు ప్రైవేట్ వాహనాలెక్కి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆస్పత్రులు [illegible] తీరు దారుణంగా ఉంది. డాక్టర్లు ఉంటే కాంపౌండర్లు ఉండరు. ప్రజల అదృష్టం బాగుంటే ఏ రోజైనా అదృష్టాన్నా మందులు లభించవు. [illegible] ప్రాణం గాలిలో దీపమే. గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల కోసం భారీగా నిధులు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. మరి ఆ నిధులన్నీ ఎక్కడికి పోతున్నాయి. నిధులు మంజూరు చేయడమేకాదు అవి సక్రమంగా వ్యయమయ్యేలా చూడాలి. పల్లెటూళ్లకు అది చేస్తాం,ఇదిచేస్తామని చెప్పడం కాదు. చేసి చూపించినప్పుడే నాయకుల చిత్తశుద్ధి తెలుస్తుంది.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

పది రూపాయల నాణేల పరిస్థితి

కొన్ని చోట్ల వ్యాపారులు, చిన్న చిన్న దుకాణాలు రైతుబజారులు, మార్కెట్లు ఇతరత్రాసంస్థలలో పదిరూపాయలనాణేలను తీసుకోని పరిస్థితి ఏర్పడింది. అధికారులు బ్యాంకర్లు పది రూపాయల నాణేలను తీసుకోవలసిందిగా ప్రకటనలు చేస్తున్నారు. పదిరూపాయల నాణేలను తీసుకోలేని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.పాత వెయ్యిరూపాయలు,ఐదు వందల రూపాయల నోట్లను రద్దు చేసినప్పుడు డబ్బుల కొరత ఏర్పడినప్పుడు పదిరూపాయల నాణేలను బ్యాంకువారు వినియోగదారులకు అందచేశారు.వాటిని వాడుకలో వినియోగిద్దామనుకుంటున్న తరుణంలో పదిరూపాయల నాణేలపై ఎవరో చేసిన దుష్ప్రచారం వల్ల ఎవరూ తీసుకోలేని పరిస్థితి నెలకొనిఉంది. పదిరూపాయల నాణేలను వినియోగించుకునే విధంగా బ్యాంకుఅధికారులు, ప్రభుత్వం అవగాహన సదస్సులు నిర్వహించాలి.కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలి.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

విజేతలుకండి

మనదేశంలో క్రీడాకారులు మిగిలిన రంగాలకంటే ఎనలేనిగౌరవం పొందుతున్నారు.ఏక్రీడయినా విజేతలకు ఆయావిభాగాలు అందించే ప్రతిష్ఠాత్మకమైన జ్ఞాపికలు, నజరానాలు అందుకుంటుంటే ప్రతి ఒక్కరూ మనం పొందినంత అనుభూతి పొందుతున్నారు. అలాగే వివిధ సంస్థలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నగదు, పొలం, స్థలం, ఉద్యోగం వంటివి కల్పిస్తున్నారు. బహుమతులు పొందే క్రీడాకారుల్లో అత్యధికులు ఉన్నత వర్గాల వారే. ప్రస్తుత ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించడానికి క్రీడాకారులు తాము అందుకున్న బహుమతులలో కొంత భాగం డబ్బును ప్రభుత్వానికి దఖలుపరిస్తే మరికొంత మందికి సంక్షేమ ఫలాలు అందించవచ్చు.

● యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

అరుదైన పులిరాజాకు అభయం ఎక్కడ?

పెట్ల వెంకటేశం

తెలంగాణ రాష్ట్రంలో పులులసంఖ్య తగ్గిపోతున్నా వాటి సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మహారాష్ట్ర నుంచి ఇక్కడకు పులులు వస్తున్నా, అవి కూడా క్షీణిస్తున్నాయి. పొరుగునున్న మహారాష్ట్రలో, కర్ణాటక, ఆంధ్రరాష్ట్రాల్లో పులుల రక్షణకు ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటున్నారు. అందుకనే అక్కడ వీటి సంఖ్య పెరుగుతోంది. 2006లో మహారాష్ట్రలో 103 పులులుండగా 2014 నాటికి 190కి సంఖ్య పెరిగింది. కర్ణాటకలో 2006లో 290 పులులుండగా 2014లో 406వరకు సంఖ్య పెరిగింది.తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాల్లో వరంగల్, ఖమ్మం, తూర్పుపశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల్లో దట్టమైన అడవులు విస్తారంగా ఉన్నప్పటికీ పులుల సంంఖ్య క్షీణించడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ఒకానొకప్పుడు 40వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో పులులు నివసించేవి. కానీ ఇప్పుడా విస్తీర్ణం 22 వేల చదరపు కిలో మీటర్లకు తగ్గిపోయింది. తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్ కొంతవరకు మెరుగు అనే చెప్పాలి. నాగార్జున సాగర్ శ్రీశైలం పులుల సంరక్షణ జోన్ (ఎన్ఎస్‌టిఆర్)లో 50 నుంచి 60 వరకు పులులు ఉన్నాయి. దాంతో పోలిస్తే తెలంగాణలో మొత్తం 15 నుంచి 20 కన్నా పులులు లేవు.తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్రకు ఆనుకుని ఉంది. కానీ పులుల సంఖ్య క్షీణత నిరంతరం సాగుతోంది. కనీసం 10 పులులైనా మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ అడవుల్లోకి రావడం పరిపాటి. వాటిలో రెండయినా 'కవాల్' అభయారణ్యంలోకి ప్రవేశించే వీలుంది. కానీ మొత్తం పులులన్నీ మాయమై ఒక్కటే అభయారణ్యంలో సంచరిస్తోంది. చాలా పులులు తిరిగి మహారాష్ట్రకు వెళ్తుంటాయి. ఇష్టం ఉన్నా లేకపోయినా మహారాష్ట్రలో పులుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో అక్కడికే చేరుకుని వాటితో కలిసి మసలుతున్నాయి.

తూర్పు కనుమల్లో పాపికొండలు, గూడెం మర్రిపాకలు, భద్రాచలం నుంచి విశాఖపట్నం వరకు విస్తరించిన అటవీ ప్రాంతాలు దేశంలోనే పెద్దవని చెప్పవచ్చు. కానీ విచ్చలవిడిగా వేట సాగించడం, మావోయిస్టుల బెడద, అటవీ భూముల అక్రమ, ఆక్రమణలు, ఇవన్నీ పులుల స్వేచ్ఛకు ప్రతిబంధకంగా తయారయ్యాయి. పులుల సంతతి సంచారం, మనుగడకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి సిసిటివి కెమెరాలు ఉపయోగిస్తున్నారు. కాలిముద్రలను ఇతర గుర్తులను పరిశీలిస్తున్నారు. పశువుల మందపై ఎక్కడ పులులు దాడి చేస్తున్నాయో కనుగొనగలుగుతున్నారు.అయితే మొత్తం అటవీ ప్రాంతంలో పులులు ఎక్కడెక్కడ ఎలా సంచరిస్తున్నాయో పరిశీలించడానికి ఇప్పుడు అమర్చిన సిసిటివి కెమెరాలు చాలడం లేదు. పులి అడుగుల ముద్రలను కనుగొనడానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం ఇంకా అందుబాటులో లేదు. చెంచుజాతి గిరిజనులు మాత్రం ఎక్కడ పులులున్నాయో ఎలా మసలుతుంటాయో చెప్పగలరు. అడవిలోనే పెరిగే చెంచులను అటవీశాఖ అధికారులు సరిగ్గా వినియోగించుకోవాలి. తెలంగాణలోని 'కవాల్' పులుల అభయారణ్యంలో ఏడాదిలోగా దాదాపు 10 పులులు అదృశ్యమయ్యాయి. పెద్ద పులులుగా చెప్పుకొనే ఇవి అదృశ్యం కావడానికి అనేక కారణాలు ఉన్నాయి.



వేటాడడం వల్లకానీ లేదా అవి తిరిగి మహారాష్ట్రకు వెళ్లిపోవడం కానీ జరిగిందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఇవి కనిపించకపోవడానికి రకరకాల కారణాలు వినిపిస్తున్నా దాదాపు 2500 కోట్ల రూపాయల నష్టం రాష్ట్రానికి ఏర్పడిందన్నది వాస్తవం. వన్య మృగ పర్యాటకం దెబ్బతినడమేకాక, పర్యాటకానికి ఈ రాష్ట్రం అనువైనది కాదని తేలడమేకాక ఆర్థిక విలువ పరంగా ప్రతి పులి పర్యావరణ సేవలను అందించే అవకాశం కోల్పోయినట్టు స్పష్టమవుతోంది. జాతీయ పులుల సంరక్షణ అథారిటీకి అటవీ యాజమాన్య నిర్వహణ సంస్థ అందించిన నివేదిక ప్రకారం పులుల అభయారణ్యంలోని ప్రతి హెక్టారు స్థలం పర్యావరణపరంగా 50వేల నుంచి 1,90,000 రూపాయల విలువ చేస్తుంది. ప్రతిపులిని సంరక్షించడానికి ఆ మేరకు ప్రయోజనాలు కల్పించడానికి ఏటా 250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తుంది. దీని ఉద్దేశ్యం ఏమిటంటే పులిని ఎప్పుడైతే సంరక్షిస్తామో మొత్తం అడవి అంతా రక్షించినట్టే అవుతుంది. ఉదాహరణకు కవల్ వంటి పులుల అభయారణ్యాల వల్ల రాష్ట్రానికి ఏటా 10వేల కోట్ల రూపాయల వరకు ఆర్థిక ప్రయోజనాలు సిద్ధిస్తాయని హైదరాబాద్ టైగర్ కన్వర్షేషన్ సొసైటీ వెల్లడించింది.ఏదెలాగున్నా తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అటవీ విస్తరణకు సంబంధమయిన 'హరితహారం' కార్యక్రమంపై దృష్టి కేంద్రీకరించింది. ఇది పులుల సంరక్షణకు విఘాతం కలిగిస్తుందన్న అభిప్రాయం ఉంది. అటవీశాఖకు చెందిన ప్రతి అధికారి రాష్ట్రంలో మొక్కలు నాటడంలో అనుకున్న లక్ష్యాలు సాధించే కార్యక్రమానికే అంకితమవుతున్నారు. దేశంలో ఎక్కడా కూడా పులులు సంరక్షణ సిబ్బంది వేరే పనిలో ఉండడం లేదు. ఈ సిబ్బంది విధి పులులను సంరక్షించడం, వీటిసంతతి రెట్టింపు అయ్యే వాతావరణం అడవిలో కల్పించడమే. తెలంగాణలో మాత్రం ఈ సిబ్బంది పులుల సంరక్షణ తప్ప మిగతా పనులన్నీ చేయవలసి వస్తోంది. తెలంగాణలోని మరో పులుల అభయారణ్యం అమ్రాబాద్ 2166 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలోఉంది. పులుల సంరక్షణకు సంబంధించి తెలంగాణలో ఇదొక్కట కొన ఆశగా మిగిలింది. 'కవల్' అభయారణ్యం కన్నా ఇది కాస్త మెరుగని చెప్పవచ్చు. 2014లో ఇక్కడ 17 పులులు కనిపించాయి. జాతీయస్థాయిలో ఇది తక్కువ సంఖ్యే. అయితే అమ్రాబాద్‌లో పరిస్థితులు మారుతున్నాయి. ఈ అభయారణ్యంలోని రెండు బ్లాక్‌ల్లో 12 పులులు కనిపించడం కొన ఆశగా పులులు సంరక్షణ అధికారి చెప్పారు. ప్రపంచం మొత్తం మీద ప్రస్తుతం పులుల సంఖ్య నాలుగువేలలోనే ఉండగా ఇందులో సగానికి పైగా భారత్‌లోనే ఉన్నాయి. మనదేశం తరువాత రష్యా, ఇండోనేషియా, మలేసియా దేశాలలో పులులు సంచరిస్తున్నాయి. మనదేశంలో దాదాపు50వరకు పులులఅభయారణ్యాలు ఉన్నాయి. వీటిలో మధ్యప్రదేశ్‌లోని బంధల్‌ఘర్‌నేషనల్ పార్కు, కన్హానేషనల్ పార్కు, సాత్పురా నేషనల్ పార్కు,రాజస్థాన్‌లోని రణథంబోర్ నేషనల్ పార్కు, ఉత్తరాఖండ్‌లోని జిమ్‌కార్బెట్ నేషనల్‌పార్కు ప్రముఖమైనవి.పులుల గణాంకాలను సేకరించడానికి అటవీ సిబ్బంది విలక్షణమైన పద్ధతిని అనుసరిస్తుంది.

1973లో ఈ మేరకు ప్రాజెక్టు టైగర్ ప్రారంభమయిన తరువాత పులుల పాదముద్రలను శాస్త్రీయంగా సేకరించడం జరుగుతోంది. మనిషికీ మనిషికి మధ్య వేలిముద్రలు ఏవిధంగా భిన్నంగా ఉంటాయో పులికి, పులికి మధ్య పాదముద్రలు భిన్నంగా ఉంటాయి. అడవిలో పులి అడుగు జాడ కనిపిస్తే దాని అంచుల ఆకృతిని కాగితంపై ట్రేస్‌లా గీసుకుని ప్లాస్టర్ ద్రవాన్ని ఆట్రేస్ నుంచి తీసిన మూసలో పోసి,అది గట్టిపడిన తరువాత తీసి భద్రపరుస్తారు. మొత్తం మీద ఎన్ని రకాల పాదముద్రలు లభించాయో లెక్కచూసుకుని పులుల సంఖ్యను గణిస్తారు. అయితే ఈ విధంగానే పులులను అంతటా గణిస్తారని చెప్పలేం. రణదంబోర అభయారణ్యంలో కంప్యూటర్ సాయంతో పులుల పాదముద్రలను గణిస్తారు. కర్ణాటక అభయారణ్యంలో రేడియో కాలర్ విధానాన్ని రహస్య కెమెరాల సాయంతో పరారుణకిరణాల ఆధారంగా పులుల ఫొటోలు తీస్తారు. వైల్డ్‌లైఫ్ (ప్రొటెక్షన్) అమెండ్‌మెంట్ యాక్ట్ 2006 ప్రకారం దేశంలో ఎక్కడైనా సరే పులులను వేటాడితే తొలిసారి నేరానికి మూడు ఏళ్ల నుంచి ఏడుఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. 50వేల నుంచి రెండు లక్షల వరకు జరిమానా విధిస్తారు. రెండోసారి ఈ నేరం చేస్తే ఏడు ఏళ్ల వరకు జైలు శిక్ష, ఐదు లక్షల నుంచి 50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ప్రపంచం మొత్తం మీద వందేళ్ల క్రితం వరకు లక్ష పులులుండేవి. అడవులు నశించడం, అక్రమంగా వేటలు సాగించడం వల్ల పులుల సంఖ్య రానురాను క్షీణించడం జరుగుతోంది. మూడు నుంచి నాలుగు వేలకు మించి ఇప్పుడు పులులు లేవు. గతంలో పులుల్లో తొమ్మిది జాతులుండేవి. ఇప్పుడు ఆరు జాతులే మిగిలాయి. ఆ ఆరు జాతుల్లో రాయల్ బెంగాల్ టైగర్ ఒకటి ప్రముఖమైన తెగ. అదే మన జాతీయ జంతువుగా గుర్తింపు పొందింది. శరీర భాగాలకు ప్రపంచ మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. భారతదేశంలో ఈ శరీర భాగాల వ్యాపారం ముమ్మరంగా సాగుతోంది. మనదేశం కన్నా చైనాలో పులి చర్మాలు, శరీర భాగాల టోకు వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతోంది. భారతదేశం నుంచి చైనాకు అక్కడ నుంచి జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ వియత్నాం దేశాలకు పులుల శరీరభాగాలు రవాణా అవుతుంటాయి. ❐

ఆ విమాన ప్రమాదం వెనుక సిఐఎ హస్తం?

పి.వి.ఆర్.మూర్తి

యాభై ఏళ్ల క్రితం భారతదేశానికి చెందిన రెండు విమానాల ప్రమాదాలు ఫ్రాన్సులోని ఆల్ప్స్ మోంట్ బ్లాంక్ వద్ద జరిగాయి. ఆ ప్రమాదాల్లోని మృతుల అవశేషాలు కొన్ని అక్కడ ఇటీవల బయల్పడడం సంచలనం కలిగిస్తోంది. ఈ విమానాల్లో ఒక దానిలో భారత అణువిజ్ఞాన పితామహుడు హోమీ బాబా ప్రయాణించడం, ప్రమాదంలో మృతి చెందినట్టు ఆనాడు వార్తలు రావడం యావద్దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ప్రమాదాల వెనుక విదేశీ కుట్ర ఉందన్న అనుమానాలు కూడా చోటు చేసుకున్నాయి.ఈ రెండు విమాన ప్రమాదాల్లో మొత్తం 150 మందికిపైగా మృతి చెందారు. 1966 జనవరి 24న ముంబాయి నుంచి న్యూయార్క్ బయలుదేరిన ఇండియా బోయింగ్ 707విమానం మోంట్‌బ్లాంక్ పర్వతశిఖరం ఢీకొని కూలిపోయింది. విమానంలో ప్రయాణిస్తున్న 117 మంది అక్కడి కక్కడే మృతి చెందారు. భారత్ అటామిక్ ఎనర్జీఛైర్మన్ బాబా వియన్నాంలో ఒకసదస్సులో పాల్గొనడానికి ఆ విమానంలో బయలుదేరారు. ఆయన మృతికి దారి తీసిన పరిస్థితులు అంతుపట్టని విచిత్రంగా అనుమానాలను కలిగించాయి. దేశంలో ప్రప్రథమంగా ట్రాంబేలో అణుశక్తి వ్యవస్థను ఏర్పాటుచేయడంలో బాబా మార్గదర్శకుడు అయ్యారు. ఈ విమానం పేరు 'కాంచన్‌జంగ' ఢిల్లీ, బీరట్ వద్ద ఆగిన తరువాత జెనీవాలో ఆగవలసి ఉంది. జెనీవాలోని కోయిన్‌ట్రిన్ విమానాశ్రయంలో దిగడానికి మోంట్ బ్లాంక్ మీదుగా వెళ్తుండగా మంచుతుపాన్‌లో ఇరుక్కోవడంతో ఈప్రమాదం జరిగింది. అంతకు ముందు ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ఇదే పర్వతం వద్ద 1950 నవంబర్‌లో సంభవించి 48 మంది ప్రాణాలను బలిగొంది.

డేనియల్ రోబె అనే పర్వతారోహకుడు విమాన ప్రమాదాలకు కారణాలు తెలుసుకోడానికి గత కొన్నేళ్లుగా అల్ప్స్‌లో బోస్సన్స్ హిమానీ నదాలలో ఆనాటి మృతుల అవశేషాలు ఏమయినా దొరుకుతాయేమోనని గాలిస్తున్నాడు. గురువారం (జూలై 27) నాడు కొన్ని అవశేషాలను కొనుగొనగలిగాడు. ఇంతకుముందు తానెప్పుడూ మానవ అవశేషాలను కొనుగొనలేదని, ఇప్పుడు కొన్ని బయల్పడడం వింతగా ఉందని అన్నాడు. ఈసారి ఆయనకు ఒక చెయ్యి, కాలి పైభాగం కనిపించాయి.ఇవి 1966 బోయింగ్ 707విమానం ప్రమాదంలో మృతి చెందిన మహిళ అవశేషాలు కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విమానం నాలుగు జెట్‌ఇంజిన్లలో ఒక ఇంజిన్‌ను ఆయన కనుగొనగలిగారు. గతంలో కూడా రెండు విమానాల అవశేషాలు కొన్ని కిలోమీటరుకుపైగా విస్తీర్ణంలో చెల్లాచెదురుగా కనిపించాయి. అయిదేళ్లక్రితం 1966నాటి ప్రమాదానికి గురైనవిమానంలోని దౌత్య ఉద్యోగికి చెందిన బ్యాగ్‌దొరికింది. ఆ జ్యూట్‌బ్యాగ్‌పై 'డిప్లమోటిక్ మెయిల్' అనే స్టాంపు ముద్రవేసి ఉంది. 'విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ' అని కూడా ముద్రించి ఉంది. అందులో కొన్ని భారతదేశానికి చెందిన వార్త పత్రికలు కనిపించాయి. ఇవన్నీ 2012 ఆగస్టులో దొరికాయి. 2013లో ఫ్రెంచి పర్వతారోహకుడు ఒక లోహం పెట్టెను కనుగొన్నాడు. దానిపై ఎయిర్ ఇండియా లోగో ఉంది. ఆ పెట్టెలో 225000డాలర్ల అమూల్యమైన రత్నాలు ఉన్నాయి. ఆనాటి ప్రమాదం జరిగిన మరుసటి రోజున వార్త పత్రికల్లో బాబా ప్రయాణించిన విమానంలో ఉన్నవారిలో 20 మంది జెనీవాలో దిగవలసి ఉందని, 54 మంది పారిస్‌లో, 24 మంది లండన్‌లో, 8 మంది న్యూయార్క్‌లో దిగవలసి ఉందని ప్యాసింజర్లలో బెల్జియన్ సాంస్కృతిక మిషన్ సభ్యులు 11 మంది భారతదేశం నుంచి తిరిగి వస్తున్నారని వివరాలు వచ్చాయి. 46 సీమెన్ బొంబాయి నుంచి ఆనాటి పశ్చిమ జర్మనీలోని బ్రెమెన్‌కు సౌత్ ఇండియా షిప్పింగ్ కార్పొరేషన్ కోసం కొత్త షిప్‌ను స్వాధీనం చేసుకోడానికి వస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ప్రమాదం జరిగిన తరువాత శిథిలాల అన్వేషణలో కెమెరాలు, గ్లోవ్స్,తాళాల గుత్తులు, తదితర వ్యక్తిగత వస్తువులు కనిపించాయి. రక్షక సిబ్బంది ఆ బీభత్స ప్రదేశంలో 15 మృతవానరాలు మంచులో కప్పబడిపోయాయని చెప్పారు. 1950 నవంబరు 3న జరిగిన విమాన ప్రమాదం వివరాలను పరిశీలించగా ఆ విమానంలో 40 మంది ప్యాసింజర్లు, 8మందిసిబ్బంది ఉన్నారు.ఆవిమానం బొంబాయినుంచి కైరో, జెనీవా మీదుగా లండన్‌కు బయలుదేరింది. ఇది ఫ్రాన్సులోని మోంట్‌బ్లాంక్ శిఖరాన్ని ఢీ కొని ప్రమాదానికి గురైంది. విమానంలో ఉన్నవారంతా చనిపోయారు. ఆ ప్రదేశం లో ఇటీవల దొరికిన అవశేషాలనుహెలికాప్టర్ ద్వారాసేకరించి పరీక్షకు పంపారు.

ప్రమాదాలకు అమెరికా కుట్ర

హోమీబాబా ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 707 కూలిపోవడం వెనుక సిఐఎ హస్తం ఉందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. హోమీ బాబా వియన్నాలో సదస్సులో పాల్గొనడానికి ఈ విమానంలో బయలుదేరారు. 2008 జూలై 11న జర్నలిస్టు గ్రెగరీ డగ్లస్‌కు సిఐఎ అధికారి రాబర్టు టి క్రౌలీకి మధ్య దీనిపై చర్చ జరిగింది. ఇది ఒక అజ్ఞాత మీడియా టిబిఆర్ న్యూస్ ద్వారా ప్రచారం అయింది. అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పాత్ర ఇందులో ఉందన్న అభిప్రాయం వ్యక్తమయింది. సిఐఎ అధికారి ఈ సందర్భంగా 'మాకు ఇబ్బంది భారత్‌తో 1960లో ఎదురయింది. ఆనాడు భారతదేశం తన ఇష్టాను రీతి వ్యవహరిస్తూ అణుబాంబు తయారీపై ప్రయత్నాలు ప్రారంభించింది. రష్యాతో పాలుపంచుకొంది' అని వ్యాఖ్యానించడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. 'హోమీ బాబా చాలా ప్రమాదకరమైన వ్యక్తి. అయితే ఆయన ప్రమాదానికి గురికావడం దురదృష్టం' ఆయన వియన్నా వెళ్తుండడం మరిన్ని ఇబ్బందులు సృష్టించడానికే. అయితే ఆ విమానంలోని కార్గో విభాగంలో బాంబు పేలుడు సంభవించింది' అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు బాబాను చంపడానికి అమెరికా పన్నాగం పన్నిందన్న అపోహలను రేకెత్తిస్తోంది. 1965 అక్టోబర్ రేడియో కార్యక్రమంలో హోమీ బాబా తమకు అనుమతిస్తే 18నెలల్లోగా భారత్‌కు అణ్వస్త్ర సామర్థ్యం సమకూర్చడం సాధ్యమవతుందని వెల్లడించారు. భారత్ తిరుగులేని శక్తిగా విస్తరించాలంటే విద్యుత్, వ్యవసాయం, వైద్యం వంటి రంగాలకు సంబంధించి అణు కార్యక్రమాన్ని నిర్వహించాలని బాబా ఆశయం. ఇవన్నీ పరిశీలిస్తే బాబాను లక్ష్యంగా పెట్టుకుని అమెరికా సిఐఎ విమాన ప్రమాదానికి కుట్ర పన్ని ఉండవచ్చన్న అనుమానాలు పీడిస్తున్నాయి. ❐

కోట్ల నష్టం తెస్తున్న పంట తెగుళ్లు

కె.అమర్

తెలంగాణ రాష్ట్రంలో పత్తిపంటకు సోకుతున్న పురుగులు రైతు కుటుంబాలను కష్టనష్టాల పాలు చేస్తున్నాయి. బీటీ పత్తిపంట సాగుకు దేశవ్యాప్తంగా రైతులు ఈ సీజన్‌లో ఎక్కువగా మొగ్గుచూపడంతో గత ఏడాది కన్నా అరకోటి ఎకరాలకు పైగా సాగు విస్తీర్ణం పెరిగింది. గత జూన్‌లో తొలకరి వర్షాలకు విత్తిన పత్తిపైరు ఇప్పుడు కోత దశలో ఉంది. గులాబిరంగు పురుగు అధికంగా ఈ కోతకు చేరడం వల్ల కాయలు ఎక్కువగా దెబ్బతింటున్నాయి. నాసిరకం దూదీ వచ్చే ప్రమాదం ఏర్పడింది. ఈ పురుగులను నివారించడానికి పురుగు మందుల దుకాణాదారుల డీలర్లు రైతులకు పురుగుమందులను విక్రయిస్తున్నారు. ఎంతవరకు ఇది పురుగులను నివారిస్తాయో తెలియదు కానీ ఎక్కువగా కమిషన్ ఏ కంపెనీ అయితే ముట్టచెప్పుతుందో ఆ కంపెనీ మందులను రైతులకు అంటగడుతున్నారు. అయితే ధరల్లో కూడా తేడా బాగా కన్పిస్తుంది. సాధారణంగా గులాబిరంగు పురుగునివారణకు ఉపయోగించే రసాయనం మందు ధర ఐదారువేల రూపాయల లోపే ఉండగా లీటరు తొమ్మిదివేల రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేయాల్సివస్తుంది. చైనా నుంచి వస్తున్న రసాయనాల మందుల్లో నాణ్యత పాటించకుండా తక్కువ ధరలకు అమ్మజూపుతున్నారు. గులాబిరంగు పురుగు పంటకు ఎక్కువగా సోకితే క్లోరామ్ రా నీటిక్రోల్, ల్యాండాసైహాలోత్రిన్ రసాయనాలను నీటిలో కలిపి చల్లాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. కానీ రైతులు బహుళజాతి కంపెనీలు విక్రయిస్తున్న మందులపై రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు.

అయిదు దశాబ్దాలనాటి హరిత విప్లవం దేశీయంగా రసాయన ఎరువుల వాడకాన్ని రానురాను ఎక్కువ చేసింది. ఏ రకం నేలలో ఏయే పైర్లకు ఎంత మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడాలన్న పరిజ్ఞానం రైతులకు లోపించడమే కాక, అది ఎవరికి వారు విచ్చలవిడి గా వినియోగించడం ఎక్కువైంది. దేశంలో ఏటా రకరకాల తెగుళ్లు, పీడలు సోకి రైతులు సుమారు రూ.45వేల కోట్ల



విలువైన పంటలు నష్టపోతున్నారని పార్లమెంటరీ స్థాయీసంఘం నిర్ధారించింది.దీనికి కారణం ఏమిటో స్పష్టీకరించింది.మోనోక్రోటో పాస్ అవశేషాలుకలిగిన ఆహారం సేవించి బీహార్‌లో 23 మంది విద్యార్థులు బలైపోయారు. ఎండోసల్ఫాన్ వినియోగంకేరళలో అనేక అనర్థాలకు కారణమైంది, వాటి విధ్వంసక సామర్థ్యానికి మచ్చుతునకలు. దేశీయకీటక నాశినులవాడకంలో45శాతం వాటా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,మహారాష్ట్ర, పంజాబ్‌లదే. నిబంధనల ప్రకారం వ్యవసాయాధికారి సిఫార్సుచేయనిదే ఎరువుల దుకాణదారు పురుగుల మందులు ఇవ్వకూడదు. జాతీయ పంటల పరిరక్షణ సంస్థ (ఫరీదాబాద్) సంచాలకులు జాబితాలో పేర్కొన్న మోతాదును మించిదేశంలో ఎక్కడైనా క్రిమిసంహారకాల వినియోగించడం నేరమే అవుతుంది. అయితే క్షేత్రస్థాయిలో ఆ నిబంధనలు,ఆంక్షలన్నిటిని తుంగలో తొక్కివేయడం నిత్యం పరిపాటి అవుతోంది. ఇష్టం వచ్చి నట్టు ఎడాపెడా రసాయన మందులను జల్లడం వ్యవసాయరంగం లో అలవాటైంది. తక్కువ మోతాదులో ఎక్కువ విషపూరిత అవశేషాలుండే పురుగుమందు రకాల కారణంగా పర్యావరణ, భూకాలుష్యం విస్తరిస్తోంది. దుకాణాదారులతో కుమ్మక్కయిన అధికారులు ఒక పంటకు ఆరేడుసార్లు మందుల పిచికారీకి రైతుల్ని ప్రేరేపిస్తున్న ఉదంతాలు ఎన్నో ఉంటున్నాయి. ఫలితంగా వివిధఆహార పదార్థాలు విషతుల్యమవుతున్నాయి. సంప్రదాయ పద్ధతుల్లో కీటకాల అణచివేత,పంటల మార్పిడి, సేంద్రియ సాగుకు ప్రోత్సాహం అందిస్తూ ప్రభుత్వాలు దిద్దుబాట పట్టడమే ఈ అనర్థాలకు విరుగుడు అవుతుంది. ప్రజారోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగిస్తున్న ఇలాంటి చర్యలను ఎంత మాత్రం ఉపేక్షించకూడదు. అనుపమ్ వర్మ కమిటీ సిఫార్సుల మేరకు 18 రకాల కీటక నాశినులపై ప్రభుత్వం నిషేధం విధించింది. మరో 48 మందులకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రజాప్రయోజనాల పరిరక్షణకు కట్టుబాటు చాటుతూ ఆప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు కేంద్రం విధిగా ఇంకొన్ని చర్యలూ చేపట్టాల్సి ఉంది. పైరుపచ్చని పంటకు ఆశించే చీడపీడల్ని అరికట్టి, విరివిగా దిగుబడులు పెంపొందిస్తాయన్న విశ్వాసంతో అధిక శాతం రైతాంగం వినియోగించే కీటక నాశినులపై ఐక్యరాజ్య సమితినిపుణల నివేదికలను పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఆ క్రిమి సంహారక మందులు ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని అధ్యయనం హెచ్చరించింది. అంతేకాదు ఏటా రెండు లక్షల మందిని ఆ విష రసాయనాలు కబళిస్తున్నట్లు అంచనా కట్టింది.

ఆహారోత్పత్తుల్లో కాలకూట విషానికిదీర్ఘకాలం గురైనవారిలో క్యాన్సర్లు,హార్మోన్లలో హెచ్చుతగ్గులు, వంధ్యత్వం దాపురిస్తాయనడం భీతావహ దుష్పరిణామాల్ని చాటుతోంది. రసాయన అవశేషాలు కలిగిన పళ్లు, కూరగాయలు, పప్పులు మొదలైనవి నీటిలో కడిగినంత మాత్రాన పరిశుభ్రంకావు, ఆహారధాన్యాల్లోకి చొచ్చుకుపోయిమానవ ఆరోగ్యాన్ని,పర్యావరణాన్ని, సామాజిక వ్యవస్థనే తారుమారు చేస్తాయి. ఈ వాస్తవాలను కప్పిపుచ్చి 2050 నాటికి 900 కోట్లకు చేరనున్న ప్రపంచ జనాభా ఆహారావసరాలు తీర్చడంలో క్రిమిసంహారక మందులు కీలకపాత్రపోషిస్తున్నాయన్న ప్రకటనలను ఐరాస నిపుణులు ఆక్షేపించారు. ఇవన్నీ అబద్ధాలుగా ఐరాస నిపుణుల నివేదిక కొట్టిపారేసింది. శరీరాన్ని ఆహారాన్ని విషపూరితం చేసి గర్భస్థ శిశువులపైనా వికృత దాడులకు తెగబడుతున్న క్రిమిసంహారక మందుల దారుణాలను అక్రమ మార్కెట్ వ్యవస్థలు వెలుగులోకి రానివ్వడం లేదని నివేదిక వెల్లడించింది. ❐

ఉద్దానం కిడ్నీ వ్యాధికి శాశ్వత పరిష్కారం

- రూ. 15 కోట్ల నిధులతో ప్రపంచస్థాయి పరిశోధన కేంద్రం ఏర్పాటు - అనాథలైన చిన్నారులకు ప్రత్యేక సంస్థ

- ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామన్న సిఎం చంద్రబాబు - ప్రభుత్వ చొరవకు పవన్ కల్యాణ్ సంతృప్తి



సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు ప్రక్కన జనసేన అధినేత పవన్ కల్యాణ్, మంత్రి కామినేని శ్రీనివాస్

విజయవాడ, జూలై 31, ప్రభాతవార్త: ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి ఎన్ని నిధులైనా ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఇప్పటికే పలు కార్యక్రమాలను చేపట్టిందని ఆయన తెలిపారు. రూ.15 కోట్ల నిధులతో శ్రీకాకులంలో ప్రపంచస్థాయి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి ఇప్పటికే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రజలకు రక్షిత శుద్ధ నీటిని అందించేందుకు అవసరమైన ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధన బృందంతో కలిసి తమ అధ్యయన నివేదికను సమర్పించి ప్రభుత్వానికి సిఫారసులు అందించేందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. హార్వర్డ్ నిపుణుల బృందం చేసిన సూచనలు, సిఫారసులను నిశితంగా విన్నారు. పవన్ కల్యాణ్ చేసిన పలు సూచనలకు అప్పటికప్పుడే స్పందించి అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాకుళంలో ఏర్పాటు చేయనున్న కిడ్నీ వ్యాధి పరిశోధనా సంస్థను భారతీయ వైద్య పరిశోధనా మండలితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు, ఇందుకు అయ్యే మొత్తం వ్యయంలో 50శాతం చొప్పున ఉభయులు భరిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఏడాదికి రూ.5కోట్ల వంతున మూడేళ్లలో రూ.15కోట్లను ఖర్చు చేయనున్నామని తెలిపారు. ఏటా రూ.5కోట్ల ఖర్చు కాగల ఈ పరిశోధన కేంద్రానికి మూడేళ్లకు గాను ఒకేసారి నిధులు అందించామని చెప్పారు. దీనికి అవసరమైన రీతిలో సహకరించి మొత్తం ప్రాజెక్టులో భాగస్వామ్యం తీసుకునేందుకు ముందుకురావాలని హార్వర్డ్ మెడికల్ స్కూల్ బృందానికి సూచించారు. ఉద్దానం కిడ్నీ సమస్య 30ఏళ్లుగా ఆ ప్రాంతాన్ని పీడిస్తూ వుంది. వ్యాధికి సరైన కారణాలు ఇంత వరకు కనుగొనలేకపోయారు. ఈ సమస్యకు ఒక పరిష్కారం కనుగొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కల్పించే అనేక చర్యలు మా ప్రభుత్వం తీసుకుంది. పవన్ కల్యాణ్ ఈ అంశంపై చొరవ తీసుకోవడం ముదావహం. హార్వార్డ్ వైద్య పరిశోధన బృందం ఇచ్చే విలువైన సూచనలు పరిగణలోకి తీసుకుని ఉభయులం సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధితో మరణించిన వారి పిల్లలు ఎంతో మంది అనాధలవుతున్నారని, అటువంటి చిన్నారులను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని పవన్ చేసిన సూచనకు ముఖ్యమంత్రి స్పందించి అనాథ బాలల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటున్న ప్రత్యేక సంస్థను ముందు ఉద్దానం నుంచే మొదలుపెడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చిన్నారుల పూర్తి బాగోగులను చూసుకుంటుందని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలోని 7మండలాల్లోని 231గ్రామాలలో కిడ్నీ వ్యాధి తీవ్రత ఉన్నట్టు వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య వివరించారు. ఇచ్చాపురం, కవిటి, కంచిలి, సోంపేట, పలాస, మందస, వి. కొత్తూరు మండలాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించి ముందస్తుగా వ్యాధి నివారణ చేపట్టడానికి 7మండాలాల్లో 15ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక వైద్యుడు, ఇద్దరు ల్యాబ్ టెక్నీసియన్లు, టెస్టింగ్ కిట్స్‌తో కూడిన ఈ బృందాలు 176 గ్రామాల్లోని 30ఏళ్ల పైబడిన అందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాయన్నారు. గత ఏప్రిల్ వరకు 1,01,593మందికి నిర్వహించిన వైద్య పరీక్షలలో 13,093మందికి వ్యాధి ఉన్నట్టు నిర్ధరణ జరిగిందని తెలిపారు. వీరిలో 7,032మంది పురుషులు, 6,003మంది మహిళలు ఉన్నారని చెప్పారు. మొత్తం జనాభాలో 13శాతం మందికి వ్యాధి ఉన్నట్టుగా నిర్ధారించినట్లు తెలిపారు. కిడ్నీ వ్యాధి చికిత్స నిమిత్తం ఉద్దానం ప్రాంతంలో 3ప్రత్యేక డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు చేశామని వివరించారు. మరో 14డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని అన్ని కమ్యూనిటీ, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో కిడ్నీ వ్యాధి నిపుణుల నియామకం చేస్తున్నామని పూనం మాలకొండయ్య తెలిపారు. దీని ద్వారా బాధితులు విశాఖ కేజీహెచ్‌కు వెళ్లవలసిన అవసరం లేకుండా ఎక్కడికక్కడే వైద్య నిర్ధరణ, చికిత్సలు జరుగుతాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిడ్నీ వ్యాధిపై సమగ్ర పరిశోధన నిర్వహిస్తున్నామని, వి కొత్తూరు మండలంలోని గునుపల్లి గ్రామంలో ఎయిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ సంజయ్ అగర్వాల్ ఆధ్వర్యంలోని నిపుణుల బృందం ఇప్పటికే అధ్యయనం జరిపిందని గుర్తు చేశారు. వీటిలో సిలికా, ప్రోటియం, గ్యాలియం శాతం ఎక్కువగా ఉండటం వ్యాధికి ఒక కారణంగా ప్రాథమికంగా గుర్తించినట్లు గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి జవహర్‌రెడ్డి చెప్పారు. సిలికా ప్రభావం ఉన్న గాలిని పీల్చడం మరో కారణమన్నారు. అధిక ఉష్ణ వాతావరణంలో పనిచేస్తూ సరిపడినంత నీరు తీసుకోకపోవడం, డీహైడ్రేషన్‌కు గురికావడం, పెయిన్ కిల్లర్స్ అధికంగా వాడటం వల్ల కిడ్నీ వ్యాధి ప్రభావం కనిపిస్తున్నట్టు నిపుణులు నిరాధరించారన్నారు. రూ.17.30కోట్ల వ్యయంతో ఉద్దానం ప్రజానీకానికి శుద్ధ జలాలు అందించే ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్ట చెప్పారు. ఈ ఆర్వో ప్లాంట్ల ద్వారా 147 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 5మండలాలలో ప్రజలకు రూ.10.69కోట్లు వ్యయంతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. పలాస, వి.కొత్తూరు, సోంపేట, కవిటి, కంచిలి మండలాల్లో తొలుత ప్రాజెక్టుల ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మిగిలిన 2మండలాల్లోని మరో 7చోట్ల 7 ఆర్వో ప్లాంట్ల నిర్మాణానికి ఆదేశాలిచ్చామని వివరించారు. ఈ సమావేశంలో మంత్రి కామినేని శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవిరాజుల, వైద్యశాఖ కమిషనర్ సుజాత శర్మ, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి, హార్వర్డ్ మెడికల్ స్కూల్ బృందంలో డాక్టర్ జోసెఫ్, టీసీ ఆశోక్, హరిప్రసాద్, ఆశోక్ యాదవ్, కృష్ణమూర్తి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్య పరిష్కారంకోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తా: పవన్

ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారం దొరికేంతవరకూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. మిగిలిన సమ్యలతో పోల్చితే ఈ సమస్యను మానవీయకోణంలో ఆలోచించి తక్షణం పరిష్కారాన్ని కనుగోనాల్సి వున్నదని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరంగా వున్నాయని చెప్పారు. ఉద్దానం ప్రాంత ప్రజలు తమకు 50శాతం వ్యాధి ముదిరిన తరువాత సమస్యను గుర్తిసు్తన్నారని, అలా కాకుండా ముందస్తుగా వ్యాధని పసిగట్టే విదానాలు, సాధనాలను ఏర్పర్చాల్సిన అవసరం ఉన్నదని పవన్ చెప్పారు. దీనికి అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని పవన్ చేసిన సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

ఉద్దావనం పరిసర ప్రాంతాలలో వివిధ రకాల వైద్యపరమైన కోర్సులను పూర్తిచేసిన 900మందిని ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కార కార్యక్రమలో భాగస్వాముల్ని చేసేలా అవకాశాలు కల్పించాలని పవన్ సూచించారు. కిడ్నీ బాధితులకు నెలవారీ రూ.2,500పెన్షన్ అందించడం మంచి పరిణామని పవన్ అభినందించారు. అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయలేని కారణంగా స్థానిక అవసరాలకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చి తగిన ఆదాయం మార్గాలు కల్పించాలని పవన్ ముఖ్యమంత్రికి సూచించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఇక సమీక్షలు అధికారులే నిర్వహించాలి



సోమవారం అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

- సమీక్ష సారాంశం వివరిస్తే వేగంగా నిర్ణయాలు

- పలు సూచనలు చేస్తూ మార్గదర్శకత్వం చేస్తా.

- పంథా మారితేనే పనులు వేగవంతం: సిఎం చంద్రబాబు

విజయవాడ, జూలై 31, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు పనులపై ఇక నుంచి అధికారులే సమీక్షలు నిర్వహించి, పురోగతిపై ప్రతివారం తనకు వివరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. సమీక్షలు మీరు నిర్వహిస్తే అవసరమయ్యే పరిష్కారాలను తాను సూచిస్తూ మార్గదర్శకత్వం చేస్తానని అన్నారు. ఫలితాలు సాధించేలా సమీక్షలు జరగాలనేది తన ఉద్దేశమని చెప్పారు. సమీక్ష సారాంశాన్ని వివరించడం ద్వారా తాను వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, సమయాన్ని ఆదా చేయడానికి దోహదపడుతుందని అన్నారు. పోలవరం సహా 28 ప్రాధాన్య ప్రాజెక్టుల నిర్మాణానికి తలెత్తే ఇబ్బందులను తొలగించి పనులు వేగంగా, సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సైతం అధికారులదేనని స్పష్టం చేశారు. పోలవరం ప్రాధాన్య ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షించారు. పోలవరం పనులు సాగుతున్న తీరును పర్చువల్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పరిశీలించారు. పోలవరం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి పర్చువల్ ఇన్‌స్పెక్షన్ చేయడం ఇది 35వ సారి. గడిచిన వారం స్పిల్ ఛానల్, లెఫ్ట్ ఫ్లాంక్‌కు సంబంధించి 3.15లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకం పనులు జరిగినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. 21,007క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్‌వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు, 2.20మీటర్ల వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పాటు మూడు రేడియల్ గేట్ల ఫ్యాబ్రికేషన్ పనులు పూర్తయ్యాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం మొత్తం 1,055లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం పనులు చేయాల్సి వుండగా ఇప్పటివరకు 739 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు పనులు పూర్తికావాల్సి వుందన్నారు. స్పిల్ వే స్టిల్లింగ బేసిన్ రెండింటికి కలిపి మొత్తం 16,04లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తయ్యాయి. మరో 14.21లక్షల క్యూబిక్ మీటర్ల పనులు మిగిలివున్నాయి. 685మీటర్ల మేర నిర్మించాల్సి వున్న డయాఫ్రమ్ వాల్ పనులు పూర్తికాగా, ఇంకా 130మీటర్ల వరకు నిర్మాణం చెపట్టాల్సి వుందన్నారు.

ఆగస్టు రెండో వారంలో విస్తారంగా వానలు

జూలై 21నుంచి 31వరకు రాష్ట్రంలో 15మిమీ వర్షపాతం నమోదైందని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. రుతుపవనాలు బలహీనపడి వారం రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఆగస్టు రెండోవారంలో రాష్ట్ర వా ్యప్తంగా మళ్లీ వానలు కురుస్తాయని చెప్పారు. అటు ఆల్‌మట్టి ప్రాజెక్టుకు నిరంతరాయంగా ఇన్‌ఫ్లో వుండటంతో 99శాతం నిండిందని, నారాయణపూర్ ప్రాజెక్టు 97శాతం నిండిందని, ఈ వారంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నీరు చేరుతుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. అనంతపురంలోని 17వర్షాభావ మండలాల్లో నీటి నిర్వహణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కర్నూలుకు తాగునీటి సరఫరా అంశపైనా చర్చించారు. తుంగభద్ర, సంకేశుల నుంచి తక్షణం నీటి సరఫరా చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

అనంతజిల్లాలో ఖరీఫ్ మొత్తం ఖాళీ

- 70 శాతం పైగా బీడు భూములే

- ప్రత్యామ్నాయ పంటల పైనే ఆశలు

అనంతపురం, జూలై 31, ప్రభాతవార్త ప్రతినిధి: రాయలసీమ జిల్లాల్లోనే అనంతపురం జిల్లా పరిస్థితి విచిత్రంగా, దయనీయంగా వుంది. ఎటుచూసినా బీడు భూములే దర్శనమిస్తున్నాయి. విత్తనం వేసే అదును కూడా దాటిపోయింది. వర్షం జాడే లేదు. తెలుగు రాష్ట్రాల్లో అనంతపురం జిల్లాలోనే వేరుశెనగ పంట రికార్డు స్థాయిలో వేస్తారు. జిల్లాలో సగటున 6 లక్షల ఎకరాల్లో ఖరీఫ్‌లో వేరుశెనగ సాగు చేయాల్సివుండగా ఇప్పటిదాక 1.3 లక్షల హెక్టార్లలో మాత్రమే వేరుశెనగ వేశారు. విత్తనమే వేయని రైతులు వర్షం కోసం ఎదురు చూస్తూ కాలం గడిపారు. శాస్త్రవేత్తల సూచనల ప్రకారం ఈనెల 31వ తేదితో ఆగడువు కూడా పూర్తిఅయ్యింది. ఇక వేరుశెనగ సాగు చేసే అవకాశాలు లేనట్టే. విత్తనం వేయని రైతుల పరిస్థితి ఇలా వుంటే జూన్ నెల్లో అరకొర వర్షాలకు వేరుశెనగ సాగు చేసిన రైతుల పరిస్థితిలో మరోలా వుంది. జూన్ నెలలో దాదాపు 60వేల ఎకరాల్లో వేరుశెనగ వేశారు. ఆపంట అంతా ఎండిపోయే దశలో వుంది. జిల్లాలోని 26 మండలాల్లో దాదాపు 4వేల ఎకరాల్లో వేరుశెనగ బెట్ట దశలో వుంది. జూన్ నెలలో 59.2 మిల్లీమీటర్ల వర్షం పడింది. జూలై నెలలో ఇప్పటిదాక 20 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే పడింది. దీంతో తీవ్ర వర్షాభావంతో పంటల పరిస్థితి దయనీయంగా మారాయి. ఈనేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ వేర్వేరుగా జిల్లాలో పెనుకొండ, చిలమత్తూరు, రాప్తాడు మండలాల్లో ఇటీవల పర్యటించారు. రెయిన్‌గన్ల ద్వారా ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నామని జోరుగా ప్రకటనలు ఇచ్చారు. జిల్లాలో భూగర్భజలం అడుగంటడంతో పండ్లతోటల రైతుల పరిస్థితి దయనీయంగా వుంది. రెండున్నర ఇంచుల నీరు వచ్చే బోర్లలో ఇక ఇంచు నీరు కూడా రావడం లేదు. ఈపరిస్థితిలో పండ్లతోటల రైతులు ఎండిపోతున్న వేరుశెనగ రైతులకు రెయిన్‌గన్ల ద్వారా ఎక్కడా అవకాశం లేదు. అయితే ప్రభుత్వం తరుఫున మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్భాటపు ప్రకటనలు చేసి రైతుల మధ్య అభాసుపాలవుతున్నారు. రెయిన్‌గన్ల ద్వారా నీళ్లిచ్చే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. ఈపరిస్థితిలో ప్రత్యామ్నయ పంటల పైన ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డిప్యూటీ కలెక్టర్ల బదలీ

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. అనంతపురం హెచ్‌ఎన్ఎస్ఎస్ యూనిట్-11లో భూసేకరణ విభాగంలో డిప్యూటీ కలెక్టరు హోదా కలిగి ప్రత్యేక డిప్యూటీ పనిచేస్తున్న ఎం.రామ్మోహన్‌ను రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారిగాను, కృష్ణా జిల్లా ఎస్సీ సర్వీస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ హోదా కలిగిన ఎన్‌వివి సత్యన్నారాయణను యేటిపాక రెవెన్యూ డివిజనల్ అధికారిగాను, వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ వి .సుబ్బారావును సెర్ప్ పరిపాలనా అధికారిగా, వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ బి.శారదను కృష్ణా జిల్లా కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగాను, వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ సి.సుధాకర్‌రెడ్డిని కర్నూలు సెక్టార్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగాను, వెయిటింగ్‌లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ జివి సత్యవాణిని విజయవాడలోని ఎపి ట్రాన్స్‌కోలో అడిషనల్ సెక్రటరీగాను బదలీ చేశారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ ఎపి ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి సంబంధించి సోమవారం వేర్వేరుగా ఉత్తర్వులను విడుదల చేసింది. రాష్ట్రంలోని అనంతపురం జిల్లా గుంతకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా వెంకటేశ్వర్లు, శివయ్యతోపాటు, మరో 17 మంది మెంబర్లుగా నామినేట్ చేసింది. ఇదే జిల్లా గూటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లుగా ప్రభాకర్, వెంకటనారాయణ, అలాగే కడప జిల్లా మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లుగా పెద్దరెడ్డియ్యగారి సుధాకర్‌రెడ్డి, సయ్యద్ గౌస్‌పీర్, జిల్లా కేంద్రం కడప వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లుగా శివారెడ్డి, మోహన్‌బాబు, తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లుగా ముత్యాల వీరభద్రరావు, ఆచంట రాజన్న, శ్రీకాకుళం జిల్లా రాజం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లుగా వెంకటరమణ, కన్నయ్యనాయుడుతోపాటు మరో 17 మంది సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేసింది.

హిందూస్థాన్ షిప్‌యార్డ్‌ను గట్టెక్కించాలి

రాజ్యసభలో ఎంపి సుబ్బరామిరెడ్డి



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త: హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్(హెచ్‌ఎస్ఎల్) ఆర్థిక పరిస్థితిని మెరుగపరిచేందుకు వీలుగా ఆర్థిక పునర్వ్యవస్థీకరణకు రూ. 757 కోట్లు అందించాలనే ప్రతిపాదనకు అనుమతి ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి కేంద్రాన్ని కోరారు. సోమవారం రాజ్యసభ జీరోఅవర్‌లో ఆర్థికంగా సతమతమవుతున్న హెచ్‌ఎస్ఎల్‌ను గట్టెక్కించే విషయమై లేవనెత్తారు. ఈ విషయంపై ప్రధాని జోక్యాన్ని కోరుతూ ఆయనకు లేఖ రాశారు. కష్టాల నుంచి షిప్‌యార్డ్ బయటపడేందుకు వీలుగా కావాల్సిన వర్క్‌ఆర్డర్లు దక్కేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్‌జైట్లీని కోరారు. కనీసం రూ. 5 వేల కోట్ల వర్క్ ఆర్డర్లు చేపట్టగల సామర్థ్యం ఉన్న హిందూస్థాన్ షిప్‌యార్డ్ ప్రస్తుతం మిగిలివున్న వర్క్‌ఆర్డర్ దాదాపు రూ. 500 కోట్లు మాత్రమే ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ నేవీకోసం రూ.350 కోట్ల విలువైన టగ్స్ వర్క్‌ఆర్డర్స్‌ను, 8 ఇన్‌షోర్ పెట్రోల్ వెస్సెల్స్, కెడెట్ ట్రైనింగ్‌షిప్స్ తయారీ బాధ్యతను హెచ్‌ఎస్ఎల్‌కు అప్పగించాలన్నారు. హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ దేశంలో ఐఎస్ఓ క్వాలిటీ అక్రిడియేషన్ అవార్డు పొందిన మొదటి సంస్థని టిఎస్సార్ వివరించారు. షిప్పింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రిత్వశాఖ పరిధిలో ఉండేదని, షిప్పింగ్ పరిశ్రమ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న పరిస్థితిలో ఈ ప్రభుత్వరంగ సంస్థ కూడా కావాల్సిన వర్క్ ఆర్డర్లకోసం ఇబ్బందిపడే పరిస్థితి నెలకొందన్నారు. నౌకల నిర్మాణం, మరమ్మతులు, హైటెక్నాలజీతో సబ్‌మెరియన్ రీఫిట్టింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ తదితర పనులు చేపట్టగల సామర్థ్యం ఉన్న ఈ సంస్థ పాలనాపరంగా రక్షణశాఖ నియంత్రణలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం కష్టాల్లోవున్న ఈ సంస్థకు సహాయాన్ని అందించి కార్మికులు రోడ్డునపడకుండా చర్యలు తీసుకోవాలని సుబ్బరామిరెడ్డి రాజ్యసభలో కోరారు.

శ్రీకొండమీద వెంకటరమణస్వామిని దర్శించుకున్న భన్వర్‌లాల్ దంపతులు



సోమవారం దేవరకొండపై వెంకటరమణ స్వామివారిని దర్శించుకున్న ఎన్నికల కమిషనరు భన్వర్‌లాల్ దంపతులు

బుక్కరాయ సముద్రం, జూలై 31, ప్రభాతవార్త: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యఎన్నికల అధికారి భన్వర్‌లాల్ సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రం సమీపంలోని దేవరకొండపై వెలిసిన శ్రీ కొండమీద వెంకటరమణస్వామిని కమిషనరుతోపాటు అయణ సతీమణి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి చరిత్రను అయణకు వివరించారు. అనంతరంనాయన మాట్లడుతూ ఇక్కడ వున్న శ్రీ కొండమీదవెంకటరమణ స్వామివారిని దర్శించుకోవాలని నాకు ఎప్పటినుంచో ఉన్న కోరిక. అది ఇప్పటికి నెరవేరింది, అయితే స్వామి ఉత్సవాలు గురించి పత్రికల్లో చదివాను. అప్పటినుండి స్వామివారిని చూడాలన్న కోరిక నాలో ఉండేదని అన్నారు. వాటితోపాటు గ్రామంలోని శ్రీకొండమీద వెంకటరమణ స్వామి రథాన్ని పరిశీలించారు. యువతీయువకులు అందరూ ఓటరు నమోదు చేసుకోవాలని ఆయన యువతకు సూచించారు. ఆయన వెంట జాయింట్ కలెక్టరు రమారమణి, అర్‌డిఓ మలోలు, తహాశీల్దార్ రామక్రిష్ణతోపాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని వీడనున్న ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి?

నంద్యాల, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలో నంద్యాల రాజకీయాలు ఆసక్తిని రేపుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి త్వరలో గుడ్‌బై చెప్పి ఈ నెల 3న జగన్ సమక్షంలో వైకాపాలో చేరేందుకు తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి శిల్పా చ క్రపాణిరెడ్డి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. సోమవారం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా చర్చించారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి టిడిపిని వీడి, వైకాపాలోకి చేరిన తరువాత టిడిపి కార్యక్రమాలకు ఎంఎల్‌సి శిల్పా చక్రపాణి రెడ్డి దూరంగా ఉంటున్నారు. నంద్యాలలో రెండు సార్లు జరిగిన ముఖ్యమంత్రి, నారా లోకేష్ పర్యటనలకు ఆయన దూరంగా ఉన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా చురుగ్గా పాల్గొనడం లేదు. శిల్పా మోహన్ రెడ్డి టిడిపిని వీడిన తరువాత ఆ ప్రభావం పూర్తిగా శిల్పా చక్రపాణిరెడ్డిపై పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న శిల్పా చక్రపాణి రెడ్డి తన అన్నను పార్టీని వీడకుండ ఆపలేక పోయారని సిఎం అప్పట్లో భావించారు. శిల్పా చక్రపాణిరెడ్డి కూడా ఎప్పుడో ఒక సారి పార్టీ వీడతారన్న ఉద్దేశం పార్టీ శ్రేణుల్లో ఉంది. ఉప ఎన్నికల్లో శిల్పా చక్రపాణిరెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ టిడిపి వీడడం లేదని ఎంపి సిఎం రమేష్ మీడియాతో తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా రాజకీయ పరిస్థితులు ఎలా మారతాయో వేచిచూడాలి.

నిరుద్యోగ సమస్యల సాధనకోసం డివైఎఫ్‌ఐ ఛలో కలెక్టరేట్

- జెసి హామీతో ఆందోళన విరమణ



సోమవారం నెల్లూరులో జెసి ఇంతియాజ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న డివైఎఫ్‌ఐ ప్రతినిధులు

నెల్లూరు కలెక్టరేట్, జూలై 31, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగం ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి రూ.2 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ ఐక్యవేదిక (డివైఎఫ్‌ఐ) జిల్లా కమిటీ సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించింది. వందలాది మంది నిరుద్యోగులు ప్లేకార్డులు చేతబట్టి ఈ మేరకు నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.సూర్యారావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.బాలసుబ్రమణ్యం, పి.కిరణ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కమలనాథన్ కమిషన్ లెక్కల మేరకు 1.42 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నెల్లూరు జిల్లా ఉపాధి కార్యాలయంలో నమోదు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 52,040గా పేర్కొన్న వారు వీరంతా వివిధ కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు ఫీజులు చెల్లిస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం జరుగుతోందన్నారు. ఉన్న ఖాళీలను భర్తీచేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కపెడుతున్నాయని ఆరోపించిన వారు ఇకనైనా రోజురోజుకీ పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశాఖలలో ఖాళీగావున్న 16.5 లక్షల పోస్టులను వెంటనే భర్తీచేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే నింపాలని, డిఎస్‌సి వెంటనే ఇవ్వాలని, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీచేయాలన్నారు. అదేవిధంగా టిటిడిలో 6500 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని, స్థానిక పరిశ్రమల ఉద్యోగాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్వంత సాఫ్ట్‌వేర్‌ల తయారీపై దృష్టిపెట్టి ఐటిలోపోతున్న ఉద్యోగాలను కాపాడాలని, ఉద్యోగం ఇచ్చేంతవరకు నిరుద్యోగులకు రూ. 2 వేల భృతి ఇవ్వాలన్నారు. ఈమేరకు నినాదాలు చేసిన డివైఎఫ్‌ఐ ప్రతినిధులు జెసి ఇంతియాజ్ వచ్చి నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోతామని హామీ ఇవ్వడంతో తమ ఆందోళన విరమించారు.

సిరిసిల్లలో బహిరంగసభ రద్దు

నేరెళ్ల-జిల్లెల్లకే మీరాకుమారి పర్యటన కుదింపు

అనుమతి ఇవ్వని కలెక్టర్, హైకోర్టులో కాంగ్రెస్ ప్రయత్నలోపం

మంథనిలో అరెస్టులు, మిగతాచోట్ల పోలీసుల ప్రేక్షకపాత్ర



సోమవారం సిరిసిల్లలో బాధితులకు సహాయం అందిస్తున్న లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా వ్యవహరించి అధికార టిఆర్ఎస్ పార్టీని ఇరకాటంలోకి నెట్టారు. సిరిసిల్ల బహిరంగసభ అనుమతి నిరాకరణ అంశం అనుకూలంగా మలుచుకుని నాటకీయ పరిణామాల మధ్య మీరాకుమారిని రప్పించి తమ ప్రయత్నాలను సఫలం చేసుకున్నారు. ముందుగా సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగసభ కోసం స్థానిక డిసిసి అధ్యక్షులు కటకం మృత్యుంజయం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా అనుమతి కోరారు. అయితే జూలై 29న లేఖ నం. సి5/1985/2017 ద్వారా పోలీసులు శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమవుతుందని భావించినందున అనుమతి నిరాకరిస్తున్నట్లు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అయితే మధ్యాహ్నం 12 గంటల లోపు హైకోర్టులో పిల్ దాఖలు చేసి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరాల్సి ఉండగా కలెక్టర్ నుండి సమాధాన పత్రం మధ్యాహ్నం 12-57 గంటలకు తమ చేతికి వచ్చిందని దీంతో హైకోర్టు బెంచికి తమ అభ్యర్థన వెళ్లలేకపోయిందని కాంగ్రెస్ ఆరోపించింది. డిఇవో స్తైతం సుముఖంగా లేరని పేర్కొన్నారు. కళాశాల తరగతులకు ఇబ్బందులు ఏర్పడనున్నట్లు పోలీసు శాఖ భావించింది. అయితే సిరిసిల్లలో మరో అనువైన స్థలం లేదు. జూనియర్ కళాశాల గ్రౌండ్ లోనే గతంలో ఇందిరాగాంధీ, వైఎస్ఆర్, ఎన్టఆర్, బిజెపి ఇతర నేతల సభలు జరిగాయి. పోలీసు అధికారులపైనే వ్యతిరేకంగా బహిరంగసభ ఏర్పాటుచేయడం అటు పోలీసుల నుండి విముఖత వ్యక్తం కాగా ప్రభుత్వం సైతం పోలీసుల వాదనకే తలొగ్గింది. బహిరంగ సభ అనుమతి పొందే అవకాశాలు సోమవారం ఉన్నప్పటికి ఇదే రోజు మీరాకుమారి పర్యటన ఉండడంతో కాంగ్రెస్ వర్గాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. హైకోర్టులో మధ్యాహ్నం వరకు ఈ ఫైల్‌ను ఎవరూ ముందుకు తీసుకువెళ్లకపోవడం గమనార్హం. బహిరంగసభను రద్దు చేసుకున్న కాంగ్రెస్ మరింత సానుభూతి పొందింది. దళితులు, బిసిలు, గిరిజనుల్లో నిప్పు రాజేసింది. ప్రభుత్వం తమకు అనుకూలసభ పెట్టనివ్వడంలేదనే వాదనలు బాహాటంగా వినిపించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మీరాకుమారిని రప్పించారు. అయితే షెడ్యూల్ ప్రకారం మీరాకుమారి హైదరాబాద్ ఆదివారం మధ్యాహ్నం చేరుకుని పార్క్ హయత్ హోటల్‌లో బసచేస్తారని ప్రకటించారు. కాని కొన్ని మార్పులు చేసి రాజధానిలో మకాం చేయాల్సి ఉండగా కరీంనగర్‌కు మార్చారు. పదిహేను నిమిషాల ముందు కరీంనగర్‌కు మీరాకుమారి చేరుకుంటున్న విషయాన్ని మీడియాకు సమాచారమందించారు. మైత్రి హోటల్‌లో బసచేసిన మీరాకుమారి సోమవారం మధ్యాహ్నం జిల్లా జైలుకు వెళ్లి బాధితులతో అరగంట పాటు సంఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి ఇందిరాభవన్‌కు చేరుకుని కార్యకర్తలను కలుసుకున్నారు. భోజనవిరామం తర్వాత కాంగ్రెస్ ప్రముఖ నేతలను ముందుగా పంపించారు. నేరెళ్లకు చేరుకున్న నేతలు పోలీసుల నుండి ఎలాంటి ప్రతిఘటన ఎదుర్కోలేదు. బైపాస్‌తో పాటు రెండుమూడు చోట్ల పోలీస్ పికెటింగ్ ఉన్నప్పటికి పోలీసులు కాంగ్రెస్ వాహనశ్రేణిని అడ్డుకోలేదు. సోమవారం ఉదయం 11 గంటలకు సిఎం కార్యాలయం నుండి పోలీసులకు సమాచరం అందిందని కాంగ్రెస్ ఈ రోజు కార్యక్రమం విషయంలో తొందరపడవద్దని సూచనలు అందినట్లు గుసగుసలు వినిపించాయి. నేరెళ్ల జిల్లెల్ల గ్రామాలకు వెళ్లి అక్కడ గ్రామపంచాయితి ఆవరణలో బాధితులను కలిసి పూర్వాపరాలు తెలుసుకున్నారు. అయితే అక్కడినుండి సిరిసిల్లకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తారని కాంగ్రెస్ ప్రకటించినప్పటికి చివరినిమషంలో ఆ కార్యాక్రమాన్ని రద్దుచేసుకున్నారు. సిరిసిల్ల పట్టణానికి రాకుండానే రాజధానికి వెళ్లిన మీరాకుమారి అక్కడినుండి ఢిల్లీకి పయనమయ్యారు. మంథనిలో ముందుస్తు అరెస్టులు చేసిన పోలీసులు ఉమ్మడిజిల్లాలో మరెక్కడకూడా కాంగ్రెస్ శ్రేణులకు అడ్డుతగలలేదు. పోలీసుల కేవలం ప్రేక్షకపాత్ర వహించారు.



సోమవారం హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న జూడాలు

జూనియర్ డాక్టర్ల ఆందోళన

ఉస్మానియాలో స్తంభించిన వైద్యసేవలు

అఫ్జల్‌గంజ్, జూలై 31, ప్రభాతవార్త: వైద్యులపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం ఉస్మానియా ప్రభుత్వఆసుపత్రిలో వైద్యుల సంఘం ఆద్వర్యంలో జూనియర్ వైద్యులు తీవ్ర ఆందోళన చేపట్టారు. ఆదివారం రాత్రి ఓ మహిళ రోగి మృతి చెందిన సంఘటనలో కోపోద్రికులైన ఆమె బంధువులు నలుగురు వైద్యులపై దాడి చేసి గాయపర్చారు. ఈసంఘటనను నిరసిస్తూ వైద్యుల సంఘం ఆద్వర్యంలో తీవ్ర ఆందోళన చేపట్టారు. ఉదయంనుంచే ఓపి, ఐపి సేవలను బహిష్కరించారు. అనంతరం మెడికోలందరూ ముందుగా సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన నిర్వహించారు. అనంతరం సీనియర్ వైద్యుల ఆద్వర్యంలో సూపరింటెండెంట్ చాంబర్‌లో చర్చలు జరిపారు. ఈచర్చలు విఫలం కావడంతో ఆందోళనను మరింత ఉధృత్తం చేశారు. ఈవిషయమై స్పందించిన ఎసిపి చక్రవర్తి, సిఐ జ్ఞానేందర్‌రెడ్డిలు ఆసుపత్రికి చేరుకున్నారు. సూపరిండెంటెంట్ డాక్టర్ జివిఎస్ మూర్తితో మాట్లాడి వైద్యులతో చర్చించలో పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈవిషయంలో పోలీసులు సమాధానానికి సంతృప్తి చెందని వైద్యులు మరోసారి ధర్నాకు దిగారు. అక్కడే ఉన్న ఎసిపి చక్రవర్తి జూనియర్ వైద్యులతో మాట్లాడి వైద్యులను శాంతింపచేశారు. ఇక నుంచి దాడులు జరుగకుండా చూస్తామని హామి ఇచ్చారు. దీనికి సంతృప్తి చెందని మెడికోలు తమ డిమాండ్స్‌ను పోలీసుల ముందు ఉంచారు. వాటన్నింటిని పరిష్కరిస్తామని ఎసిపి హామి ఇచ్చిన వినలేదు. ఇప్పుడు తమతో కలిసి నడువాలని సమస్యాత్మక స్థలాలను చూపిస్తామని 10 సమస్యాత్మకమైన స్థలాలను చూపించారు. రాత్రిపూట ప్రైవేట్ సెక్యూర్టీగార్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. దాడిచేసిన 15మందిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామన్నారు.

చేతకాకపోతే రాజీనామ చేయ్యి: ఆసుపత్రిని నడిపించే శక్తి సామర్థ్యాలు లేకపోతే తక్షణమే రాజీనామ చేసి విధులనుంచి తప్పుకోవాలని వైద్యులు రాంసింగ్ సూపరిండెంటెంట్ డాక్టర్ మూర్తిపై అగ్రహం వ్యక్తంచేశారు. వైద్యులపై దాడులు జరుగుతుంటే తమరు ఎం చర్యలు చేపట్టారో చెప్పాలన్నారు. ఆసుపత్రిస్థలం కబ్జాలు చేస్తే చర్యలు లేవు. వైద్యులపై దాడులు జరిగితే చర్యలు లేవు అన్నారు. ఆసుపత్రి శిథిలావ్యవస్థకు చేరి కూలిపోతుంటే చర్యలు చేపట్టకుండా ఆసుపత్రి విభాగాలను ఇతరు ప్రాంతాలకు తరలించారన్నారు. మరో వైద్యులు లేచి తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మిగతా వైద్యులు కల్పించుకుని శాంతింపచేశారు. సూపరింటెండెంట్ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వైద్యులు ముక్తకంఠంతో అన్నారు.

ఐఎస్‌డబ్ల్యూ ఐజి ఎంకె సింగ్ పదవీ విరమణ

- ఘనంగా సత్కరించిన డిజిపి, ఇతర ఉన్నతాధికారులు
- ఓఎస్‌డిగా రెండేళ్లు పొడిగిస్తూ సర్కారు ఉత్తర్వులు



ఐఎస్‌డబ్ల్యూ ఐజి ఎం.కె సింగ్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను సత్కరిస్తున్న డిజిపి అనురాగ్ శర్మ. చిత్రంలో నిఘా విభాగం చీఫ్ నవీన్ చంద్. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి మల్లారెడ్డి

హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త: ఉమ్మడి ఎపితో పాటు తెలంగాణ పోలీసు విభాగంలో సుదీర్ఘ కాలంగా సేవలందించిన మురుగేష్ కుమార్ సింగ్ (ఎంకె సింగ్) సోమవారం పదవీ విరమణ చేశారు. నిఘా విభాగంలోని ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యు) ఐజిగా విధు లు నిర్వహిస్తున్న ఎం.కె సింగ్‌కు పదవీ విరమణ సందర్భంగా ఘనమైన వీడ్కోలు లభించింది. డిజిపి కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిజిపి అనురాగ్ శర్మతో పాటు ఆయన బ్యాచ్‌మెట్లు అయి న నిఘా విభాగం చీఫ్ నవీన్ చంద్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి మల్లారెడ్డి తదితరులు ఎంకె సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. 1987లో ఉమ్మడి ఎపిలో డిఎస్‌పిగా చేరిన ఆయన అంచలంచలుగా అనేక పదవులను అలంకరించారు. 1997 ఐపిఎస్ బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన ఆయన కృష్ణా, అనంతపురం జిల్లాలకు ఎస్‌పిగానూ, తిరుమల తిరుపతి విజిలెన్స్ విభాగం ఎస్‌పిగానూ, సిటీ ట్రాఫిక్ డిసిపిగానూ. ఉమ్మడి ఎపి పోలీసు అకాడమిలో అదనపు డైరక్టర్‌గానూ పని చేశారు. కాగా ఎం.కె సింగ్ పోలీసు శాఖకు అందించిన సేవలకు గుర్తింపుగా ఆయన సర్వీసును ఎక్స్ కేడర్ కింద రెండేళ్ల పాటు పొడిగిస్తూ సర్కా రు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పని చేస్తున్న విభాగం లోనే ఆయన సేవలు అందిస్తారు. కాగా రెండేళ్ల సర్వీసు పొడిగింపు లభించిన సందర్భంగా ఎం.కె.సింగ్‌ను డిజిపి అభినందించారు.

ఎల్‌బస్ శిఖరాన్ని అధిరోహించిన గురుకుల విద్యార్థులకు మంత్రి జగదీశ్‌రెడ్డి



ఎల్‌బ్రస్ పర్వతాన్ని అధిరోహించిన గురుకుల విద్యార్థులను సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

న్యూఢిల్లీ: జులై 31, ప్రభాతవార్త: యూరోప్‌లోని అత్యంత ఎత్తైన ఎల్‌బ్రస్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన తెలంగాణ గురుకుల విద్యార్థులను ఎస్సి అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్ రెడ్డి సన్మానించారు. గురుకుల విద్యార్థులు పూర్ణ, విద్యలు జులై 27న శిఃరాన్ని అధిరోహించిన విషయం తెలిసిందే. సోమవారం మంత్రి వారికి షుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు ఇది గర్వకారణమని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. అల్‌బ్రస్ పర్వత శిఃరంపై తెలంగాణ చెండాను రెపరెపలాడించారని కొనియాడారు. వారికి త్వరలోనే అవార్డలను ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, క్రీడల అధికారి జె.రామలక్ష్మణ్, చీఫ్ కోచ్ శేఖర్ బాబు, పిడీలు, పెట్స్ లను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల సంస్థ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ టూరిజం కార్యదర్శితో జమైకా సెనేట్ ఉపాధ్యక్షుడి భేటీ

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: తెలంగాణ టూరిజం శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంతో జమైకా సెనేట్ డిప్యూటీ ప్రసిడెంట్ ఐబైన్ హిల్ భేటీ అయ్యారు. తెలంగాణ-జమైకాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై సుదీర్ఘంగా చర్చించారు. సోమవారం సచివాలయంలో జమైకా సెనేట్ ఉపాధ్యక్షుడు ఐబైన్ హిల్‌తో సమావేశమైన సందర్భంగా ఆయనకు వెంకటేశం బతుకమ్మ పండుగ విశేషాలపై వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా నిర్వహించే బతుకమ్మ పండుగ విశేషాలను, దాని విశిష్టతను బుర్రా వెంకటేశం ఆయనకు వివరించారు. ఈ పండుగను స్వయంగా తిలకిస్తామని ఐబైన్ హిల్ వెల్లడించారు. తెలంగాణలోని వరంగల్ పట్టణ విశేషాలను, రామప్ప దేవాలయం, లక్నవరం ఐలాండ్ విశేషాలతో పాటు రాష్ట్రంలోని పలు చారిత్రక కట్టడాల వివరాలను వెంకటేశం వెల్లడించగా ఆయన అబ్బుర పడ్డారు. జమైకాతో పాటు కరేబియన్ ఐస్‌ల్యాండ్ నుంచి పెద్ద ఎత్తున భారతదేశంతో పాటు తెలంగాణ పర్యాటనకు వస్తున్నారని వెంకటేశం వివరించారు. తెలంగాణ-జమైకాల మధ్య సాంస్కృతిక, పర్యాటక రంగాలలో సంబంధాలు మరింత పెరుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రదేశాలు పర్యాటకులను కనువిందుచేయనున్నాయని ఈ సందర్భంగా జమైకా సెనేట్ డిప్యూటీ ప్రసిడెంట్ ఐబైన్ హీల్ అన్నారు. ఈ సమావేశంలో జమైకాలోని భారత హైకమిషనర్ సేవ్లానాయక్, డా.మూర్తి పాల్గొన్నారు.

రాష్ట్రంలో మరిన్ని మాతాశిశు వైద్యశాలలు

ఎయిమ్స్‌కు నిధుల సమీకరణకోసం ఢిల్లీకి

కెసిఆర్ కిట్లపైమంత్రి లక్ష్మారెడ్డి సమీక్ష

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: తెలంగాణలో అదనంగా మాతా శిశు వైద్యశాలలు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం ఉన్న వైద్యశాలలకు తోడు కొత్తగా ఐదు మాతా శిశు వైద్యశాలలను వైద్య, ఆరోగ్య శాఖ ఏర్పాటు చేయనుంది. ఈమేరకు సోమవారం సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి మాతా శిశు వైద్యశాలలు, కేసీఆర్ కిట్ల పథకంపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న వైద్యశాలలకు అదనంగా మరో ఐదు మాతా శిశు వైద్యశాలలను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు మేడ్చల్‌లో ఎంసిహెచ్ లేని కారణంగా కుషాయిగూడలో ఒక మాతా శిశు వైద్యశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్ నగరంలోని వివిధ వైద్యశాలల అభివృద్ధిపై నగర ఎమ్మెల్యేలతో ఆగస్టు 9న ఒక సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈనెల 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రంలో ఎయిమ్స్ ఏర్పాటుకోసం కేంద్ర నిధులను సమీకరించాలనీ, పెంపు కోసం ప్రయత్నించాలని నిర్ణయించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రితో పాటు వైద్య, ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్ తివారీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, డీఎంఈ రమేష్ రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసి ఎండి వేణుగోపాల్, కేసీఆర్ కిట్ల పథకం సీఈవో సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయం విస్తరణ అవకాశాలపై చర్చ

మంత్రి లక్ష్మారెడ్డి నగరంలోని అమీర్‌పేటలో ఉన్న తెలంగాణ యోగాధ్యయన పరిషత్ ప్రకృతి చికిత్సాలయాన్ని సందర్శించారు. మేల్, ఫిమేల్ వార్డులు యోగా విభాగం, ఫిజియోథెరపీ, మడ్ బాత్, మసాజ్ విభాగాలు, కాటేజీలను మంత్రి పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా కాటేజీల నిర్మాణ నమూనాలను పరిశీలించిన మంత్రి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు దేశీయ వైద్యాన్ని అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి చికిత్సాలయంలో గ్రీనరీని పెంపొందించాలనీ, మంచినీటి వసతిపై ఆరాతీసి తగిన ఏర్పాట్లు చేయాలని టీఎస్ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీర్ లక్ష్మణరెడ్డిని ఆదేశించారు. ఆసుపత్రిలో మరిన్ని సదుపాయాల మెరుగుకు అవసరమైన ప్రణాళికలు ఆమోదించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట ఆయుష్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, యోగాధ్యయన పరిషత్ బాధ్యులు, గాంధీ ప్రకృతి వైద్యశాల ప్రిన్సిపాల్ డా.నీరజ, సూపరింటెండెంట్ డా.మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం.. సమ్మె విరమించండి

హమాలీలకు పౌరసరఫరాల కమిషనర్ వినతి

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: హమాలీల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని వెంటనే సమ్మె విరమించాలని పౌరసరఫరాల కమిషనర్ సివి.ఆనంద్ హమాలీలకు విజ్ఞప్తి చేశారు. పౌరసరఫరాల మంత్రి ఈటల రాజేందర్‌తో చర్చించి వీలైనంత త్వరలో సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని హామినిచ్చారు. సమస్యలను పరిష్కరించాలని జులై 25 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న తెలంగాణ సివిల్ సప్లైస్ హమాలీ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులతో సోమవారం పౌరసరఫరాల భవన్‌లో కమిషనర్ చర్చలు జరిపారు. గతంలో ఇచ్చిన జిఒ ప్రకారం ఈ ఎస్ఐ చట్టాన్ని హమాలీలకు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని, స్వీపర్లు కనీస వేతనం అంశాన్ని పరిశీలిస్తామని హామినిచ్చారు. 50 సంవత్సరాలు నిండిన గీత, చేనేత, బీడీ కార్మికులకు ఇస్తున్నట్లుగా హమాలీలకు కూడా వృద్ధాప్య ఫింఛన్లు ఇవ్వాలని, తలొగించిన సెక్యూరిటీ గార్డులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా హమాలీ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె బాబుమియా కమిషనర్‌ను కోరారు. హమాలీల్లో క్రమశిక్షణ, పనితీరు మరింత మెరుగుపడాలని కమిషనర్ అభిప్రాయపడ్డారు.

చాలీచాలని కమిషన్‌తో బతుకలేకపోతున్నాం: డీలర్లు

నామమాత్రపు కమిషన్‌తో జీవనాన్ని కొనసాగించలేకపోతున్నామని, ప్రభుత్వం మమ్మల్ని అన్నివిధాల ఆదుకోవాలని పలువురు రేషన్ డీలర్లు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం మీద గౌరవం, మంత్రి ఈటల రాజేందర్, కమిషనర్ సివి.ఆనంద్‌లపై నమ్మకంతో సమ్మెను విరమిస్తున్నామని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు తెలిపారు. ఆర్టీసీ, అంగన్‌వాడి, ఆశావర్కర్లు, హోంగార్డులు, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు ఇలా ప్రతి వర్గానికి తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేసిందని తమకు కూడా న్యాయం చేస్తారనే నమ్మకంతో సమ్మెను విరమిస్తున్నామని ఆయన అనానరు. రమేష్ బాబు నాయకత్వంలోని రేషన్ డీలర్ల బృందం సోమవారం కమిషనర్ సివి ఆనంద్‌తో సమావేశమయ్యింది. సోమవారం నాటికి దాదాపు 13 వేల మంది డీలర్లు డీడీలు కట్టారని, ఇ సేవలో సర్వర్ డౌన్ ఉండడంతో డీడీలు కట్టడానికి మరో రెండు రోజులు గడువు ఇవ్వాలని ఆయన కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి ఈటల రాజేందర్, కమిషనర్ సివి ఆనంద్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'జాతీయ బిసి కమీషన్ బిల్లుకు అన్నిపార్టీలు మద్దతు పలకాలి'

హైదరాబాద్,జూలై 31 ప్రభాతవార్త: జాతీయ బిసి కమీషన్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాలని, దేశంలోని 32పార్టీలకు బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. అనంతరం ఆయన బహిరంగలేఖ విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జాతీయ బిసి కమీషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని, అందులో భాగంగానే గత పార్లమెంటు సమావేశాల్లో లోక్‌సభలో బిల్లుపెట్టి ఆమోదించారని, కానీ రాజ్యసభలో కొన్ని అభ్యంతరాలు తెలపడం కారణంగా ఆగిపోయిం దని, ప్రసుత్త పార్లమెంటు సమావేశాల్లో రాజ్య సభలో బిల్లు పెడుతుందన్న అన్ని రాజకీయ పక్షాలు బేషరతుగా మద్దతు ప్రకటించి, సహాకరించాలని ఆయా పార్టీల అదినేతలకు విజ్ఞప్తి చేశారు.

'ఎస్‌విబిసి నుంచి నరసింహారావును తొలగించాలి'

హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 31, ప్రభాతవార్త: ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును అవమానించే రీతిలో వ్యవహరించిన శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎసివిబిసి) సిఇవో ఎవి నరసింహారావును తక్షణమే పదవి నుంచి తొలగించాలని శ్రీ వైష్ణవి బ్రాహ్మణ సమాజ సేవా సమితి డిమాండ్ చేసింది. ప్రపంచ స్థాయిలో తెలుగు వారందరూ గౌరవించే అధ్యాత్మిక, ధార్మిక ప్రవచనకర్త కోటేశ్వరరావు తిరుమల శ్రీవారిపై భక్తితో ఎస్‌విబిసి అభివృద్ధి కోసం నయాపైసా ఆశించకుండా ఉచితంగా తన సమయాన్ని, ఊపిరిని వేచ్చించి భారతీయ ధార్మిక ప్రవచనాలు చేస్తున్నారని, అయితే 25 లక్షల రూపాయలు విలువగల చాగంటి ప్రవచనాల డివిడిలను ఎస్‌విబిసి కార్యాలయంలో నరసింహారావు ఒక మూల గదిలో పారేసి హిందూ ధర్మ సనాతన ప్రచారానికి నష్టం చేస్తున్నారని సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.వేణుగోపాలాచార్యులు, ప్రొ. కెవికె రాఘవ ఆరోపించారు. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడతూ డివిడిలను విక్రయించడానికి టిటిడి ముందుకు వచ్చినా నరసింహారావు కుదరదని చెప్పడం, కమీషన్ డబ్బులు అడగటం న్యాయమా? అని ప్రశ్నించారు. డివిడిలను విక్రయించే ఉద్యోగులను ఆయన తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారని, ఇది హిందూ సనాతన ధర్మానికి వ్యతిరేకమన్నారు. ఈ నెల 7వ తేదీన ఎస్‌విబిసి వార్షికోత్సవం పేరుతో నరసింహారావు హిందూ సనాతన ధర్మానికి టిటిడిని నియమనిబంధనలకు వ్యతిరేకంగా తరతరాల తిరుమల సంస్కృతిని కాలరాసే విధంగా, గతంలో ఎన్నడు లేని విధంగా నరసింహారావు తన చాంబర్‌లోని దీపాలను అర్పివేసి కేక్ కట్ చేసి వెస్టన్ కల్చర్‌ను ప్రోత్సహించి ఉద్యోగులచేతా ఆచరింపజేశారని, ఇది హిందూ సంస్కృతియేనా అని వారు ప్రశ్నించారు. ఎస్‌విబిసి నరసింహారావు సొంత చానల్ కాదని కోట్లాది మంది భక్తులు శ్రీవారి హుండికి ఇచ్చిన కానుకలు ద్వారా వస్తున్న నిధులతో నడుపుతున్న చానల్ ఎస్‌విబిసి హిందూవుల పవిత్రమైన ఏకైక చానల్ అని వారు స్పష్టం చేశారు. నరసింహారావుపై తక్షణమే విచారణ జరిపి ఆయన్నీ పదవీ నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే శ్రీవారి హుండి ఆదాయం ప్రతిరోజు నాలుగున్నర కోట్ల రూపాయలు వస్తున్నదని, కాని రెండున్నర కోట్ల రూపాయలు మాత్రమే లెక్కలు చూపిస్తున్నారని, తిరుమలలో శ్రీవారి ధ్వజస్థంబంను అందరూ మొక్కుకునేలా అవశకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. టిటిడిలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, రాజకీయ జోక్యాన్ని నివారించడానికి త్వరలో ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నామని వారన్నారు.



నరసింహారావుకు కేక్ తినిపిస్తున్న ఎస్‌విబిసి ఉద్యోగి (ఫైల్)

ప్రత్యామ్నాయ అడవుల పెంపకంకోసం 2709 ఎకరాల భూసేకణ

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రత్యామ్నాయ అడవుల పెంపకంకోసం 2709 ఎకరాల భూములను సేకరించాలని మంత్రులు టి.హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అడవులకోసం భూములను యుద్ధప్రాతిపదికన సేకరించాలన్నారు. ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణతోపాటు ప్రత్యామ్నాయ అడవుల పెంపకంకోసం సేకరించాల్సిన భూముల గురించి సచివాలయంలో మంత్రులు సోమవారం సమీక్షించారు. మొత్తం 2709 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి హరీష్‌రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియకోసం ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని సీతారామతో పాటు రోళ్లవాగు, పాలెంవాగు మీడియం ప్రాజెక్టులు ఇంకా ఎలిమినేటి మాధవరెడ్డి, దేవాదుల, కల్వకుర్తి, డిండి తదితర ప్రాజెక్టులు ఇంకా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణకు అటవీ అనుమతుల సమస్యలపై మంత్రులు సమీక్షించారు. ఈ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి హరీష్‌రావు కోరారు. సమావేశంలో ఇరిగేషన్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎస్‌కె.జోషి, ఈఎన్‌సీ మురళీధర్‌రావు, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఝూ అదనపు పీసీసీఎఫ్ శోభ, వివిధ ప్రాజెక్టుల సిఇలు పాల్గొన్నారు.

అమ్మపాలు అమృతం

తల్లిపాల వారోత్సవాలు

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వతేది నుండి 7వతేది వరకు తల్లిపాల వారోత్సవాల జరుగుతాయి. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి మరొక్కసారి తెలుసుకుందాం.

తల్లిపాలు శిశువుకు అమృతంలాంటివి. శిశువు పుట్టిన గంటలోపే తల్లి రొమ్ము అందించి పసుపుపచ్చ రంగులో ఉండే మొట్టమొదటిసారిగా వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా పట్టాలి. ఎందుకంటే అందులో శిశువుకు కావలసిన ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్-సి సమృద్ధిగా ఉంటాయి. వ్యాధుల నుండి రక్షించే యాంటీబాడీలు ఉంటాయి. సున్నిత మైన బిడ్డపేగుల నుండి విసర్జకాలను తొలగించడానికి, అలర్జీలు రాకుండా నిరోధించడానికి ముర్రుపాలు తోడ్పడతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ముర్రుపాలలో శిశువుకు కావలసిన అన్ని పోషకవిలువలు బిడ్డ శరీరానికి అందుతాయి. తల్లిపాలు బిడ్డకు మొదట వ్యాధినిరోధక టీకాగా పనిచేస్తుంది. ఇవి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సహజసిద్ధమైన అత్యుత్తమమైన పౌష్టికాహారం. వీటిని తాగే పిల్లలు పెరగడమే కాకుండా ఎక్కువ కాలం జీవిస్తారు. ఈ పాలు బిడ్డకు సులువుగా జీర్ణమయి మలవిసర్జన సులభంగా జరుగుతుంది. అంతేకాదు తల్లిపాలు శిశువులకు దృష్టిలోపం రాకుండా నివారించడానికి దోహదపడతాయి. ఇవి శిశువునకు కావలసిన ఉష్ణోగ్రతలో ఉండడమే కాకుండా అన్ని పోషకపదార్థాలు పూర్తి మోతాదులో ఉంటాయి. బిడ్డ కోరుకున్న ప్రతిసారి పగలైనా, రాత్రయినా తల్లిపాలు పట్టాలి. బిడ్డ ఎంతసేపు పాలు తాగుతుంటే అంతసేపు తాగిస్తుండాలి. తల్లిపాలు తాగే పిల్లలు ఆకస్మిక మరణానికి గురయ్యే అవకాశం తక్కువని కొన్ని పరిశోధనల్లో వెల్లడైంది. తల్లిపాల వలన పోషకాహార లోపాలు తగ్గి 13శాతం శిశుమరణాలు రేటు తగ్గాయని నిపుణులు పేర్కొన్నారు. శిశువులు అనారోగ్యంతో బాధపడుతున్నా తల్లిపాలు పట్టాలి.

మండు వేసవిలోనైనా శిశువుకు ఎలాంటి నీరు పెట్టనవసరం లేదు. ఎందుకంటే తల్లిపాలలో 90శాతం నీరు ఉంటుంది. తల్లిపాలు తాగే శిశువులకు తల్లిపాల నుండి తగినంత నీరు లభిస్తుంది. శస్త్రచికిత్స ద్వారా పుట్టిన పిల్లలకు కూడా వెంటనే తల్లిపాలు పరిశుభ్రమైన గిన్నెలో పిండి చెంచాతో లేదా ఉగ్గుగిన్నెతో పట్టించాలి. శిశువుకు తల్లిపాలు ఇచ్చేటప్పుడు సరైన రీతిలో కూర్చుని ఇవ్వాలి. ఉద్యోగినులైతే శిశువుకి కనీసం నాలుగు గంటల కొకసారి పాలివ్వాలి. బిడ్డల్ని వదలి కూలి పనికి వెళ్లే తల్లులు తమ పాలను ఒక పరిశుభ్రమైన గ్లాసులో పిండి సురక్షిత ప్రాంతంలో ఉంచి 8గంటలలోగా ఆ పాలను శిశువులకు చెంచాతోగానీ లేదా ఉగ్గుగిన్నెతో కాని పట్టవచ్చును.





తల్లి బిడ్డకు పాలివ్వడం వలన మొదటి 6నెలలలోపు అండం విడుదల కానందున గర్భం దాల్చే అవకాశం లేదు. తల్లికి సహజ కుటుంబనియం త్రణ పద్ధతిగా ఉపయోగపడుతుంది. ఈ పద్ధతినే లాక్టేషనల్‌ఎమోనోరియా లేదా లామ్ అని అంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా లేకుండా ఎలాంటి మందులు వాడకూడదు. ఒక తల్లి మరో తల్లి బిడ్డలకు అత్యవసరమైన సమయాలలో పాలు పట్టించ వచ్చును. దీర్ఘకాలవ్యాధులు ఉన్న తల్లులు వైద్యుల సలహా మేరకు శిశువులకు పాలివ్వాలి. హెచ్‌ఐవి ఇన్‌ఫెక్షన్ ఉన్న తల్లులు పోతపాలు సుక్షితంగా ఇవ్వలేనప్పుడు కేవలం తమ పాలను 6నెలల వరకు శిశువులకు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరం. ఎట్టిపరిస్థితిలోనూ కలగలుపు ఫీడింగ్ ఇవ్వకూడదు. ఏదో ఒకరకం పాలు మాత్రమే పట్టాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫార్సు ప్రకారం శిశువుల గరిష్ట పెరుగుదలను మానసికాభివృద్ధిని ఆరోగ్యాన్ని సాధించాలంటే వారికి మొదట 6నెలల పాటు కేవలం తల్లి పాలు మాత్రమే తాగించాలి. కేవలం తల్లిపాలను మాత్రమే తాగించడం శిశువు జీవితానికి శుభారంభం పలుకుతుంది. అవి వారిని చురుగ్గా చేసి మేథా ప్రతిభను పెంచుతుంది. ఆరు నెలల తర్వాత ఎదుగుతున్న శిశువు, పెరుగుతున్న అవసరాలు తీర్చడం కోసం శిశువులకు ఇష్టపూర్వకమైన ఇంట్లోనే లభ్యమయ్యే పౌష్టిక విలువలున్న ద్రవ, ఘన అనుబంధ ఆహారాన్ని ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాల పోషణను కొనసాగించాలి. అనుబంధ ఆహారాన్ని తయారు చేయడంలోనూ, తినిపించడంలోనూ పరిశుభ్రతను పాటించాలి. జాతీయ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అవసరమైన వ్యాధినిరోధక టీకాలు అన్నీ సకాలంలో వేయించాలి. చిన్న పిల్లలకు నిర్ణీత వ్యవధిలో టీకాలు ఇప్పించకపోతే ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చి మరణానికి దారితీసే ప్రమాదం ఉంది.

ఉభయులకూ లాభదాయకమే

తల్లిపాల వల్ల శిశువుకే కాదు తల్లికి కూడా అనేక లాభాలు ఉన్నాయి. ఉదాహరణకు రొమ్ము, గర్భసంచి, అండాశయ మొదలగు క్యాన్సర్లు తక్కువగా వస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎముకలు గుల్లబార కుండా దృఢంగా ఉండడానికి, ప్రసవ సమయంలో స్థిరత్వం కోల్పోయిన గర్భసంచి పూర్వస్థితికి వచ్చి అధిక రక్తస్రావం తగ్గడానికి, శివువును తల్లి పాలతోనే పెంచినట్లయితే హార్మోను ప్రభావంతో ఆరునెలల వరకు అండం విడుదల కానందువలన గర్భధారణ జరుగదు కాబట్టి తల్లికి ఇది తాత్కా లిక కుటుంబనియంత్రణగా ఉపయోగపడుతుందని వైద్యులు అంటున్నారు. తల్లిపాల సంస్కృతి ఒక సామాజిక బాధ్యత, తల్లి బిడ్డకు పాలుపట్టడం ఒక జీవశాస్త్ర ప్రక్రియ కాబట్టి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి తల్లిపాల సంస్కృతిని పెంపొందించుకోవాలి. **- పాకెర్ల బాబు దేవిడ్**



పడని పదార్థాలు

కొన్ని రకాల సౌందర్యసాధనాలు వాడినపుడు శరీరం దురదపుట్టడం, దద్దుర్లు రావటం, చికాకును కలిగించడం లాంటివి ఉంటాయి. వీటికి కారణం ఆయా ఉత్పత్తుల్లో మీ శరీరానికి పడనివేవో ఉండటమే. సౌందర్య ఉత్పత్తుల్లో వాడే కొన్ని రకాల మూలకాల వల్ల కూడా ఈ దురద, మంట రావచ్చు. అలాంటి కారణాలు కొన్నింటిపట్ల అవగాహన ఉంటే మంచిది-

- అల్యూమినియం ఆక్సైడు క్రిస్టళ్లు, వాల్‌నట్ పొట్టు, లేదా ప్యుమైస్ కలిగి, కొంత గట్టిగా ఉండే స్క్రబ్బులను వాడడం.
- ఆల్కహాలు, మెంథాల్ మూలకాలతో కూడిన టోనర్లు గల ఆస్ట్రింజెంట్ల వాడకం వల్ల.
- స్నానానికి బాగా చల్లని, లేదా బాగా వేడిగా ఉన్న నీటిని ఉపయోగించడం.
- అందానికి మెరుగులు దిద్దుకునే పద్ధతులు, ఉదా: చర్మరంధ్రాలు తెరుచుకుని మట్టి, దుమ్ము చేరకుండా చేయడానికి వాడే స్టీమింగ్‌లాంటి పద్ధతుల వల్ల కూడా శరీరం దురద, మంట పుడుతుంది.
- గాఢమైన వాసనలుగల ఎస్సెన్షియల్ నూనెలు, పాలీసినికల్ ఆల్కహాల్ లాంటి దురద పుట్టించే మూలకాలు కలిగిన ఫేషియల్ మాస్కులు వేసుకోవడం వల్ల.
- గాఢవాసనలు కలిగిన సబ్బులు, పరిమళాలు వెదజల్లే టోనర్లు శరీరాన్ని పొడిగా మారుస్తూనే దురదను, అలర్జీని కలిగిస్తాయి.
- దురద పుట్టించే కారకాలకు వ్యతిరేకంగా పనిచేసే కాంఫర్, మెంథాల్, పుదీనా, ఆల్కహాల్, ఫినాల్ లాంటి మూలకాలు ప్రతి సౌందర్య ఉత్పత్తులలోనూ ఉంటాయి. వీలైతే ఈ మూలకాలు ఉన్నాయో లేదో తెలుసుకున్న తరువాతే ఆయా ఉత్పత్తులను కొనడం మంచిది. ❒

దహీ కబాబ్

కావలసినవి: పలుచని బట్టలో వేసి నీళ్లు లేకుండా వేలాడదీసిన పెరుగు-కప్పు,
మైదాపిండి-పావుకప్పు, పచ్చిమిర్చి తురుము-ఒక టేబుల్‌స్పూన్
అల్లంతురుము-ఒక టేబుల్‌స్పూన్, జీలకర్రపొడి-ఒక టేబుల్‌స్పూన్
యాలకుల పొడి- పావు టేబుల్‌స్పూన్, కొత్తిమీర తురుము-ఒక టేబుల్‌స్పూన్
ఉల్లిముక్కలు-పావుకప్పు, ఉప్పు-సరిపడా, నూనె-వేయించడానికి సరిపడా

తయారుచేసే విధానం: ఉల్లిముక్కల్ని నూనెలో వేయించి ఉంచాలి. వేలాడదీసిన పెరుగులో మైదాపిండి, ఉప్పు వేయించిన ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి తురుము అన్నీ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని గుండ్రని బిళ్లల్లా చేసుకుని నూనెలో వేయించి తీస్తే దహీ కబాబ్ రెడీ. ❒



ఒకరికి ఒకరు కలిసుంటే...

ఆలుమగలు ఇద్దరూ ఒకేసారి కోపంతో ఉండకూడదు. తన కోపమే తన శత్రువు. తన శాంతమే తనకు రక్ష అన్నారు. ఒకరు కోపంగా ఉన్నప్పుడు మరొకరు మౌనం వహిస్తే పరిస్థితి అదుపులో ఉంటుంది. ఇద్దరూ ఒకేసారి కోపంతో అరుచుకుంటే ఇరుగుపొరుగుకి అలుసవుతారు. హాట్‌టాపిక్ అవుతారు. కోపం తెచ్చుకోవద్దని చెప్పడం సులువే. ఇది వినడానికి ఎంతో బాగుం టుంది. కానీ ఆచరణే కష్టం. ఎందుకంటే చికాకులకు ఏ స్వీట్‌హోమ్ అతీతం కాదు. కోపం అంటువ్యాధి వంటిది. మనిషి నుంచి మనిషికి సోకుతుంది. దుష్ప్రభావం కల్గిస్తుంది. అది గతం నుంచి వర్తమానానికి కూడా ప్రస్తావించగలదు. బాధను మరచిపోవచ్చు. కాని కాలాన్ని అదుపులో ఉంచడం కష్టమే. కోపానికి జవాబు కోపమే కావచ్చు. కాకపోతే మనస్తాపాలు చోటు చేసుకుం టాయి. ఇది అంతా మామూలే కావచ్చు. మరి కోపాలు ఎలా చల్లార తాయి...? పట్టరాని కోపంతో ఊగిపోతుంటే మరోపక్క ఎవరో అదేపనిగా నవ్వుతూ పలకరిస్తుంటే ఏం జరుగు తుంది? కోపం చల్లారవచ్చు లేదా తారాస్థాయికి చేరనూవచ్చు.

సరదాలు, సరసాలు...: ఒకపక్క ఇంట్లో వాతావరణం ఉద్రేకపూరితంగా ఉంటే మరోపక్క ఆలుమగలు అరుచుకోవడం అగ్నికి ఆజ్యంపోయడమే. ఇద్దర్లో ఎవరో ఒకరు కోపంగా లేకపోతే అరుచుకునే పరిస్థితి ఉండదు. సరసాలు, సరాగాలు నిండిన చోట రుసరుసలు, ఉక్రోషాలు మొదలవుతాయి. కంఠస్వరాలు తీవ్రమవుతాయి. అరుపులు పెరుగుతాయి. మాటలు ఈటెల్లా విసురుకుంటారు. ఎత్తిపొడుపులకు దిగుతారు. స్థిమితాన్ని కోల్పోతారు. ఇదంతా అవసరమా....? ఆలోచించండి. అరచి అనర్థం తెచ్చుకోవడం ఎందుకు? విమర్శించదలిస్తే ఆ పనిని ప్రేమపూర్వకంగా చేయాలి. భార్యాభర్తల మధ్య అలకలు, తగువులు, బుజ్జగింపులు ఇవన్నీ సహజం. మాటకు మాట అంటే జరిగేది వాగ్యుద్ధమే. ఏ తగవు అయినా భార్యాభర్తల బంధం ముందు చాలా చిన్నదే. చులకనగా మాట్లాడటం, విమర్శలు కన్నా పరస్పర గౌరవం ముఖ్యం. గతంలోని తప్పొ ప్పుల తవ్వకాలు వద్దు. చిన్నచిన్న తగాదాలు వైవాహిక జీవితంలో సహజంగా చోటుచేసు కునేవే. ఇవి శాశ్వతం కావు. ఇద్దరి మధ్య అనురాగం, ప్రేమానుబంధాలు శాశ్వతం. అవి నిత్యనూతనంగా సాగాలంటే ఇద్దరూ వారి వంతుగా ప్రయత్నం చేయాలి.

ఒకరినొకరు నిర్లక్ష్యం చేసుకునేకన్నా ప్రపంచ పోకడల్ని గమనించండి. యువ జంటలు ఎలా జీవితాన్ని గడుపుతున్నారో చూడండి. మల్టిపుల్ కెరీర్స్...వినోద విహారాల కాంక్ష. సాంస్కృతిక అభిరుచులు, భవిష్యత్ ప్రణాళికలు, పిల్లల చదువులు క్లాస్‌లో వాళ్ల ప్రతిభాకౌశలాలు ఆ దిశలో వాళ్ళను సన్నద్ధం చేయడం, ఎన్నో మల్టిపుల్ టాస్క్‌లు, వీటన్నింటినీ నిభాయించుకు వస్తున్న శ్రీమతిని మీరు అలక్ష్యం చేయగలరా? రెక్కలు ముక్కలు చేసుకుంటున్నానని మీరు, మీరే కాదు నేనూ సంపాదిస్తున్నాను. పైగా ఇంటెడు చాకిరీ చేస్తున్నానని' మీ శ్రీమతి ఇద్దరిలో ఏ ఒక్కరనుకున్నా మరొకరి పెదాలపైన మౌనం తప్పదు. కొద్దిపాటి శ్రద్ధ, జాగ్రత్త వహిస్తే మీది కలతలు లేని కాపురమే అవుతుంది. సంతోషం, ప్రేమ, పేరు ప్రఖ్యాతలు, ఆర్థిక ఉన్నతి సామాజిక ప్రతిపత్తి ఎన్నుకున్న రంగంలో వికాసం ఇవన్నీ సమకూరాలంటే ఎవరికైనా భాగస్వామి తోడ్పాటు అవసరం. కొంతమంది కెరీర్, బెటర్ ప్రాస్పెక్ట్ కోసం తరుచూ కంపెనీలు మారాలనో, విదేశాలకు వెళ్లాలనో భావిస్తుంటారు. ఈ విషయంలో జీవితభాగస్వామి ఆలోచనకు అవకాశం ఇవ్వాలి. ఈ విషయంలో ఆచితూచి నిదానంగా వ్యవహరించాలని ఆమె, కాదు...ఇప్పుడే పరిష్కారం వెతకాలని మీరు. మీకు నిద్రపట్టదు. ఆమెకు నిద్ర ముంచుకొస్తుంది. మీ కనురెప్పలు బరువు ఎక్కుతుంటాయి. వాదం పరిష్కారం కాకుండా నిద్రపోకూడదు. ఏకాభిప్రాయం కుదరని అంశాలు వాయిదావేయాలి. అంతేకాని రాత్రికి రాత్రే పరిష్కారాలు అన్వేషించకూడదు. జీవితానికి, కెరీర్‌కు సంబంధించిన విషయాలను ప్రశాంతంగా చర్చించుకోవాలి. వైవాహిక జీవితం అంటే ఒకేలా ఆలోచించడం కాదు. ఆలుమగలు ఇద్దరూ కలిసి ఆలోచించడం. ఆమెపై మీకెంత ప్రేముందో మీ చేతలలో, మీ మాటలలో తెలియాలి. కీచులాటలు, వాదులాటలు మీ బంధం ముందు ఎంతో చిన్నవని గ్రహించాలి. పొరపాటునో, గ్రహపాటునో ఏదో జరిగింది. ఇద్దరూ మాటామాటా అనుకున్నారు. ఆవేశం హద్దులు దాటింది. మాట ఈటె అయింది. అవతలివారి మనస్సు గాయమైంది. ఇద్దరి మధ్య నిశ్శబ్దపు తెరవాలింది. ❒



పెళ్లింట గోరింట

పెళ్లి అలంకరణలో ప్రధానమైనది చేతులనిండా పండిన గోరింటాకు. పాదాలకు పారాణితో పాటు మెరిసే పండు మిరపరంగులు, సాదాసీదా గోరింటాకు కాకుండా మెరుపులు, రంగుల రాళ్లతో కూడిన వెరైటీ డిజైన్లు, తాత్కాలికంగా అతికించు కునే డిజైన్ల పట్ల నేటితరం ఎంతో మక్కువ చూపుతోంది.

బ్యూటీపార్లర్లలో హెయిర్ స్టయిలింగ్, ఫేషి యల్స్, పెడిక్యూర్, మానిక్యూర్ మొదలుకుని అందమయిన గోరింటాకు డిజైన్లదాకా పెళ్లికూతురికి అలంకరణలు చేసి మండపానికి పంపుతున్నారు. బ్రౌన్, బ్లాక్‌మెహందీలు, క్రిస్టల్స్, సెక్విన్లు ఎవరు ఏది కోరితే వాటితో డిజైన్లు వేయించుకునే సౌలభ్యం ఉంది. డిజైన్లకు దీటుగా చక్కని ఆకృతిలో గల గోళ్లను, పెయింట్ చేసి మరీ అంటిస్తున్నారు. గోరింటాకు డిజైన్లను కేవలం అరచేతులు, పాదాలకు మాత్రమే వేయించుకుని వదిలేయడం లేదు. మెడముందు, వెనుక కూడా ఆకర్షణీయమైన డిజైన్లు వేయించుకుంటున్న ట్రెండ్ నేడు కొన్నిచోట్ల కొనసాగుతోంది. ఇక పెళ్ళికూతురి కళకు లోటేముంటుంది. ❒





చద్దన్నం మంచిదే

సూర్యోదయము తరువాత మొదటి జాములో (జాము అనగా 3గంటలు) భుజించకూడదు. ఎందుకనగా, మొదటి జాములో వెనుకటి ఆహారము వలన రసధాతువు ఉత్పత్తియవుతూ ఉంటుంది. పిల్లలకు మాత్రము చద్దియన్నపు అలవాటు(ఉదయం భోజనం) మంచిదే. పగలు రెండవ జాము దాటక మునుపే భుజించాలి. ఎందుకంటే రెండవ జాము దాటి భుజిస్తే, బలము క్షీణిస్తుంది. రసము, త్రిదోషములు, మలములు పక్వములైనప్పుడు ఆకలి పుడుతుంది. కాబట్టి యెప్పుడు ఆకలి కలుగునో అదియే అన్నకాలము. ❒

జ్ఞాని

ఆధ్యాత్మికం

జ్ఞాని అంటే శ్రేష్టుడని శ్రీకృష్ణ భగవానుడు గీతలో వివరించాడు. ఒక శ్లోకంలో ఇలా వివరించారు.

శ్లో॥ చతుర్విధాభజంతేమాం
జనాస్సుకృతినోర్జున
ఆర్తోజిజ్ఞాసురర్థార్థీ
జ్ఞానీచ భరతర్షభ" అంటూ

ఆర్తులు జిజ్ఞాసులు, అర్థార్థులు, జ్ఞానులు ఈ నాలుగు విధములైన పుణ్యాత్ములగు జనులు తననే భక్తితో భజించుచున్నారని తెలిపారు. ఈ నలుగురిలో జ్ఞానులు శ్రేష్టులని వచించారు. జ్ఞానము కలిగినవారు జ్ఞానులు. మనకు తెలియనిది తెలుసుకొనడమే జ్ఞానము. తెలిసిన విషయమును సాధన చేసి అందులోని విశిష్టతను తెలియడమే విజ్ఞానము. పరమాత్మ తెలిపిన జ్ఞాని ఏవిధంగా శ్రేష్ఠుడనే విషయంలో, జ్ఞాని నిత్యము పరమాత్మతో గూడి, ఒక్క పరమాత్మ యందే భక్తి గలవాడు శ్రేష్టుడని అతడే ఉత్తముడని తెలిపాడు.

జ్ఞానికి రెండు విశిష్ట గుణములున్నాయని అవి నిత్యయుక్తము ఏకభక్తి. నిరంతరము దైవముతో సంబంధము కల్గియుండుట నిత్యయుక్తము. జ్ఞాని ఎల్లప్పుడు ఆత్మధ్యానపరుడై ఆత్మయందు స్థితి కల్గియుంటాడు. నిరంతరం జ్ఞానమునందుండుటచే అజ్ఞానము వారి దరిజేరదు. మాయను జయించిన వారై సర్వోత్కృష్టులై వెలుగుతుంటారు. జ్ఞానులు ధ్యానకాలమును, దైవ నిష్టా సమయమును పెంచుకొనుచూ పోయి, దైవరూప లక్ష్యమును చేరుకొనాలి. అట్టివారే నిత్యయుక్తులగు జ్ఞానులు. జ్ఞానికే తక్కిన భక్తులందరిలోను భగవానుడు ప్రథమస్థానమునిచ్చినాడు.

జ్ఞానికి ఏకభక్తి అంటే రెండు మూడు భక్తులుండవనీ, ఒకేవిధమైన భక్తి ఉంటుందని అర్థము. అందుకే ఒక శ్లోకంలో **ఏకభక్తిర్విశిష్యతే** అన్నారు. ఒక్క పరమాత్మయందే భక్తి. లోకంలో కొందరికి ధనమందు, కొందరికి కీర్తియందు మరికొందరికి భార్యాబిడ్డల యందు, ఇంకొందరికి అధికారమందు, విషయభోగములందు భక్తి ఉంటుంది. కాని జ్ఞానియైన వానికి ఒక్క భగవంతుని యందే భక్తి నిండి యుంటుంది. ఏ ఇతరములందు భక్తియుండదు. ఏకభక్తి లేకపోతే మనస్సు చంచలంగా ఉంటుంది. ఏకాగ్రత, నిష్టలేనిదై ఉంటుంది. ధ్యాననిష్టలో చంచలత్వం పనికిరాదు. ఒక దైవ వస్తువు నందు ఆత్మయందు దృష్టి ఏకాగ్రంగా నిలిచి ఉంటుంది. ఇదియే జ్ఞానికి గల ఏకభక్తి. దైవమందు అమితమైన ప్రేమ ఉంటుంది. జ్ఞాని దృష్టిలో దృశ్యవస్తువులన్నియు నశించును గాన వాటిపై ప్రేమను పొందలేడు. శాశ్వత పరమాత్మయందే ప్రీతితో నుండును. భక్తుడు భగవంతుని ప్రేమించినచో భగవంతుడు కూడా భక్తుని ప్రేమిస్తాడు. ఈ స్థితిలో జీవికి జన్మసార్థకమగును. కావున భక్తికివి జ్ఞానమునకు భేదముండదు.

జ్ఞానికి భక్తియుండును. భక్తునకు జ్ఞానముండును గాన ఎక్కువ తక్కువ భావాలుండవు. అనుభవంలో ఈ సత్యములన్నియును బాగా తెలుస్తాయి. పరాకాష్ట యందు భక్తిజ్ఞానము, ధ్యానము అన్నీ ఒకటిగానే యుండును. మానవుల కర్తవ్యము ఏకభక్తిరూపమైన జ్ఞానమును పొందుట ద్వారా భగవంతునికి అతిప్రియు డగుటకు యత్నం చేయాలి.

జ్ఞాని అంతస్థు పెద్దది. జ్ఞాని చిత్తము బ్రహ్మము నందు లయమై బ్రహ్మాకారము గనే పరిణమించుచున్నది. పరమాత్మను సేవించిన ముగ్గురు భక్తులూ మంచివారే, కానీ వారు ద్వైత ప్రపంచమున తిరుగాడుచుందురు. జ్ఞాని అద్వైత వీధిలో విహరిస్తాడు ఆత్మపదవిని, దైవపదవిని సద్గతిగా భావించి లోకాన్ని అల్పంగా తలుస్తాడు. అదే జీవిత పరమావధి.

ద్వైతము నందు భగవంతుడు కొంచెం దూరంలో ఉంటాడు. విశిష్టాద్వైతములు ఇంక మా దగ్గరకు వచ్చి అద్వైతములో బాగా దగ్గర చేరిగానే భగవంతునిగా మారిపోతాడు. కావున జీవన్ముక్తులగు మహనీయులను సాక్షాత్ దైవముగ జనులారాధించుచుందురు. కర్త భక్తి ధ్యానములన్నియును చివరకు ఈ జ్ఞాన స్థితినే కలుగజేసి చివరకు ముక్తికి హేతువులై పెరుగును. కాననే భగవంతుడు జ్ఞానమునకు జ్ఞానికి ఇట్టి ఆధిక్యము నొసగి లోక సందేశం ఇచ్చినాడు. ఇలాంటి జ్ఞానులు లోకంలో అరుదనీ వర్ణించాడు. సర్వులూ జ్ఞానవంతులుగా విశాలదృష్టితో మారిపోవాలని సందేశం. సూక్తి, **వామదేవస్సర్వమితియని** భావించి జన్మలను సార్థకంచేసుకోవాలి. **- పి.వి. సీతారామమూర్తి**

వార్తా ఫలం

మేషం: వృత్తి యందు ధనవృద్ధి, రుణాలు తీరుస్తారు. సమిష్టిగా నూతన వ్యవహారాలను ప్రారంభిస్తారు. లిఖిత పూర్వక వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండండి.

వృషభం: విద్యాగోష్ఠి, వృత్తియందు సంతోష లాభాలను పొందుతారు. సకాలంలో స్పందించి సానుకూల ఫలితాలను సాధిస్తారు. అస్తవ్యస్తంగా నున్న చాలా వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త.

మిథునం: వినోదాలతో రోజంగా గడుపుతారు. ఆందోళనలకు కూడా అవకాశం ఉంది. వృధాకాలక్షేపాలు చేస్తారు. వాహనం మార్పు చేసే సూచనలు. విలువైన పత్రాలను అందుకుంటారు. ఆహారనియమాలను పాటిస్తారు.

కర్కాటకం: విశేష వస్తు లాభాలను పొందుతారు. ఆరోగ్యం, బంధుప్రీతి. గృహ మరమ్మత్తులు సాగిస్తారు. మాయ మాటలతో మిమ్మల్ని మోసపుచ్చేవారు మీ దగ్గరలోనే ఉంటారు. జాగ్రత్త వహించండి.

సింహం: సామాన్య ఫలాలను పొందుతారు. ప్రమోషన్స్, మర్యాదలు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నేడు అనుకూలం. వైద్యున్ని మార్పు చేస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

కన్య: బుద్ధి చాంచల్యం, ఉద్యోగులకు ప్రమోషన్స్‌కు అవకాశం. కొనుగోలు అమ్మకాలు లాభిస్తాయి. ముందు జాగ్రత్తలతో వ్యవహరిస్తారు. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. ఉన్నతమైన భావాలను కలిగి ఉంటారు.

తుల: వృత్తియందు సామాన్య ధనలాభాలను పొందుతారు. ధర్మమే ముఖ్యమని భావిస్తారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆత్మీయులను మందలిస్తారు. వాహన సంబంధమైన విషయములకు ప్రతికూలం.

వృశ్చికం: రుణాల బాధలకు అవకాశం. సామాజిక సంఘర్షణలకు అవకాశం. అపాత్రదానం చేస్తారు. దుష్ప్రచారాలను సమర్థవంతంగా త్రిప్పికొడతారు. సంతృప్తిని అలవరచుకుంటే జీవితం సుఖమయమవుతుంది.

ధనుస్సు: కార్యసాధన, సామాన్య ధనలాభాలను పొందుతారు. చిక్కుబడిన ధనం చేతికంది వస్తుంది. బంధువుల నుండి శుభవార్తలను అందుకుంటారు. వృత్తి ఉద్యోగాల పరంగా సానుకూలం.

మకరం: విందులు, వినోదాలతో ఆనందంగా గడుపుతారు. ఉద్యోగాభివృద్ధి. మీ అధికార పరిధిని దృష్టిలో ఉంచుకొని కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. ఓర్పు, సహనం కలిగి ఉండటం చెప్పదగినది.

కుంభం: రాజభయాలు, వృత్తియందు ధనవ్యయం చేస్తారు. వాస్తవాలను పరిశీలించి వాటి ప్రాతి పదికగా నిర్ణయాలను తీసుకుంటారు. కొంగ్రొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

మీనం: దేవాలయ తీర్థయాత్రలు చేస్తారు. శ్రమాధికం వలన ఒత్తిడిని కలిగి ఉంటారు. రుణసంబంధమైన విషయాల నుండి ఊపిరి పీల్చుకోగలుగుతారు. ప్రతిష్ట పెరుగుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



ఇతర భాషల్లోనూ కాలకేయ హవా!



మర్యాద రామన్న సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ప్రభాకర్, తర్వాత దూకుడు, గబ్బర్‌సింగ్, సీమ టపాకాయ్, దొంగాట, యమహా యమ, క్రిష్టం మందే జగద్గురుం, దూసుకెళ్తా, ఆవు పులి మధ్యలో ప్రభాస్ పెళ్లి, డీజే, పటేల్ సార్ వంటి చాలా సినిమాల్లో నటించినప్పటికీ, బాహుబలిలో కాలకేయగా కిలికిలి భాషలో మాట్లాడి ప్రపంచానికి ఒక కొత్త భాషను పరిచయంచేసి, తెలుగు ప్రేక్షకుల్లో మంచి స్థానం సంపాదించిన విషయం తెలిసిందే. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళ, కన్నడ భాషల్లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్న తరుణంలో తన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ.....ప్రభాకర్ మాట్లాడుతూ, నన్ను ప్రేక్షకులకు పరిచయం చేసిన రాజమౌళి గారికిఎప్పటికి రుణపడి ఉంటాను. సామాన్య ప్రజలలో ఒకడిగా ఉన్న నన్ను, ఈ రోజు నేను ఎక్కడికి వెళ్లినా, నన్ను గుర్తుపడుతున్నారంటే దానికి కారణం రాజమౌళి గారే. మొదట్లో మర్యాద రామన్నలో నాకు మంచి పాత్ర చ్చి ప్రోత్సహించిన రాజమౌళి గారు, ఆ తర్వాత బాహుబలిలో విలన్‌గా కిలికిలి భాషతో నన్ను నిరూపించుకునేందుకు మరో మంచి అవకాశం ఇచ్చారు. బాహుబలి తర్వాత నాకు చాలా మంచి అవకాశాలు వస్తున్నాయి. కేవలం ఇటు తెలుగు పరిశ్రమ నుంచే కాకుండా తమిళ పరిశ్రమ నుంచి కూడా నేను అవకాశాలు అందుకుంటున్నాను. ఈ సందర్భంగా నన్ను ఆదరించిన, ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.ప్రస్తుతం ప్రభుదేవా సినిమాలో మెయిన్ విలన్‌గా, డైరెక్టర్ ప్రభు సాల్మన్ సినిమాలోనూ, మలయాళంలో మమ్ముటి సార్ సినిమా, కన్నడలో సునీల్ దేశాయ్ దర్శకత్వంలో ఒక సినిమా మరియు తెలుగులో బాలకృష్ణగారి సినిమాలో నటిస్తున్నానని ప్రభాకర్ అలియాస్ కాళకేయ చెప్పారు.



శర్వానంద్ సరసన

ఫిదాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న హీరోయిన్ సాయిపల్లవి మరో ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోది. సుధీర్ వర్మ డైరెక్షన్‌లో తెరకెక్కనున్న న్యూప్రాజెక్ట్‌లో శర్వానంద్‌కు జోడీగా సాయిపల్లవిని తీసుకోవాలని భావిస్తోందట యూనిట్. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతం శర్వానంద్ మారుతి డైరెక్షన్‌లో మహానుభావుడు ఫిల్మ్ చేస్తున్నాడు. దీని తర్వాతే సుధీర్ వర్మ కాంబో మొదలుకానుంది.

ఆగస్టు 2న ఫస్ట్ సాంగ్

సూపర్‌స్టార్ మహేష్ హీరోగా ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి.ఆర్.సినిమా ఎల్‌ఎల్‌పి, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో ఎన్.వి.ప్రసాద్ నిర్మిస్తున్న డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్పైడర్. తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం రూపొందుతోంది. కాగా, ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ సాంగ్ బూమ్ బూమ్ ఆగస్టు 2న విడుదల చేస్తున్నారు. ఆగస్టు 9న సూపర్‌స్టార్ మహేష్ పుట్టిన రోజు సందర్భంగా స్పెషల్ టీజర్‌ను రిలీజ్ చేస్తారు. అని కార్యక్రమాలు పూర్తి చేసి దసరా కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.సూపర్‌స్టార్ మహేస్, రకుల్‌ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేరిస్ జయరాజ్, సినిమాటోగ్రఫీ: సంతోష్ శివన్ ఎఎస్‌సి, ఐఎస్‌సి, ఎడిటింగ్: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: రూపిన్ సుచక్, ఫైట్స్: పీటర్ హెయిన్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాత: ఎన్.వి.ప్రసాద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎ.ఆర్.మురుగదాస్.



ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షునిగా కిరణ్



జెమిని కిరణ్‌గా మీడియాకి సినీవర్గాలకి సుపరిచితుడైన పర్వతనేని కిరణ్‌గారు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిగారు ఆయన్ని పూల బొకేతో సత్కరించారు. పరిశ్రమ మంచి చెడులపై పూర్తి అవగాహన ఉన్న పి.కిరణ్ వంటి వ్యక్తి ఫిల్మ్ ఛాంబర్ పదవిలో ఉండడం పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడుతుందని చిరంజీవి ఆకాంక్షించారు.

కుమారి 21ఎఫ్ కాంబినేషన్ రిపీట్!

చిన్న చిత్రాల్లో సంచలన విజయం సాధించిన చిత్రం కుమారి 21 ఎఫ్. జీనియస్ దర్శకుడు సుకుమార్ నిర్మాతగా...సుకుమార్ రైటింగ్స బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రం అప్పట్లో హాట్‌టాఫిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక సుకుమార్ రైటింగ్స్ సంస్థ నుంచి రానున్న మరో



వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం దర్శఖుడు ఆగస్టు 4న విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ తరుణంలో సుకుమార్ రైటింగ్స్ సంస్థ మరో తాజా చిత్రానికి శ్రీకారం చుట్టబోతుంది. కుమారి 21 ఎఫ్ సెన్సేషనల్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కాబోతుంది. ఆ చిత్ర విజయంలో కీలకపాత్ర పోషించిన రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ తాజా చిత్రానికి సంగీతం అందించడం ఈ చిత్రంకు మొదటి ఆకర్సణ. కుమారి 21 ఎఫ్ విజయంతో తారాజువ్వలా దూసుకెళ్తున్న రాజ్‌తరున్ ఈ చిత్రాంలో కథానాయకుడు. కుమారి 21ఎఫ్ చిత్రంతో తన దర్శకత్వ ప్రతిభను నిరూపించుకున్న పల్నాటి సూర్యప్రతాఫ్ ఈ నూతన చిత్రానికి దర్శకుడు.

సినిమా బ్యాక్‌డ్రాప్‌లో సాగే అందమైన ప్రేమకథ ఇది. ఓ దర్శకుడికి, ఫ్యాషన్‌డిజైనర్ మధ్య మొదలైన ప్రేమ చివరకు ఏ మజిలీకి చేరుకుందనేది చిత్ర ఇతివృత్తం అని అన్నారు అశోక్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం దర్శకుడు చేసుకున్నారు. సుకుమార్ రైటింగ్స్ పతా కంపై బీఎన్‌సిఎస్‌పి విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తిలతో కలిసి సుకుమార్ నిర్మిస్తున్నారు. హరిప్రసాద్ జక్కా దర్శకుడు. ఈ నెల 4న ఈ చిరతం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో అశోక మీడియాతో ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..

ఆ సలహా జీవితాన్ని మలుపు తిప్పింది



ఆయన సలహా హీరోను చేసింది....

ప్రముఖ దర్శకుడు సుకుమార్, హరిప్రసాద్ జక్కా మంచి మిత్రులు. హరిప్రసాద్ స్ఠిం చేసిన కథ నచ్చడంతో ఆయన్నే ఈ సినిమాకు దర్శకత్వం వహించమని సుకుమార్ సలహా ఇచ్చారు. ఆ సలహా నా జీవితాన్ని మలుపుతిప్పింది. ఈ సినిమాతో నన్ను హీరోను చేయాలని హరిప్రసాద్ అనగానే సుకుమార్ షాకయ్యారు. దర్శకుడిని ఫాలో అయ్యాను..అలా తొలిరోజు నుంచి సినిమా పూర్తి భారమంతా ఆయనపై పెట్టిను. ఆయన్నే ఫాలో అయ్యాను.

వారిద్దరి నిర్ణయంపైనే:

దర్శకుడు సుకుమార్‌తో పాటు హరిప్రసాద్ నిర్ణయంపైనే నా భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అవకాశాలు వస్తే నటించడానికి సిద్ధమే. దాంతో పాటు ఎప్పటికైనా ఓ సినిమాకు దర్శకత్వం వహిస్తాను.కథలో భాగంగానేకథలో కావాలని లివ్‌లాక్‌లను ప్రత్యేకంగా పెట్టలేదు. ఓ సన్నివేశంలో కథానాయకుడు తాను తీస్తున్న ముద్దు సన్నివేశం సరిగా రాకపోవడంతో దానిని ఎలా చేయాలో చూపించడం కోసం తన ప్రియురాలినే ముద్దుపెటుకున్నట్లుగా చూపించాం. కథలో భాగంగానే కొన్ని క్షణాలు ఆ సన్నివేశం ఉంటుంది.వారివల్లే ప్రేక్షకులకు చేరువైంది నటుడిగా నాకు ఈ సినిమా మంచి గుర్తింపును తెచ్చిపెడుతుందనే నమ్మకముంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్, అగ్రనటులు ప్రచార కార్య క్రమంల్లో పాలుపంచుకోవడం మా సినిమాకు ఉపకరించింది. మేము నమ్ముకున్న కథను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి వారు తోడ్పడ్డారు. సాయి కార్తీక్ చక్కటి భాణీలనిచ్చారు.

బాబాయి సంతోషంగా ఉన్నారు

బాబాయి సుకుమార్ ఈ సినిమా చూసి హ్యాపీగా ఫీలయ్యారు. బాగా నటించానని మెచ్చుకున్నారు. వాయిస్ బాగుందని ఆయన కాంప్లిమెంట్ ఇవ్వడం ఆనందంగా ఉంది. నటుడినవుతున్నానని తెలియగానే నిజజీవితంలో నువ్వు ఎలా ఉంటావో తెరపై కూడా అలాగే నటించు అని సలహా ఇచ్చారు. హీరోల్లో చిరంజీవి అంటే ఇష్టం. దర్శకుల్లో సుకుమార్ తర్వాత రాజమౌళి సినిమాలు నచ్చుతాయి.ప్రేమిత్ డ్యాన్సలు ఆకట్టుకుంటాయి.వన్ నేనొక్కడినే సమయంలో ప్రేమిత్ మాస్టర్‌తో చక్కటిసాన్నిహిత్యం ఏర్పడింది. తన సొంత సినిమాలా భావించి నాతో మంచి స్టెప్పులు వేయించారు.

అరంగేట్రంకు మరో చెల్లెలు!

హీరోయిన్‌గా కృతిసనోన్ పెద్దప్రూవ్ చేసుకోలేక పోయినా కూడ.. మధ్యనే వచ్చిన 'రాబ్తా' సినిమాతో ఒక గ్లామరస్ స్టార్లెట్‌గా పేరు తెచ్చు కుంది.. అందు కే వరుసగా అమ్మడి చేతిలో పెద్ద సినిమాలు చాలానే పడుతున్నాయి.. ఇపుడు ఈమె చెల్లెలు నూపుర్ సనోన్ కూడ సినిమా అరంగేట్రం చేయటానికి రెడీ అవుతోంది.. అప్పట్లో అడిగితే మా చెల్లికి ఇంట్రెస్ట్ లేదని చెప్పింది కానీ.. ఇపుడు మాత్రం ఈచిట్టి చెల్లెలు జిమ్ లో ఫిట్నెస్ బాడీని తయారు చేసుకుని. హాట్ హాట్ ఫొటోషూట్లు కూడ చేయించు కుంటోంది.. మరి హీోయిన్ అవుదామని ఇంట్రెస్ట్ లేకపోయినపుడు ఈ ఫ్యాషన్ ఫొటోషూట్లు ఎందుకమ్మా అని అంటున్నారు సినీ జనాలు..అందండీ సంగతి..

5న సప్తగిరి చిత్రం ప్రారంభం



హాస్యనటుడిగా ప్రేక్షకును ఎంతగానో అలరించిన సప్తగిరి ఆ తర్వాత హీరోగా మారి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ చిత్రం ద్వారా విజయదుంధుబి మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంచికథలను ఎంపిక చేసుకుని ముందుకు సాగుతున్న ఆయన తాజాగా నట్టీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మించే చిత్రంలో హీరోగా నటించబోతు న్నారు. దీనికి స్వర్ణ సుబ్బారావు దర్శకత్వం వహించనున్నారు. చంద్రనాథ్ సమర్పణలో నట్టికుమార్ కుమార్తె నట్టి కరుణ, కుమారుడు నట్టి క్రాంతి నిర్మాతలుగా మారి తొలిసారిగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఆగస్టు 5న హైదరాబాద్‌లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం ప్రారంభమవుతుందని దీనికి సంబంధించిన మిగతా వివరాలను ప్రారంభోత్సవం రోజున తెలియజేస్తామని తెలిపారు.

రిలీజ్‌కు తారామణి సిద్ధం



అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం తారామణి. రామ్ దర్శకుడు. ఈ చిత్రాన్ని డి.వి.సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై డి.వి.వెంకటేష్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను జరుపుకుంటుంది. ఈ సందర్భంగా....డి.వి.సినీ క్రియేషన్స్ అధినేత డి.వెంకటేష్ మాట్లాడుతూ ట్రయాంగులర్ లవ్‌స్టోరీ. సినిమాలో ఎమోషనల్ కంటెంట్‌తో పాటు అన్ని ఎలిమెంట్స్ సమపాళ్లలో ఉంటాయి. ప్రతి సన్నివేశం మనసును హత్తుకునేలా ఉంటుంది. ప్రస్తుతం సమాజంలో స్త్రీల ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో సినిమా సాగుతుంది. ప్రస్తుతం యువత టెక్నాలజీ మాయలో పడి ఎలా ప్రవర్తిస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనవు తున్నారు. ఫలితంగా వారెలాంటి పరిస్థితులను ఎదుర్కొంటు న్నారనే అంశాలు కూడా సినిమాలో ఉంటాయి. యువతను మెప్పించే అంశాలన్నీ ఈ సినిమాలో ఉంటాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటుంది. తమిళంలో ఈ సినిమా ట్రైలర్‌ను యూనివర్సల్ హీో కమల్‌హాసన్, పాటలను సూపర్‌స్టార్ రజనీకాంత్ విడుదల చేశారు. ట్రైలర్, పాటలకు ఆడియెన్స్ నుంచి ట్రెమండస్ రెస్పాన్స వచ్చింది. ఆగస్టు నెలలో సినిమాను ప్రేక్షకులకు ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తునాం. మా బ్యానర్‌కు చాలా మంచి పేరు తెచ్చే చిత్ర మవుతుంది .

సమీక్షలో 25బేసిస్ పాయింట్లు తగ్గింపు!

ఆర్‌బిఐ పరపతి సమీక్షపై ఆర్థికవేత్తల అంచనా



ముంబయి,జూలై 31: నిత్యావసర వస్తువుల ధరల్లో 60శాతం వరకూ తగ్గుదల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టేందుకు కారణం అయింది. దీనివల్ల వచ్చేఆర్‌బిఐ ద్రవ్యవిధాన పరపతి సమీక్షలో సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను తగ్గించింది. రిటైల్‌ద్రవ్యోల్బణం జూన్‌నెలలో 1.54శాతానికి తగ్గింది. 2012 తర్వాత ఇదే అత్యంత తగ్గుదలగా నిపుణులు చెపుతున్నారు. ఆహార ఉత్పత్తులధరల్లో గణనీయంగా తగ్గుదల కనిపించింది. 2.1శాతం తగ్గాయి. గతఏడాది జూలైలో ఈధరలు 8.35శాతానికిపెరిగాయి. అదే ఈఏడాది భారీగాతగ్గాయి. ఆహార ఉత్పత్తులధరల్లో ఆర్‌బిఐ తన మేజర్ పాలసీ రేట్‌ను 25బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని అంచనా. జనవరి, మార్చి త్రైమాసికంలో భారత్ ఆర్థికవృద్ధి 6.1 శాతంగా ఉన్నప్పటినుంచి ప్రభుత్వం ఆర్థికవృద్ధికి వడ్డీరేట్లను తగ్గించాలని ఒత్తిడితెస్తోంది. ఎస్‌బిఐ ముఖ్య ఆర్థికవేత్త సౌమ్యకాంతిఘోష్ మాట్లాడుతూ ఆహారద్రవ్యోల్బణం మరింతగా దిగివచ్చేఅవకాశం ఉన్నందున ఆర్‌బిఐ 25బేసిస్ పాయింట్లు వడ్డీరేట్లను తగ్గిస్తుందని అంచనా వేసారు. ద్రవ్యోల్బణ ముఖచిత్రం కారణంగానే వడ్డీరేట్లను భారీగా తగ్గించే అవకాశంఉందని అంచనా.కొన్నేళ్లుగా భారత్ ఆహార ఉత్పత్తుల ధరల్లో రెండంకెల పెరుగుదల నమోదు చేసింది. దీనివల్ల ఎంపిసి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాల్సి వచ్చింది. ఆర్థికశాఖ ప్రధాన ఆర్థికసలహాదారు అరవింద్ సుబ్రమ్మణియన్ మాట్లాడుతూ ఇటీవలికాలంలోద్రవ్యోల్బణం తగ్గుతున్నందున ప్రభుత్వ కార్యాచరణ పెంచేందుకు వడ్డీరేట్లు తగ్గాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. రికార్డుస్థాయి ఉత్పత్తి ఉన్నప్పటికీ చౌకస్థాయిలో దిగమతులకు అనుతించడం వల్ల దేశీయంగా దెబ్బతింటున్నట్లు కొందరు నిపుణులు చెపుతున్నారు. మార్కెట్లకు డిమాండ్‌కు మించిన సరఫరా కావడంతో ఆహారఉత్పత్తుల ధరలు భారీగా తగ్గాయని వెల్లడించారు. బార్‌క్లేస్‌సగటు ద్రవ్యోల్బణం 2009-2014వరకూ 11శాతంగా ఉందని, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత నరేంద్రమోడీ ఎన్‌డిఎ ప్రభుత్వం ఐదుశాతం ద్రవ్యోల్బణంతో ఎంతో మెరుగ్గాఉందని అంచనా వేస్తున్నారు. ఆహారద్రవ్యోల్బణం పెరిగితే ఉల్లిధరలు పెరుగుతాయని అంచనా. కీలకద్రవ్యోల్బణం నాలుగుశాతం లక్ష్యానికి దిగివస్తేనే వడ్డీరేట్లమార్పులు ఉంటాయని అంచనా. ఎంపిసి కమిటీసమావేశానికి ముందుగానే ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్‌పటేల్ ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని కలిసి చర్చలు జరిపారు. మరికొందరు నిపుణులైతే ఆర్‌బిఐ వేచిచూసే ధోరణి అవలంభిస్తుందని అంచనా వేస్తున్నారు. అసోచామ్ వంటి పారిశ్రామిక సంఘాలైతే 25 బేసిస్ పాయింట్ల వడ్డీరేట్లను తగ్గించాల్సిందేనని సూచించాయి. ద్రవ్యోల్బణం ఐదేళ్ల కనిష్టస్థాయికి చేరినందున వడ్డీరేట్ల తగ్గింపు అనివార్యమని వెల్లడించారు. టోకుధరల సూచి కూడా 0.9శాతం తగ్గింది. 2.17శాతం నుంచి గణనీయంగా తగ్గిందని అసోచామ్ వివరించింది.పారిశ్రామిక ఉత్పత్తిరంగం కొంతమేర క్షీణించినందున వడ్డీరేట్లు తగ్గిస్తే కొంతమేర ఉత్పత్తిరంగం కుదుటపడుతుందని, వడ్డీరేట్ల తగ్గింపునకు ఇదే మంచి తరుణమని అసోచామ్ సూచించింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
మారుతి సుజుకి	7745.10	1.62
ఇన్ఫోసిస్	1011.30	1.35
టెక్‌మహీంద్ర	385.25	1.35
టాటాస్టీల్	567.55	2.89
ఎల్‌అండ్‌టి	1192.10	2.85
కోరమండల్	448.70	2.68
డిఎల్‌ఎఫ్	193.40	0.99
బాటాఇండియా	587.50	2.15
ఐసిఐసిఐబ్యాంకు	301.95	2.01
టైటాన్	543.20	1.97
భెల్	144.80	0.84

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

ఐడియా	92.50	-3.19
డాక్టర్‌రెడ్డీస్	2385.50	-3.11
కోల్‌ఇండియా	249.15	-0.99
క్రిసిల్	1860.00	-0.93
ఐటిసి	285.15	-2.09
జెఅండ్‌కెబ్యాంకు	84.65	-0.70
గ్లాస్కో	2396.00	-1.46
నెస్లేఇండియా	6734.00	-0.66
అరబిందోఫార్మా	719.40	-0.64
జెకెటైర్స్	161.60	-0.74
ఎంఎంటిసి	61.10	-0.89

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	65
డ్రెస్డ్	(Dressed)	79
విత్ స్కిన్	(with skin)	111
స్కిన్‌లెస్	(Skinless)	130

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (1 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	310	Hyderabad
(రిటైల్ ధర రూ.3.70		(Retail Price Rs.3.70)
విజయవాడ	308	Vijayawada
గోదావరి	308	Godavari
విశాఖపట్నం	318	Visakha
వరంగల్	312	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	360	Mumbai
న్యూఢిల్లీ	297	New Delhi
కోల్‌కతా	345	Kolkata
బెంగళూరు	360	Bangalore
నమక్కల్	360	Namakkal

బులియన్ ధరలు

	31 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29170	29170
22 క్యారెట్లు (10గ్రా)99.5	27290	27290
వెండి .999 (కేజి)	41252	40658
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29160	29150
22 క్యారెట్లు (10గ్రా)99.5	27280	27270
వెండి .999 (కేజి)	41239	40644
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29180	29180
22 క్యారెట్లు	27300	27300
వెండి బార్ (కేజి)	41266	40678
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29210	29220
22 క్యారెట్లు (10గ్రా)	27330	27340
వెండి (కేజి)	41258	40686
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29180	29180
22 క్యారెట్లు (10గ్రా)99.5	27300	27300
వెండి .999 (కేజి)	41252	40658
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29180	29180
22 క్యారెట్లు	27300	27300
వెండి బార్ (కేజి)	40658	40658

ఒక్కనెలలోనే 50% పెరిగిన ఏడుస్టాక్స్

ముంబయి,జూలై 31: బాంబేస్టాక్ ఎక్ఛేంజిలో స్మాల్‌క్యాప్ సూచి నుంచి ఏడు కంపెనీలస్టాక్స్ ఒక్క జులైనెలలోనే 50శాతానికిపైగా పెరిగాయి. పార్శ్వనాథ్ డెవలపర్స్, మెక్‌లీ భారత్, ఆక్ష ఆప్టిక్ ఫైబర్, హెచ్‌ఎఫ్‌సిఎల్, జెబికెపవర్ వంటివి జూలైలో 50శాతంవరకూ పెరిగాయి. బిఎస్‌ఇ స్మాల్‌క్యాప్ సూచీలోనే భారీగా పెరిగాయని అంచనా. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ స్మాల్‌క్యాప్ సూచి 16,103 పాయింట్లకు పెరిగింది. ఒక్కజూలై నెలలోనే 4.5 శాతం పెరిగింది. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ కూడా 4.7శాతం పెరిగింది. బెంచ్‌మార్క్ ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 4.9శాతం పెరిగింది. గత ఏడాది మార్చి నెల నుంచి 10.2శాతం పెరిగి రికార్డు నెలవారీలాభాలను నమోదుచేసింది. స్మాల్‌క్యాప్‌సూచీలు 48స్టాక్స్ 25శాతానికిపైబడి మారాయి. టిన్‌ప్లేట్ కంపెనీ, స్టెరిలైట్ టెక్నాలజీస్, సరేగామా ఇండియా, తిరుమలాయ్ కెమికల్స్, రికో ఆటో ఇండస్ట్రీస్, జూబిలియంట్ ఫుడ్‌వర్క్స్ వంటివి 40నుంచి49శాతంపెరిగాయి. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 2262కోట్లు దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 3018 కోట్లు పెట్టుబడులు పెట్టారు. మొత్తంగా చూస్తే 5680కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు స్పష్టం అవుతున్నది. జివికె పవర్ ఇన్‌ఫ్రా 52వారాల గరిష్టస్థాయికి చేరి 1.23గా నిలిచింది. బిఎస్‌ఇ ఇంట్రాడే ట్రేడ్‌లో 51శాతంపెరిగిందని అంచనా. జూలై 21వ తేదీ ఈక్విటీ ఇంటిలిజెన్స్‌ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ 18.8మిలియన్ల షేర్లను కొనుగోలు చేసింది. జివికె పవర్‌లో 1.19 శాతం వాటా కొనుగోలు చేసింది. ఒక్కొక్క వాటాధర రూ.9.61గా నిలిచింది. బల్క్ డీల్‌లో ఈ కొనుగోళ్లు జరిగాయి. ఏస్ ఇన్వెస్టర్ పొరింజు వెలియాత్‌ఈక్విటీ ఇంటిలిజెన్స్ ఇండియాకు సిఇఒ వ్యవస్థాపకులుగా ఉన్నారు. జేపీ గ్రూప్ కంపెనీలు, జైప్రకాష్ పవర్ వెంచర్స్, జైప్రకాష్ అసోసియేట్స్ 37శాతం, 36శాతం చొప్పున పెరిగాయి. జైప్రకాష్ అసోసియేట్స్‌లో ఏస్ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 25మిలియన్ల వాటాలను లేదా మొత్తం 1.03శాతం వాటాలను కొనుగోలు చేసారు. ఏప్రిల్ జూన్‌త్రైమాసికంలో కంపెనీలకు ఈకొనుగోళ్లు కలిసొచ్చాయి. జుబిలియంట్ ఫుడ్ వర్క్స్ 52వారాల గరిష్టస్థాయికి చేరింది. రూ.1339 బిఎస్ ఇంట్రాడేలో జరిగింది. 39శాతం ఈ నెలలోనే పెరిగిందని అంచనా. జెఎఫ్ఎల్ 11శాతం వార్షికవృద్ధి రాబడుల్లో నమోదుచేసింది. 6.5శాతం డొమినోస్ స్టోర్‌సేల్స్ పరంగా కూడా వృద్ధి కనిపించింది. నిర్వహణ మార్జిన్లు కూడా 224బేసిస్ పాయింట్లు పెరిగి 11.7శాతంగా ఉంది. జుబిలియంట్ ఫుడ్‌వర్క్స్ క్విక్ సర్వీస్ రెస్టారెంట్ పరంగా 1100 స్టోర్లు పని చేస్తున్నాయి. రానున్న త్రైమాసికాల్లో వీటిపనితీరు మరింత మెరుగుపడుతుందని అంచనా. నష్టాలతో ఉన్న స్టోర్లను మూసివేయడం వల్ల జెఎఫ్ఎల్ మార్జిన్ మరింత మెరుగుపడింది. రానున్న కాలంలో స్టోర్ల విస్తరణ కూడా 6.5శాతం పెరుగుతుందని బిఎస్‌ఇ స్టాక్ నిపుణులు పేర్కొంటున్నారు.



పొదుపు డిపాజిట్లపై ఎస్‌బిఐ వడ్డీరేట్ల తగ్గింపు

అదేదారిలో మరికొన్ని బ్యాంకులు

ముంబయి, జూలై 31: భారతీయస్టేట్ బ్యాంకు రెండంచెల వడ్డీరేట్ విధానాన్ని పొదుపుఖాతాలపై ప్రకటించింది. జూలై నుంచే అమలులోకి వచ్చేవిధంగా పొదుపుఖాతా నిల్వలు ఒకటిపైబడి ఉన్న పక్షంలో వడ్డీరేటు సాలీనా నాలుగు శాతంగా మాత్రమే ఉంటుంది. కోటి రూపాయలకులోపు ఉన్న ఖాతాల్లో వడ్డీ రేటు 3.5శాతంగా ఉంటుందని ప్రకటించింది. ఈ ప్రకటన వెనువెంటనే కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగాయి. ఇంట్రాడేలో మరింత వృద్ధిచెంది రూ.313 స్థాయికిచేరాయి. ద్రవ్యోల్బణంలో తగ్గుదల నమోదుకావడం, వాస్తవ వడ్డీరేట్లు క్షేత్రస్థాయికి అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా చెపుతున్నారు. ఇదే విధానం మరికొన్ని బ్యాంకులు అమలుచేస్తాయని అంచనా. ఎస్‌బిఐ కూడా వడ్డీరేట్ల తగ్గింపుతో కొంత ఆదాచేస్తుందని సెంట్రమ్ వెల్త్‌మేనేజ్‌మెంట్ సిఇఒ కుంజ్ బన్సాల్ వెల్లడించారు.పొదుపుఖాతా డిపాజిట్లు ఎస్‌బిఐలో 2011జూన్ నుంచి ఇతర బ్యాంకులన్నింటికంటే ఎక్కువగా ఉన్నాయి. ఈ ఖాతాలు నాలుగుశాతం వడ్డీని అందిస్తున్నాయి. 90శాతం డిపాజిట్లు కోటిరూపాయల కంటే తక్కువ కేటాగిరీలోనే ఉన్నాయని ఎస్‌బిఐ ప్రకటించింది. దీర్ఘకాలంగా పొదుపు డిపాజిట్లపై వడ్డీరేట్లు తగ్గలేదని అంచనా. ఈ చర్యవల్ల బ్యాంకుకు దీర్ఘకాలంలో కలిసి వస్తుందని అంచనా. దీర్ఘకాలిక లాభదాయకతపరంగా కూడా బ్యాంకు ఎక్కువ లబ్దిపొందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇతర బ్యాంకులు కూడా ఇదేతరహా వడ్డీరేట్లు అమలుచేస్తాయని చెపుతున్నారు. మొత్తం 50బేసిస్ పాయింట్లు తగ్గించడం ఎక్కువ మొత్తమేనని కొందరు అంటున్నారు. పొదుపుఖాతాల డిపాజిట్ రేట్లు దీర్ఘకాలంగా మార్పులులేవని, ప్రస్తుత ద్రవ్యోల్బణ తీరుతెన్నులకు అనుగుణంగా బ్యాంకులు స్పందించాల్సిన అవసరం వచ్చిందని ఐడిబిఐ కేపిటల్ హెడ్ ఎకెప్రభాకర్ వెల్లడించారు. 2017లో కేబినెట్ ఐదు అసోసియేట్ బ్యాంకులను ఎస్‌బిఐలో విలీనంచేసేందుకు అనుమతించింది. ఈ విలీనం తర్వాత ఎక్కువగా శాఖల క్రమబద్ధీకరణ ముందుకు వచ్చింది. ట్రెజరీ కార్యకలాపాలద్వారా ఖర్చు ఆదా చేయడం, ఆడిట్, టెక్నాలజీ వంటి వాటిద్వారా ఆదాయం ఖర్చు నిష్పత్తికి అనుగుణంగా ఉండాలని నిపుణులు అంచనాలు వేస్తున్నారు. పొదుపుఖాతాలపై వడ్డీరేట్లు తగ్గింపు అనేది వ్యూహాత్మక కార్యాచరణగా తెలుస్తోంది. దీని వల్ల బ్యాంకుకు లాభాలు పెరుగుతాయి. ఎస్‌బిఐ కాసా నిష్పత్తి 45.58 శాతంతో సగటు కంటే ఎక్కువగా ఉంది. ప్రస్తుత చర్యవల్ల బ్యాంకు నికరవడ్డీ మార్జిన్లు మరింతగా పెరుగుతాయి. 2.84శాతంగా ఉన్నాయి. ఖచ్చితంగా ఈ చర్య వాణిజ్యపరమైన స్థిరత్వం కోసమేనని దీనివల్ల బ్యాంకు లాభదాయకత నిష్పత్తులు పెరుగుతాయని శామ్‌కో సెక్యూరిటీస్ జిమీత్‌మోడి అన్నారు.



కెమిస్టులు, డ్రగ్గిస్టులకు జియోజిఎస్‌టి

హైదరాబాద్, జూలై 31: అఖిలభారత కెమిస్టులు, డ్రగ్గిస్టుల సమాఖ్య తాజాగా ఆర్‌జియో ప్రవేశపెట్టిన జియోజిఎస్‌టిని ఫార్మారిటైల్ రంగానికి వర్తింపచేయాలని నిర్ణయించింది. జిఎస్‌టి సువిధా ప్రొవైడర్లలో జియో కూడా ఒకటి. కెమిస్టులు, ఫార్మసీలు, పంపిణీదారులకు జిఎస్‌టి అమలువిధానంలో జియో జిఎస్‌టి ఎంతో సహకరిస్తున్నది. పన్నులరంగ ప్రాక్టీషనర్లు, వృత్తి నిపుణులకు సైతం జియోజిఎస్‌టి ఎంతో మేలుచేస్తున్నదని వారు చెపుతున్నారు. అంతేకాకుండా అనుమానాలు నివృత్తికి కాల్‌సెంటర్ సపోర్టు కూడా ఎక్కువ ఉంటుందని, టాల్‌ఫ్రీ నంబరును ఏర్పాటు చేసినట్లు జియో వెల్లడించింది. అఖిలభారత సంఘం అధ్యక్షుడు జెఎస్ షిండే మాట్లాడుతూ దేశ పన్నుల రంగంలో జిఎస్‌టి ఒక పరివర్తనపూర్వక కార్యాచరణ అనిఅన్నారు. దేశంలోని అందరు కెమిస్టులు డ్రగిస్టులకు సులువుగా టాక్స్‌రిటర్నులు దాఖలుచేయడం, ప్రస్తుతబిల్లింగ్ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు జియో జిఎస్‌టి ఎంతో అనువుగా ఉంటుందని అన్నారు. జియెజిఎస్‌టి సాఫ్ట్‌వేర్ పరిష్కారాలు ఏడాది కాలానికి అందుతాయి, అపరిమిత వాయిస్ 24ఐబి డేటాఏడాది కాలపరిమితితో అందుతుందని, జియో పై ఉపకరణాన్ని అందిస్తారు. ఫార్మసీలు, పంపిణీదారులు జియోజిఎస్‌టి కిట్‌ను జియో రిటైల్ ఔట్‌లెట్లనుంచి పొందవచ్చని అన్నారు. టోల్‌ఫ్రీ నంబరుకాల్‌చేసి కిట్‌ను పొందవచ్చని జియో వెల్లడించింది. స్టార్టర్ కిట్ రూ.1999కే అందిస్తున్నట్లు వివరించింది. పెద్ద ఫార్మా రిటైలర్లు, పంపిణీదారులు జిఎస్‌టి అమలుకు జియోజిఎస్‌టికి అనుసంధానం అవుతున్నారని ఇదొక మంచి పరిణామమన్నారు.



శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్టుఫైనాన్స్ నికరలాభం రూ.448.68 కోట్లు

చెన్నై, జూలై 31: శ్రీరామ్‌ట్రాన్స్ పోర్టుఫైనాన్స్ నికరవడ్డీ ఆదాయం తొలిత్రైమాసికంలో 17.65 శాతంపెరిగి 1585.20 కోట్లకు చేరింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 1347.39 కోట్లు ఉన్న నికరవడ్డీ ఆదాయం భారీ వృద్ధినినమోదు చేసింది. పన్నుల చెల్లింపుల అనంతరం నికర లాభాలు 19.94శాతంవృద్ధినిసాధించి 374.10 కోట్లనుంచి రూ.448.68 కోట్లకు పెరిగినట్లు అంచనావేసింది. ప్రతివాటాకు ఆదాయం రాబడులు కూడా19.95శాతంపెరిగింది. రూ.16.49 నుంచి రూ.19.78గా ఉన్నట్లు శ్రీరామ్ ట్రాన్స్ పోర్టు ఫైనాన్స్ వెల్లడించింది. మొత్తంనిర్వహణాస్తులు జూన్30వ తేదీనాటికి రూ.74,808.46 కోట్లనుంచివృద్ధిచెంది81,611.95కోట్లుగా ఉన్నాయి.

ప్యారిస్, ఆమ్‌స్టర్‌డామ్‌లకు జెట్‌ఎయిర్‌వేస్ ఆఫర్లు

హైదరాబాద్, జూలై 31: ఆమ్‌స్టర్‌డామ్, ప్యారిస్‌లకు ఫిక్స్‌డ్ వన్‌స్టాప్ రిటర్న్‌ఛార్జీలను జెట్ ఎయిర్‌వేస్ ప్రకటించింది. ఎకానమిక్లాస్‌లో రూ.39,990లు, ప్రీమియంక్లాస్‌లో రూ.99,990లుగా ప్రకటించింది. అంతర్జాతీయరూట్లలో నాన్‌స్టాప్ విమాన సర్వీసులు ప్రకటించింది. బెంగళూరు ఆమ్‌స్టర్‌డామ్, చెన్నైపారిస్ ముంబై లండన్‌రూట్లలో కూడా ఈ ఆఫర్లు లభిస్తాయని వెల్లడించింది. ఈ ఆఫర్‌ద్వారా సెప్టెంబరు 15వ తేదీ మొదలు అతిథులు, ప్రత్యేకమైనఅన్ని పన్నులు కలుపుకున్నటువంటి వన్‌స్టాప్ ఫ్లాట్ రిటర్న్‌పేర్లను ఎకానమిక్లాస్‌కు రూ.39,990లు, ప్రీమియర్‌ట్రావెల్‌కురూ.99,990లకే ప్రయాణాలుచేసే వీలు కల్పిస్తుంది. అమృత్‌సర్‌నుంచి ఆమ్‌స్టర్‌డామ్‌కు ఉన్న టికెట్‌ధరలతోనే పూణెనుంచి ప్యారిస్‌కు వెళ్లవచ్చని జెట్‌వెల్లడించింది. వచ్చే అక్టోబరు 29వ తేదీనుంచి చెన్నైపారిస్, బెంగళూరు ఆమ్‌స్టర్‌డామ్, ముంబై లండన్‌హీత్రూ నాన్‌స్టాప్ సేవలపై కూడా ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని భారత్‌ను యూరోప్‌లోని అన్ని నగరాలకు చేరువచేయడమే తమలక్ష్యంగాజెట్ ఎయిర్‌వేస్ వెల్లడించింది.



సైయింట్‌కు ఇండో అమెరికన్ ఛాంబర్ అవార్డు

హైదరాబాద్, జూలై 31: సాఫ్ట్‌వేర్ ఎగుమతిసేవల సంస్థ సైయింట్‌కు ఇండో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్పొరేట్ ఇన్నొవేషన్ అవార్డులభించింది. ఇంజినీరింగ్, ఉత్పత్తిరంగం, నెట్‌వర్క్, యాజమాన్య కార్యకలాపాల నిర్వహణలో అంతర్జాతీయంగా పేరు పొందిన సైయింట్‌కుకార్పొరేట్ ఇన్నొవేషన్ పరంగా అధునాతన సంస్కరణలు తెచ్చింది. ఇండో అమెరికన్ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డులు 13వ వేడుకల్లో ఈ అవార్డును ఎండి సిఇఒ కృష్ణబోదనపు స్వీకరించారు. సృజనాత్మకతకు సైయింట్‌చేస్తున్న నిరంతర కృషికి ఈఅవార్డు ఒకనిదర్శనమని అన్నారు. కార్పొరేట్‌సృజనాత్మకసేవల్లో సైయింట్‌కు ఉన్న ప్రతిభా నైపుణ్యాలకు నిదర్శనంగానే ఈ అవార్డుకు ఎంపికచేసినట్లు ఇండోఅమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీనివాసన్ వెల్లడించారు.



స్నాప్‌డీల్‌ను ఫ్లిప్‌కార్ట్ కొనుగోలు రద్దు

నిలిచిపోయిన విలీనం ప్రతిపాదనలు

ముంబయి, జూలై 31: ఇ-కామర్స్ సంస్థలు స్నాప్‌డీల్ ఫ్లిప్‌కార్ట్‌ల మధ్య జరుగుతున్న కొనుగోళ్ల సంప్రదింపులు చర్చలు నిలిచిపోయాయి. ఐదునెలలపాటు సుదీర్ఘస్థాయిలో చర్చలు, బోర్డు సమావేశాలు జరిగిన తర్వాత స్నాప్‌డీల్ ఫ్లిపఖ్‌కార్ట్ ఇచ్చిన ఆఫర్‌ను ముందు అంగీకరించి ఆ తర్వాత తిరస్కరించింది. భారత ఇ-కామర్స్ రంగంలో పునరేకీకరణకు ఏకైక లక్ష్యంగా నిలిచిన ఈ విలీనం నిలిచిపోయిందని స్నాప్‌డీల్ వెల్లడించింది. ఇకపై స్నాప్‌డీల్ స్వతంత్రంగా వ్యవహరిస్తుందని ప్రకటించింది. లక్షలాది మంది ఉన్న కొనుగోలుదారులు, విక్రేతల అభిరుచులకు అనుగుణంగా స్నాప్‌డీల్ వ్యవహరిస్తుందని సంస్థ ప్రకటించింది. ఇకపై జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంకు ఫ్లిప్‌కార్ట్‌లో సొంతంగా పెట్టుబడులు పెడుతుంది.స్నాప్‌డీల్ వ్యవస్థాపకులు కునాల్ బెహల్, రోహిత్ బన్సాల్‌లతో పాటు ఎర్లీస్టేజ్ ఇన్వెస్టర్ నెక్సస్ వెంచర్ పార్టనర్స, చిన్న చిన్న వాటాదారులు ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ వంటి సంస్థలు ఈ డీల్‌పై తమ అభ్యంతరాలు వ్యక్తంచేస్తూనే ఉన్నాయి. స్నాప్‌డీల్ ఇకపై స్వతంత్ర వ్యూహం అనుసరిస్తుందని నిపుణుల అంచనా. స్నాప్‌డీల్ తన ప్లాన్‌బివిధానంలో ఓపెన్ మార్కెట్‌ప్లేస్ సెటప్‌కు తీసుకురావాలని అంచనా వేస్తోంది. కంపెనీ ఇటీవలే ఆన్‌లైన్ వ్యాలెట్‌ఫ్రీఛార్జ్‌ను యాక్సిస్‌బ్యాంకుకు విక్రయించే డీల్‌ను ముగించింది. 60 మిలియన్ డాలర్లకు యాక్సిస్ బ్యాంకుకు విక్రయించింది. ఈ నగదు నిల్వలతో కంపెనీ కనీసం మరో నాలుగేళ్లు నడుస్తుందనం అంచనా. తన చివరి సందేశంలో స్నాప్‌డీల్ బాస్ ఉద్యోగులకు వర్తమానం ఇస్తూ యాక్సిస్‌బ్యాంకుకు మొబైల్ వ్యాలెట్‌ను విక్రయించామని తెలియజేసారు. అంతేకాకుండా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌పై మరింతగా వనరులు పెంచేందుకు ఈచర్యలు చేపట్టామని వివరించారు.కలారి, నెక్సస్ సాఫ్ట్‌బ్యాంకు ప్రతిపాదనను తిరస్కరించాయి. ఇకామర్స్ కంపెనీ 600 నుంచి 800 మిలియన్ డాలర్లుగా ఉంటుందన్న అంచనాలను తిరస్కరించింది. సాఫ్ట్‌బ్యాంకు ఇప్పటికే కంపెనీలో తన పెట్టుబడులను రద్దుచేసుకున్నది. ఫ్లిప్‌కార్ట్ కూడా అంతకుముందు కొనుగోలు ప్రతిపాదన 750 నుంచి 900 మిలియన్ డాలర్లకు ఆఫర్ ఇచ్చింది. సహవ్యవస్థాపకులు, నెక్సస్ పార్టనర్స్ వంటివారు ససేమిరా అన్నారు. స్నాప్‌డీల్ విలువలు అంతకంటే ఎక్కువగానే ఉన్నాయని, స్వల్పమార్పులకు డీల్‌నుముగించలేమని అన్నారు. స్నాప్‌డీల్ తీసుకున్న అన్ని నిర్ణయాలపై ఫ్లిప్‌కార్ట్ రక్షణ ఉండాలని డిమాండ్‌చేసింది. విలీనం జరిగిన రెండేళ్లతర్వాత స్నాప్‌డీల్ నిర్ణయాలు కంపెనీపై ప్రభావంచూపించకుండా ఉండాలని సూచించింది. స్నాప్‌డీల్ ఇన్వెస్టర్లు వైదొలిగేందుకునిర్ణయిస్తే నెక్సస్, కలారి పార్టనర్స్ వంటివారు కొంత వ్యవధిని కోరారు.



5వతేదీ వరకూ ఐటిఆర్‌కు గడువు

న్యూఢిల్లీ, జూలై 31: సాంకేతిక లోపాలు తలెత్తిన కారణంగాను, ఆధార్ లింకేజిపై సందిగ్ధత నెలకొనడంపై ప్రభుత్వం తాజాగా ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలును ఆగస్టు ఐదవ తేదీ వరకూ పొడిగించింది.పన్నుచెల్లింపుదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని 2016-17 ఆర్థిక సంవత్సరం పన్నురిటర్నులకు ఐదురోజులు గడువు పెంచినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు వెల్లడించింది. వాస్తవానికి తుదిగడువు సోమవారంతోనే ముగుస్తున్నది. సాంకేతిక లోపాలు, ఆధార్ అనుసంధానంపై అనిశ్చితి చోటుచేసుకోవడంతో కొంతమేర జాప్యం జరుగుతున్నట్లు సిబిడిటి గుర్తించింది. సాంకేతిక సమస్యల కారణంగా జాప్యం ఎక్కువ జరుగుతున్నదని, ఆదాయపు పన్నుశాఖ వెబ్‌సైట్ చేరువచేసుకునేందుకు మరింత జాప్యం జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. వీటన్నింటి దృష్ట్యా ఐటిశాఖ ఆదాయపు పన్నురిటర్నులను వచ్చే ఐదవ తేదీవరకూ పొడిగించవచ్చని వెల్లడించింది.

సబ్సిడీ సిలిండర్లపై ప్రతినెలా రూ.4 పెంపు!

న్యూఢిల్లీ,జూలై 31: ప్రభుత్వరంగంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇకపై ప్రతినెలా వంటగ్యాస్ సిలిండర్‌ధరలను రూ.4 చొప్పున పెంచుతాయి. వచ్చేఏడాది మార్చిమాసాంతానికి మొత్తం సబ్సిడీలను రద్దుచేసే లక్ష్యంతో ఈనిర్ణయం తీసుకున్నారు. కేంద్రపెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐఒసి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ కంపెనీలను సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్‌ధరలను 14.2 కిలోల సిలిండరుకు వాల్యూమ్‌పాయింట్ రూ.2 చొప్పున పెంచాలని సూచించామన్నారు. ప్రతి కుటుంబానికి 14.2 కిలోల సిలిండర్లను 12వరకూ సరఫరాచేస్తామని తదనంతరం నాన్‌సబ్సిడీకే కొనుగోలుచేయాల్సి ఉంటుందన్న ఉత్తర్వులు అమలులో ఉన్నాయి. ప్రభుత్వరంగంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్‌ధరలను రూ.2కు పెంచుకునేందుకు అధికారాలు కల్పించింది. ఇప్పటికే ఆయిల్‌కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్‌ధరలను పదిసార్లు పెంచాయి. గడచినజూన్‌30వ తేదీ ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్ ధరలను రూ.4చొప్పున పెంచుకునేందుకు అవకాశం ఇచ్చింది. జూన్ ఒకటవ తేదీనుంచే పెంచాలని సూచించింది. ప్రభుత్వ సబ్సిడీపూర్తిగా తొలగిపోయేంత వరకూ ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. అంతేకాకుండా 2018నాటికి సబ్సిడీని పూర్తిగా రద్దుచేస్తుందని తెలుస్తోంది. అప్పటినుంచి గ్యాస్‌కంపెనీలు రెండుసార్లు ధరలు పెంచడం వల్ల సిలిండరుకు రూ.32వరకూ పెరిగింది. గడచిన ఆర్నెల్లో ఇదే అతిపెద్ద పెంపుగా భావిస్తున్నారు తిరిగి జీఎస్‌టి హయాం ప్రారంభించడంతో ఈ ఉత్తర్వులు మరికొంత ఒత్తిడిని పెంచుతాయనడంలో సందేహంలేదు. ఢిల్లీలో సబ్సిడీతో ఉన్న 14.2 కిలోల సిలిండరు 477.46గా ఉంటుంది.గతేడాది జూన్‌లో ఈ సిలిండరు 419.18లుగా కొనసాగింది. ఇక నాన్‌సబ్సిడీ సిలిండరుగా ధరలు రూ.564గాఉంది. ఇక ఐదు కిలోల సిలిండరుధరలు రూ.86.54గా నిర్ణయించారు. మొత్తం వంటగ్యాస్ వాడకందారులు దేశంలో 18.11 కోట్లమంది వరకూ ఉన్నారు. వీరిలో 2.5 కోట్లమంది నిరుపేద మహిళలు ఉన్నారు. వీరందరికీ గడచిన ఏడాదిగాప్రధానమంత్రి ఉజ్వలయోజన కింద ఉచితంగాగ్యాస్‌కనెక్షన్లు పంపిణీచేసారు. నాన్‌సబ్సిడీ కస్టమర్లు 2.66 కోట్లమందివరకూ ఉన్నారు.



మేడిన్ ఇండియా జీప్ కంపాస్

ముంబయి, జూలై 31: ఫియట్‌క్రిస్లర్ ఇండియా తొలిసారిగా మేడిన్ ఇండియా జీప్ కంపాస్‌ను విడుదలచేసింది. ఢిల్లీ ఎక్స్‌షోరూంధరలుగా రూ.14.95లుగా ప్రకటించింది. ఎస్‌వియుగా చెపుతున్న ఈ వాహనాలు టెస్ట్‌డ్రైవ్‌లకు, బుకింగ్స్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న జీప్‌రిటైల్ ఔట్‌లెట్లన్నింటిలోను అందుబాటులో ఉంటుందని, కంపెనీ కూడా తన డీలర్‌నెట్‌వర్క్‌ను ఈఏడాది చివరినాటికి 60కి పెంచుతున్నట్లు ప్రకటించింది. 50కిపైగా సెక్యూరిటీ ఫీచర్లు, 30కిపైగ ఆ ప్రీమియం ఫీచర్లు, 20కిపైగా అత్యాధునిక టెక్నాలజీలతో జీప్ కంపాస్ తొలిసారిగా జాయింట్ వెంచర్‌లో పుణె సమీపంలోని కర్మాగారంలో ఉత్పత్తిచేసింది. 65శాతం స్థానికంగానే విడిభాగాలను సమకూర్చుకోవడం ప్రత్యేకత. జీప్‌ప్రెసిడెంట్ కెవిన్ ఫ్లిన్ మాట్లాడుతూ అనూహ్యస్పందన రావడంతో జీప్‌కంపాస్ ధరలను ముందుగానేప్రకటించామన్నారు. ఆగస్టు 6వ తేదీ నుంచి రిటైల్ ఔట్‌లెట్లకు అందుబాటులో ఉంటుందని ప్రీబుకింగ్స్‌తో జీప్ కంపాస్‌ను ముందుగా బుక్‌చేసుకునే సదుపాయం ఉందన్నారు. దీపావళి నాటికి పెట్రోలు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లను విడుదలచేస్తామని కెవిన్ ఫ్లిన్ వెల్లడించారు. మూడేళ్లపాటు వారంటీలేదా లక్ష కిలోమీటర్లు వారంటీ ఉంటుందని అలాగే ఉచితంగా రోడ్డుసైడ్ సహాయం ప్యాకేజిమూడేళ్లపాటు అందుతుందని అన్నారు. కస్టమర్లకు అదనపు వారంటీ ప్రోగ్రామం కూడా అందుతుంది. జీప్‌కంపాస్ విడిభాగాలను కస్టమర్లు రిటైల్ ఔట్‌లెట్లనుంచే పొందవచ్చని అన్నారు.



భూసార సంరక్షణకు 'కాయకల్ప్'

ముంబయి, జులై 31: ప్రభుత్వరంగంలోని ఇన్‌సెక్టిసైడ్స్ ఇండియా ఉత్పత్తిచేసిన కాయకల్ప్‌తో భూసారం మరింత పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రైతులకు ఎంతోమేలు చేస్తుందని సంస్థ ఎండి రాజేష్ అగర్వాల్ వెల్లడించారు. దీనివల్ల 25శాతానికిపైగా రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తుందన్నారు. భూసారాన్ని పునరద్ధరిస్తుందని, వరి వంటి కీలక పంటల సాగుకు ఎంతో అనువుగా ఉంటుందని ఆయన అన్నారు. కాయకల్ప్ విడుదలతోపాటు ఇన్‌సెక్టిసైడ్స్ సంస్థ దేశవ్యాప్తంగా రైతుల్లో అవగాహన పెంచేందుకు కొంత సదస్సులు నిర్వహిస్తుందన్నారు. గత ఏడాది దేశంలో 80 మిలియన్ టన్నుల వరకూ ఎరువులు వినియోగిస్తే ఆహారోత్పత్తుల దిగుబడులు 275 మిలియన్ టన్నులవరకూ ఉన్నాయన్నారు. ఎరువుల వినియోగం 55రెట్లు పెరిగిందని అన్నారు. రసాయ ఎరువుల వినియోగంవల్ల భూసారం తగ్గిపోతుందని, సేంద్రీయ సారం తగ్గకుండా ఉండేందుకు కాయకల్ప్‌ను వినియోగింలోకి తెచ్చినట్లు ఎండి అగర్వాల్ వెల్లడించారు. సురక్షిత ఆహారాన్ని వృద్ధిచేయండి అన్న ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా కాయకల్ప్‌ను వృద్ధిచేసినట్లు వివరించారు. కాయకల్ప్ వినియోగించిన తర్వాత నారుమళ్లస్థాయిలోనే వరిని 15-20రోజులకే తక్కువ మంది కూలీలతో నియమించవచ్చని అన్నారు. మార్కెటింగ్ జిఎంవికెగార్గ్ మాట్లాడుతూఉత్పత్తిపై వ500కుపైగా ట్రయల్స్ నిర్వహించామని మంచి స్పందన లభించిందనిఅన్నారు. భూమి కాయకల్ప్‌అభియాన్ కింద దేశవ్యాప్తంగా రైతులకు చేరువచేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వివరించారు. పంటలను ఆశించే తెగుళ్ల నాశిని గా ఉపకరిస్తుంది. భారత్‌లో కేవలం ప్రపంచ భూఉపరితలంలో కేవలం 2.5శాతం మాత్రమే ఉంది. దీన్ని బట్టి తక్కువ స్థలంలోనే ఎక్కువ ఆహార ఉత్పత్తులను పండించాలన్నది అత్యవసరమని వెల్లడించారు. ప్రత్యే కించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైతులకు ఈ కాయకల్ప్ ఎంతో అనువుగా ఉంటుందని ఇన్‌సెక్టిసైడ్స్ ఎండి వివరించారు.



మోడీని కొట్టే మొనగాడు లేడు

లాలూతో విడిపోవడం మినహా వేరే మార్గం కనిపించలేదు - ప్రధానిపై బీహార్ సిఎం నితీశ్ ప్రశంసల వర్షం

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త : ప్రధాని మోడీని ఓడించే మొనగాడు లేడని జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పేర్కొన్నారు. 2019లోనూ మళ్లీ ఎన్డీయేనే అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. రెండేళ్ల మహాకూటమికి గుడ్‌బై చెప్పి బిజెపితో చేతులు కలిపిన జేడీయూ అధినేతపై ఆర్జేడీ, కాంగ్రెస్ నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. కూటమి నుంచి వైదొలిగి సిఎం పదవికి రాజీనామా చేసిన నితీశ్ తిరిగి 12 గంటల వ్యవధిలోనే బీజేపీ మద్దతుతో అధికారాన్ని దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో మహా కూటమి నుంచి తానెందుకు విడిపోయానో చెబుతూనే, ప్రధాని మోడీ నాయ



కత్వంపై నితీశ్ ప్రశంసల వర్షం కురిపించారు. సోమవారం బీహార్ రాజధాని పాట్నాలో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడిన ఆయన మహా కూటమి విడిపోకుండా ఉండేందుకు ఎంతగానో ప్రయత్నించాననీ, అయితే, లాలూ వైఖరితో విసిగిపోయానని వ్యాఖ్యానించారు. దీంతో తమకు విడిపోవడం తప్ప మరో మార్గం కనిపించలేదన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌పై వస్తున్న అవినీతి ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని ఆయన తండ్రి లాలూప్రసాద్ యాదవ్‌ను చాలా సార్లు అడిగారు, అయినే వారు ఏ విషయాలనూ చెప్పేందుకు ముందుకు రాలేదని పేర్కొన్నారు. నేనెవరినీ రాజీనామా చేయమని అడగలేదు, కానీ తమపై వస్తున్న ఆరోపణలపై బహిరంగంగా మాట్లాడాలని మాత్రమే కోరాను. అయితే, వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఇక కూటమిని కొనసాగించడం కష్టమనిపించిందని వ్యాఖ్యానించారు. ఎన్డీయే నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం దేశ అభివృద్ధిలో అన్ని రంగాలలో దూసుకుపోతోంది. రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్నా కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. అసలు దేశంలో ఎన్డీయే కూటమికి ప్రత్యామ్నాయంగా తగిన రాజకీయ శక్తి తనకేదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. అందుకే బీజేపీతో జట్టు కట్టా ఇది బీహార్ ప్రజలు అభివృద్ధి చెందడానికి, రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగడంలో తన నిర్ణయం ఎంతగానో దోహదం చేస్తుందన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా సీఎం నితీశ్ కుమార్ వ్యక్తం చేశారు.

నిజాముద్దీన్ - కొచ్చివేలు ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని హెచ్.నిజాముద్దీన్ – కొచ్చివేలు మధ్య 18 ఏసీ స్పెషల ట్రైన్లతో పాటు బంద్ర – వెలంకణి మధ్య మరో రెండు స్పెషల్ ట్రైన్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. నిజాముద్దీన్ – కొచ్చివేలు ఏసీ ట్రైన్ వరంగల్, విజయవాడ మీదుగా బయలుదేరుతుండగా బంద్ర–వెలంకణి ట్రైన్ వాడి, గుంతకల్ మధ్య నడవనున్నట్లు తెలిపారు. వీటి వివరాలను రైల్వే అధికారులు సోమవారం వెల్లడించారు.

నిజాముద్దీన్ - కొచ్చివేలు - నిజాముద్దీన్

హెచ్.నిజాముద్దీన్ – కొచ్చివేలు (04426) సూపర్‌ఫాస్ట్ ఏసీ స్పెషల్ ట్రైన్ ప్రతి శనివారం సెప్టెంబర్ 2, 9, 16, 23, 30, అక్టోబర్ 7, 14, 21, 28 తేదీలలో హెచ్.నిజాముద్దీన్ నుంచి 5:55 గంట లకు బయలుదేరి ప్ర తి సోమవారం 11 గంటలకు కొచ్చివేలు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొచ్చివేలు – హెచ్.నిజాముద్దీన్ (04425) ప్రతి సోమవారం సెప్టెంబర్ 4, 11, 18, 25, అక్టోబర్ 2, 9, 16, 23, 30 తేదీలలో కొచ్చివేలు లో 23 గంటలకు బయలుదేరి ప్రతి బుధవారం 3 గంటలకు హెచ్.నిజాముద్దీన్‌కు చేరుకుంటుంది. ఒక ఏసీ ఫస్టు క్లాస్, ఐదు ఏసీ టు టయర్, పదకొండు ఏసీ త్రి టయర్, రెండు పవర్‌కార్ కోచ్‌లతో మాథూర, అగ్ర కాంట్, గ్వాలియర్, జాన్సీ, భూపాల్, ఇట్సార్, నాగ్‌పూర్, బాలార్షా, రామగుండం, వరంగల్, ఖమ్మం, విజయవాడ, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, కట్‌పాడి, జోలార్‌పేట, సీలం, ఎర్రోడ్, తిరుపూర్, కొయంబత్తూర్, పల్ ఘాట్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం,



తిరువాల్లి, చెంగనూర్, కన్యాకులం, కొల్లాం స్టేషన్ల మీదుగా బయలుదేరుతుంది.

బంద్ర - వెలంకణి - బంద్ర

బంద్ర – వెలంకణి(09027) స్పెషల్ ట్రైన్ ఆగస్టు 27న ఆదివారం బంద్రలో 22:50 గంటలకు బయలుదేరి మంగళవారం 12:30 గంటలకు వెలంకణికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వెలంకణి – బంద్ర (09028) స్పెషల్ ట్రైన్ అగస్టు 29న మంగళవారం 21:45 గంటలకు బయలుదేరి గురువారం 14:05 గంటలకు బంద్ర చేరుకుంటుంది. ఒక ఏసీ టు టయర్, రెండు ఏసీ త్రి టయర్, రెండు ఎ సీ త్రి టయర్, ఏడు స్లీపర్ క్లాసులు, ఆరు జనరల్ సెకండ్ క్లాస్, రెండు లగేజీ బోగీలతో వాసయ్ రోడ్, కల్యాణ్, లోనవాలా, పుణే. సోలాపూర్, గుల్బార్గా, వాడి, యాద్గిరి, రాయ్‌చూర్, మంత్రాలయం రోడ్, అదోని, గుంతకల్, గుత్తి, తాడిపత్రి, ముద్దనూర్, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, కొడూరు, రేణిగుంట, అరకోణం, కాంచిపురం, చెంగలపట్టు, విల్లుపురం, తిరువారూర్, నాగపట్నం స్టేషన్ల మీదుగా బయలుదేరుతుంది.

ఆగస్టు 31 డెడ్‌లైన్

ఆధార్‌తో పాన్ లింక్‌పై కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ : జులై 31, ప్రభాతవార్త : ఆధార్ కార్డుతో పాన్ కార్డును అనుసంధానం చేసుకునే గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఇందుకు ఆగష్టు 31 డెడ్‌లైన్ విధించింది. ఈ లోగా పాన్‌కార్డును ఆధార్‌తో లింక్ చేయకుంటే పాన్ కార్డు రద్దు అవుతుందని హెచ్చరించింది. ఆగష్టు 31 తర్వాత ఆధార్‌తో లింక్ చేయని పాన్ కార్డులు చెల్లవని ఆర్థిక మంత్రిత్వ శాఖ ట్విట్టర్ ద్వారా స్పష్టం చేసింది. ఆగష్టు 31 లోపు ఆధార్ నెంబర్‌తో లింక్ చేయని ఐటి రిటర్న్స్ కూడా చెల్లవని స్పష్టం చేసింది. 2017 వరకు ఎవరైతే పాన్ కార్డ్ కలిగి ఉంటారో వారంతా సెక్షన్ 139 ఏఏ, సబ్ సెక్షన్ 2 ప్రొవిజన్స్ కింద ఆధార్ నెంబర్‌ను పాన్ కార్డులకు లింక్ చేసుకోవాలని ఆదాయ పన్ను శాఖ ప్రకటించింది.

డబుల్ బెడ్ ఇళ్లకు రైల్వే భూమి కేటాయింపునకు కృషి

మంత్రి పద్మారావుకు దత్తాత్రేయ హామీ

హైదరాబాద్, జూలై 31,ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పేదలకు ఇళ్ళు నిర్మించటంకోసం రైల్వే భూములను ఇప్పించటానికి నా శాయశక్తుల కృషిచేస్తానని కేంద్రమంత్రి దత్తాత్రేయ అన్నారు. సికింద్రాబాద్ శాసనసభ్యుడు రాష్ట్రమంత్రి పద్మారావు సోమవారం దత్తాత్రేయను కలిసారు. సికింద్రాబాద్‌లో పేదలకు ఇళ్లు నిర్మించటానికి సహకరించాలని కోరారు. తెలంగాణా ప్రభుత్వం సిద్దంగా ఉన్నా భూమి అందుబాటులో లేక ఇళ్ళ నిర్మాణం ముందుకు సాగడం లేదని పద్మారావు దత్తాత్రేయ దృష్టికి తీసుకొచ్చారు. దీనికిస్పందింన దత్తాత్రేయ వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడారు. మౌలాలి, తార్నాకవద్ద ఉన్న 12 ఎకరాల 16కుంటల రైల్వేభూమిని ప్రభుత్వానికి అప్పగిస్తే దాదాపు నాలుగు వేల ఇల్లు నిర్మించి ఇచ్చే అవకాశముందని పద్మారావుచెప్పటంతో నాకు సంతోషమనిపించిందని దత్తాత్రేయ అన్నారు. ఈ భూమి చుట్టుపక్కల ఇళ్ల నిర్మాణం జరిగిపోయిందని అందువల్ల దీన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడంవల్ల పేదలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తమకు అప్పగించమని గతంలో రైల్వే మంత్రి సురేష్ ప్రభును కోరిందని అయితే ఈ భూమి 2007లోనే రైల్వే ల్యాండ్ డెవలప్మెంట్ అథారిటీకి ఇచ్చివేసి నట్లు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వనికి కేటాయించాలంటే కొంత ఇబ్బంది ఉందని రైల్వే అధికారులు తెలిపినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

డిజిపి కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త: తెలంగాణ డిజిపి కార్యాలయం ఎదుట ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మహిళ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన ఇది. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ఖమ్మం జిల్లా భద్రాచలంకు చెందిన సోని అనే మహిళ కుటుంబ సమస్యల కారణంగా డిజి పికి ఫిర్యాదు చేసుందుకు వచ్చింది. డిజిపి అనురాగ్ శర్మకు కూడా ఆమె ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే దీని తరువాత ఆమె బయటకు వచ్చిన తరువా డిజిపి కార్యాలయం బయటకు రాగానే ఫినాయిల్ తాగినట్లు తెలిసింది. ఆమెను వెంటనే వున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎర్రగడ్డలోని ఇఎస్ఐ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు వైద్యం అందిస్తున్న ఇఎస్ఐ వైద్యులు దీనిపై పోలీసులకు సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగు చూసింది. ఆమె ఆరోగ్యం కొంత ఆందోళనకరంగా నే వున్నా పరవాలేదని వైద్యులు చెప్పినట్లు సమాచారం. కాగా ఈ ఫిర్యాదుపై సెంట్రల్ జోన్ డిసిని జోయల్ డేవిస్ స్పందిస్తూ డిజిపి కార్యాలయం వద్ద ఆమె ఆత్మహ త్యయత్నానికి పాల్పడలేదని తెలిపారు. ఆమె డిజిపికి ఒక పిటిషన్ ఇచ్చిన మాట వాస్తవమేనని అయితే ఆమె మరో చోట ఈ అఘాయిత్యానికి పాల్పడి వుండవచ్చని ఆయన తెలిపారు. దీనిపై విచారణ చేస్తున్నామని డిసిపి వివరించారు.

రైలు ప్రయాణంలో ఇంటి భోజనమే మంచిది: రైల్వే బోర్డు చైర్మన్

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రైళ్లల్లో ప్రయాణించేటప్పుడు ప్రయాణీకులు ఇంటి నుంచే భోజనం తెచ్చుకోవడం ఉత్తమమని రైల్వే బోర్డు ఛైర్మన్ ఏకే మిత్తల్ తెలిపారు. ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనానికి మంచింది ఎక్కడ దొరకదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. రైల్వేలో సౌకర్యాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఇటీవల కాగ్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక భోజనం గురించి చెప్పాల్సిన అవసరమే లేదన్నారు. భోజనం బాగా లేదంటూ వేల కొద్ది ఫిర్యాదులు వస్తుంటా యని తెలిపారు. ఇటీవల పూర్వ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రయాణికుడికి అందించిన భోజనంలో బల్లి కన్పించింది. ఈ నేపథ్యంలో మిత్తల్ రైళ్లలో విక్రయించే భోజనాలపై స్పందించారు. రైలు ప్రయాణాలప్పుడు ఇళ్ల నుంచి భోజనం తెచ్చుకోవడమే మంచిదన్నారు. ప్రతి రోజు కోటి మందికిపైగా రైళ్లల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. వీళ్లందరికీ భోజనాలు అందించడం రైల్వేకు ఒక సవాలుగా మారింది. దీన్ని పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

మరో ఏడాదిలోగా బేస్ కిచెన్‌లను ఏర్పాటు చేసే పనిలో ఉన్నామన్నారు. ఈ క్యాట రింగ్‌పై కూడా దృష్టి పెట్టామన్నారు. రైళ్ళల్లో ఏసీ బోగీల్లో అందించే దుప్పట్లను కూడా తీసేయాలని రైల్వేశాఖ భావిస్తుందన్నారు. ఏసీ బోగీల్లో అందించే దుప్పట్లు సరిగా ఉతకడం లేదని కాగ్ పరిశీలనలో వెల్లడైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ ప్రతిపా దనను కేంద్రం పరిశీలిస్తోందన్నారు. దీనివల్ల ఆర్థిక భారం కూడా తగ్గుతుందన్నారు.

నేటి నుంచి పలు రైళ్లల్లో ఈ విధానం అమలు

రైలు ప్రయాణికులకు ప్రత్యామ్నాయ భోజన ఏర్పాట్లకు రైల్వేబోర్డు నిర్ణయించింది. బోర్డు నిర్ణయం మేరకు రైల్వే అధికారులు మంగళవారం నుంచి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సైతం రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రెండు దక్షిణ రాజధానికి చెందిన రైళ్ళతో సహా మరిన్ని రైళ్లల్లో ప్రయాణీకులు ఈ వెసులుబాటును పొందనున్నారు. ప్రధానంగా రాజధాని, శతాబ్ధి, దురంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో తప్పనిసరి క్యాటరింగ్ సర్వీసెస్ నియామావళికి బదులుగా ప్రత్యామ్నాయ క్యాటరింగ్ సర్వీసెస్‌ను అమలు చేయనున్నట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. అడ్వాన్స్ రిజర్వేషన్ సమ యంలో టిక్కెట్ల రిజర్వేషన్లతో పాటు క్యాటరింగ్ సర్వీసెస్ అవకాశాలను వినియోగించుకోవాల్సిన అవసరం లేదన్నారు. క్యాటరింగ్ అవసరంలేని వారి ప్రయాణీకుల టిక్కెట్లలో క్యాటరింజ్ సర్వీస్ ఛార్జీలను మినహాయింపు ఉంటుందన్నారు. ఆరు నెలల వరకు ఈ పథకం అమలులో ఉంటుం దన్నారు. ఆ తర్వాత మూడు నెలల తర్వాత దీనిపై సమీక్షించి తదుపరి నిర్ణయాలను తీసుకుంటామని రైల్వే అధికారులు వివరించారు.

మందగించిన కీలక రంగాల వృద్ధి!

న్యూఢిల్లీ, జూలై 31: మౌలికవనరులరంగంలో వార్షికవృద్ధి 0.4శాతంగా ఉన్నట్లుఅంచనా. ఒక్క జూన్‌నెలలోనే బొగ్గు,సిమెంట్,రిఫైనరీ రంగాల్లో వృద్ధిమందగించిందని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. కీలకరంగంల్లో వృద్ధి అంతంతమాత్రంగానే ఉంది. మేనెలలో అదే కీలకరంగాల వృద్ధి 4.1శాతంగా ఉంది. వాణిజ్యమంత్రిత్వశాఖ, పరిశ్రమల శాఖలు విడుదలచేసిన ఈ నివేదికలో లెనిమిది కీలకరంగాల్లో వృద్ధి 2.4శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థికసంవత్సరం మొదటిమూడునెలల్లో వృద్ధి మందగమనంతోనే ఉన్నట్లు అంచనా.

గడచిన ఆర్థికసంవత్సరం ఇవదేకాలంలో 6.9శాతంగా ఉంది. మొత్తం పారిశ్రామికరంగంలో కీలకరంగాలు 40శాతం వాటాను అందిస్తున్నాయి. కీలకరంగ ఉత్పత్తి మేనెలలో గణనీయంగాపెరిగింది. విద్యుత్‌రంగం, రిఫైనరీ ఉత్పత్తులు,సహజవాయురంగాల్లో అభివృద్ధి ఇందుకుకీలకమని తేలింది. జూన్‌నెలలో విద్యుత్‌రంగం కేవలం 0.7శాతంమాత్రమే పెరిగింది. ముడిచమురు ఉత్పత్తిలో కూడా మందగమనంతోనే ఉంది. 0.6శాతంమాత్రమే వృద్ధినమోదుచేసింది. ఇక బొగ్గు ఉత్పత్తి 6.7శాతంగా ఉంది. సిమెంట్ ఉత్పత్తి 5.8శాతంగా ఉన్నట్లు మంత్రిత్వశాఖలు ప్రకటించాయి.కీలకరంగాలపరంగా బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్‌రంగాలను పరిగణిస్తారు. వీటి వాటాపారిశ్రామిక ఉత్పత్తిలో 40 శాతానికిపైగా ఉంటుంది.

స్టాక్ మార్కెట్లలో బుల్‌రన్

రికార్డులు నమోదు చేసిన సెన్సెక్స్,నిఫ్టీ

ముంబయి,జూలై 31: స్టాక్‌మార్కెట్లు మరోసారి రికార్డులు అధిగమించాయి. భారతీయ స్టేట్‌బ్యాంకుడిపాజిట్ రేట్లను తగ్గిస్తున్నట్లుప్రకటించడం కొంత మేలు చేసింది. అలాగే ఇన్వెస్టర్లు రిజర్వుబ్యాంకు వడ్డీరేట్లు తగ్గిస్తుందన అంచనాలతో కొనుగోళ్లుపెంచారు. ఎన్ఎస్ఇ సూచీ 62.6 పాయిట్లుపెరిగి 10,077.10 పాయింట్లవద్ద స్థిరపడితే బిఎస్ఇ సెన్సెక్స్ 205.06 పాయింట్లుపెకరిగి 32,514.94 పాయింట్లవద్దముగిసింది. ఇక బిఎస్ఇ విభాగసూచీల్లో వినియోగరంగ ఉత్పత్తులసూచీ ఎక్కువ పెరిగి 1.86శాతం వృద్ధినమోదుచేసింది. మెటల్ 1.60శాతం,పిఎస్‌యు 1.66శాతం, కేపిటల్‌గూడ్స్ 1.4శాతంపెరిగాయి. ఇతరత్రాహెల్త్‌కేర్‌సూచీ 1.52శాతం, ఎఫ్ఎంసిజి 0.99శాతంగా దిగజారాయి. సెన్సెక్స్‌లో టాప్ ఐదు సంస్తల్లోభారతీయ స్టేట్‌బ్యాంకు 4.46శాతం, పవర్‌గ్రిడ్ 4.23శాతం, టాటాస్టీల్ 2.89శాతం, ఎల్అండ్‌టి 2.85శాతం, ఒఎన్‌జిసి 2.82శాతంపెరిగాయి. ఇతరత్రా సన్‌ఫార్మా 3.47శాతం, డా.రెడ్డిస్ 3.11వాతం, లూపిన్ 2.9శాతం, ఐటిసి 2.09శాతం, సిప్లా 1.18శాతం దిగజారాయి. భారతీయ స్టేట్‌బ్యాంకుషేర్లు కనీసం ఐదుశాతంపెరిగాయి. వడ్డీరేట్లను 50బేసిస్ పాయింట్లు తగ్గించి 3.5శాతానికి కుదించడమే ఇందుకుకీలకం. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్‌సూచీ ఎస్‌బిఐ ప్రకటన తర్వాత నాలుగుశాతం పెరిగింది. ఎల్‌అండ్‌టి షేర్లు నాలుగుశాతంపెరిగాయి. త్రైమాసికఫలితాల్లో 46శాతం నికరలాభాలు పెరగడమే ఇందుకుకీలకం. నిఫ్టీ ఫార్మాసూచీ 1.8శాతం దిగజారింది. ఫార్మారంగ స్టాక్స్ క్రమేపీ కోలుకున్నాయి. అమెరికాఎఫ్‌డిఎ కొన్ని ఉత్పత్తులపై ఆంక్షలు ఎత్తివేస్తుందన్న ప్రచారమే ఇందుకుకీలకం. డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్స్, సన్‌ఫార్మా వంటివి 3శాతం దిగజారాయి. భారతీయ రిజర్వుబ్యాంకు తన వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. రాయిటర్స్ వార్తాసంస్థ అంచనాలను చూస్తే ఖచ్చితంగా 25బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని అంచనా. డిబిఎస్‌గ్రూప్ రీసెర్చి విభాగం 25బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని వెల్లడించింది. ఇన్వెస్టరు కూడా ఆర్‌బిఐ వడ్డీరేట్ల తగ్గిపుపైనే ఎక్కువ ఆసక్తితో ఉన్నారు. ఆసియా మార్కెట్లపరంగాచూస్తే చైనా గణాంకాలు పటిష్టంకావడంతో కొంత సానుకూలంగా నడిచాయి. డాలర్ కొంతమేర పెరిగింది. అమెరికా రాజకీయ అనిశ్చితికారణంగా ఎగువ ప్రాంతంలో కొంత కట్టడిజరిగింది. ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైట ప్రాంతంలో 0.1శాతంపెరిగాయి. అమెరికా డౌజోన్స్ పారిశ్రామిక సగటు 0.15శాతం పెరిగింది.

బిసిలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే రిపబ్లిక్ పార్టీ లక్ష్యం

5న ఛలో 'ఢిల్లీ'కి - రాజకీయ రిజర్వేషన్లకు పూర్తి మద్దతు: కేంద్రమంత్రి రాందాస్ అథవాలే

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: జనాభా నిష్పత్తిలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే రిపబ్లిక్ పార్టీ లక్ష్యమని అందుకోసమే పోరాడుతుందని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి, రిపబ్లిక్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాందాసు అథవాలే హైదరాబాద్‌లో ప్రకటించారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, ఆయా సంఘాల నాయకులు గుజ్జరమేష్, నీల వెంకటేష్, నర్సింహాగౌడ్, రామకృష్ణ, రాజేందర్, కోట్ల శ్రీనివాస్, భూపేష్ సాగర్ కేంద్రమంత్రిని కలిసి పార్లమెంటులో బిసిలకు యాబై శాతం రిజర్వేషన్లు కల్పించాని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అసెంబ్లీ, పార్లమెంటులో బిసిలకు రిజర్వేషన్లు సాధించడానికి బిసిలు పెద్దఎత్తున పోరాటం చేయాలని కేంద్రమంత్రి రాందాస్ అథవాలేను ఆయా బిసి సంఘాల నాయకులు కోరారు. బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల గత డెబ్బై ఏళ్లలో బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. బిసి నాయకులు ఆర్. కృష్ణయ్య పట్టువదలని నాయకుడని ఆయన నాయకత్వంలో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు వదలని.. పోరాటయోధుడని కేంద్రమంత్రి ప్రశంసించారు. ఆర్. కృష్ణయ్య 44 ఏళ్ల నుండి సుదీర్ఘ పోరాటాలు. ఉద్యమాలు చేసి దేశంలో ఎక్కడాలేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో 6 వేల ఎస్సీ,ఎస్టీ, బిసి హాస్టళ్లు, 950 రెసిడెన్షియల్ పాఠశాలలు, వాటిలో 12 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా చదువుకునేందుకు అవకాశం కల్పించారని కొనియాడారు. అలాగే 30 లక్షల మందికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ వస్తుందని, స్కాలర్‌షిప్‌లు వస్తున్నాయనీ, స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ ఘనత ఆర్.కృష్ణయ్యకే దక్కుతుందని కేంద్రమంత్రి రాందాస్ ప్రశంసిచారు. ఈనెల 5న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి మంత్రి పూర్తి మద్దతు ప్రకటించారు. ఇతర పార్టీలతో మాట్లాడి వారి సహకారంలో రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు మద్దుతు ఇస్తామని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే హామీ ఇచ్చారు.



సోమవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి రాందాసు అథవాలేను కలిసిన బిసి సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తదితరులు

ముగిసిన ఫసల్ బీమా

వరికి వచ్చే నెల వరకూ గడువు

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గడువు సోమవారంతో ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 42 శాతం మంది రైతులు బీమాకు సంబంధించి ప్రీమియంను చెల్లించినట్లు అంచనా. వివిధ బ్యాంకుల్లో రైతులు రుణాలు తీసుకున్న సమయంలో అప్పుడే బీమా ప్రీమియంను కట్ చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకూ 9.10 లక్షల మంది వివిధ బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్నట్లు అధికారిక అంచనా. అలాగే రుణాలు తీసుకోని పలువురు రైతుల నుండి కూడా బీమా ప్రీమియంను అధికారులు వసూలు చేశారు. ఈవిధంగా దాదాపు 85 వేల మంది రైతుల వద్ద బీమా ప్రీమియంను వసూలు చేసినట్లు అంచనా. కాగా ప్రకృతి వైపరీత్యాలు, వడగంట్లు, వరద ముంపు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులకు బీమా యోజన ద్వారా ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చు. బీమా విషయంలో తెలంగాణ రాష్ట్రాన్ని 3 క్లష్టర్లుగా వర్గీకరించారు. అందులో క్లస్టర్–3లో జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలను చేర్చారు. మిగిలిన ప్రాంతాలను 1, 2 క్లస్టర్ల కింది విభజించారు. ఆయా ప్రాంతాల్లో పండించే వరి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, వేరుశెనగ, సోయాబీన్, పసుపు సాగును వ్యవసాయ శాఖ నోటిఫైడ్ చేసింది. నిర్ణీత ప్రీమియంలో ఖరీఫ్ పండించే ఆయా పంటలకుగాను 2 శాతం చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా వరి పంటలకు సంబంధించి వచ్చే నెల 31వ తేదీ వరకూ గడువు విధించగా, వరియేతర పంటలు మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, వేరుశెనగ, పసుపు పంటలకు ప్రీమియం చెల్లించాల్సిన గడువు సోమవారంతో ముగిసింది. రైతు యూనిట్‌గా పంటల బీమా పథకాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో ప్రతీ రైతు గడువు లోగా నిర్ణీత బీమా ప్రీమియం చెల్లించినట్లయితే పంట సాగు సమయంలో ప్రకృతివైపరీత్యాలు, భారీ వర్షాలు, వరద ముంపు తదితర సూచించబడిన కారణాలతో నష్టం వాటిల్లినట్లయితే బీమా ద్వారా పరిహారం పొందవచ్చు.

పార్టీ అధ్యక్షుడిగానే ఉంటా: అమిత్‌షా

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: కేంద్రమంత్రివర్గ విస్తరణలో భాగంగా అమిత్ షా కేబినెట్‌లోకి వస్తారంటూ వస్తున్న వార్తలపై ఆయన స్పందిం చారు.బిజెపి అధ్యక్షుడిగా తానుచాలా సంతృప్తిగాఉన్నానని, ఇలాగే కొన సాగాలనుకుంటున్నాననీ ఆయన స్పష్టం చేశారు. రాజ్యసభకు ఎన్ని కైనా కూడా ఇదే ప



దవిలో ఉండటానికి ఇష్టపడతానని అమిత్ షా పేర్కొన్నారు. అలాగే ఆయనకు మంత్రివర్గంలో కీలకమైన రక్షణ శాఖ మంత్రిగా ఇస్తారని వస్తున్న వార్తలను ఖండించారు. గుజరాత్ నుంచి అమిత్‌షా రాజ్యసభకు పోటీ చేస్తున్న నేపథ్యంలో ఈవార్తలు వచ్చాయి. అలాగే కేశవ్ ప్రసాద్ మౌర్య మీద వస్తున్న ఊహాగానాలకు కూడా ఆయన తెరతీశారు. కేశవ్ కూడా యూపి ఉప ముఖ్య మంత్రి పదవిలోక కొనసాగుతారని స్పష్టం చేశారు. దీంతో గుజరాత్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను, బీహార్ మహాకూటమి విచ్ఛిన్నం గురించి వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు నితీష్‌కుమార్ రాజీనామా చేసిన తర్వాతే బిజెపి ఆయనకు మద్దతు ఇచ్చిందని అమిత్ షా వెల్లడించారు.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

4న రాష్ట్ర 'రోడ్డు భద్రతా కౌన్సిల్' సమావేశం

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధరకాల కోటి వాహనాలు రహదారులపై తిరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, తద్వారా మరణాలను తగ్గించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు 2015లో 'రోడ్డు భద్రతా కౌన్సిల్'ను ఏర్పాటు చేసింది. దీని వార్షిక సమావేశం ఈనెల 4న హైదరాబాద్‌లో జరగనుంది. ఈ సమావేశ సన్నాహక సమీక్ష సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి డా.పి. మహేందర్‌రెడ్డి నిర్వహించారు. ఇందులో ఆర్ అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మ, టిఎస్ ఆర్టీసీ ఎండి జివి.రమణారావు, రవాణాశాఖ, అర్ అండ్‌బి, ఆర్టీసీ, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో ఈ అంశాలను చర్చించారు. ప్రధానంగా 2016లో 22,815 రోడ్డు ప్రమాదాలు జరిగి 7వేల మంది మృతి చెందగా..23 వేలమందికి గాయాలైనట్లు రూ.30 కోట్ల జరిమానాలు విధించినట్లు, 6609 కేసులు రద్దు చేసినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అలాగే ఈ ఏడాదిలో ఇప్పటివరకు 12 వేల కేసులు నమోదుకాగా రూ.15.58 కోట్ల జరిమానాలు విధించారు. సుప్రీంకోర్టు రోడ్డు భద్రతకు రూ.37 కోట్లను పోలీసుశాఖకు కేటాయించారు. వీటితో స్పీడ్‌లేజర్‌గన్స్,బ్రీత్ అనలైజర్స్, పోలీసు పెట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇంకా రోడ్డు ప్రమాదాల నివారణకు హైవేలమీద



అనుమతుల్లేని లిక్కర్ షాపులను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాద బాధితుల ప్రాణరక్షణకు 2, 3 దశల్లో..కామారెడ్డి నిజామాబాద్, మహబూబ్ నగర్, హైదరాబాద్‌ల్లోని 'ట్రామా కేర్ సెంటర్లను విస్తరించనున్నారు. కొత్తగా మరో 10 ట్రామ్ కేస్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల సహకారంలో ప్రమాదాల నివా రణకు అవగాహనకోసం లఘుచిత్రాల ప్రదర్శన, పోటీలు నిర్వహించడం, హెల్మెట్ వాడకం పెంచడం, రోడ్డు భద్రతా చట్టాలను అతిక్రమించ కుండా చూడటం వంటి చర్యలను అమలు చేయనున్నారు. వేగ ప్రమాదాల నియంత్రణకు టిఎస్ ప్రభుత్వం చర్యలు..స్పీడ్ బేకర్లు, మలుపు గుర్తులు ఏర్పాటు, 22 ప్రమాద ప్రాంతాల్లో మరమ్మతులు చేశారు. మొత్తం 111 ప్రమాద ప్రాంతాలను గుర్తించారు. రోడ్డు సేఫ్టీ ఫండ్‌ను ఏర్పాటు చేశారు.రోడ్డు భదత్రపై ప్రత్యేక విభాగం ఏర్పాటు, శాశ్వతప్రాతిపదికన పనిచేసే లీడ్ ఏజెన్సీ ఏర్పాటు, సిఎం కేసిఆర్‌తో చర్చించి ప్రత్యేక సమావేశం పెట్టి అథారిటీని ఏర్పాటు చేయనున్నారు. ప్రమాద బాధితులను ఆదుకునేందుకు ట్రామాలను ప్రమాదాలు ఎక్కువ జరుగుతోన్న జాతీయ రహదారులతో అనుసంధానం చేయనన్నారు. నల్గొండలో 1033 నెంబర్ 108కు అనుసంధానం చేసి సహకరించిన తరహాలో రాష్ట్రంలో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కొత్తగా వస్తున్న 2001-02 వాహనాలను వినియోగించాలని, టోల్‌గేట్ 108లను పనిచేయాలని, మరో 20 ఈ వాహనాలను ఎన్‌మెచ్, స్టేట్ హైవేలపై ఏర్పాటు చేయాలని నిర్ణయిచారు. కొత్తగా 20 ఐసియులను వివిధ జిల్లాల్లో ట్రామా కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ప్రమాద బాధితులకు ఉచితంగా రక్తనిధి, కేంద్రాలు మరింత పటిష్టం చేయాలనీ, కంప్యూ టరైజేషన్ లైసెన్స్ సెంటర్ల ఏర్పాటు, ఆటోమెటిక్ టెస్టింగ్స్ సెంటర్ల విస్తరణ, ప్రజల ఆవగాహన, లఘు సినిమాలు పోటీలు, చర్చా వేదికలు, ఎంవిఐ సంఖ్యనుపెంచడం, వేగ నియంత్రణ చేయడంలాంటి అనేక చర్యలపై ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు.

వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి కాళేశ్వరం పూర్తి చేయాలి

❖ జూన్ వరకు పనులన్నీ పూర్తి, ఖరీఫ్‌లో గోదావరి జలాలను పొలాలకు తరలించాలి

❖ హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా ఇదే ప్రాజెక్టు, వీలైనంత త్వరగా పూర్తి చేసి ఆసియాలో రికార్డు నెలకొల్పాలి

❖ అధికారులు, విదేశీ కంపెనీల ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు మూడు పంపుహౌజ్‌ల నిర్మాణాన్ని 2018 మార్చి చివరిలోగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మంత్రి టి.హరీష్‌రావు ఆదేశించారు. 2018 జూన్ కల్లా మొత్తం పనులను పూర్తి చేయాలని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై మంత్రి హరీష్‌రావు సోమవారం జల సౌధలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన పంపులు, మోటార్లు, ఇతర ఎలక్ట్రో మెకానికల్ వస్తువుల ఉత్పత్తి కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. ఇండియాతో పాటు ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, చైనా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, జర్మనీ తదితర దేశాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఆయా కంపెనీలతో ఒప్పందం చేసుకున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు సైతం హాజరయ్యారు. ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం త్వరిత గతిన పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మేఘా సంస్థను మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం సాగునీటి కోసమే కాదని ప్రథమ ప్రాధాన్యత కింద హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చనుందన్నారు. ఈ ప్రాజెక్టుతో మిషన్ భగీరథ పథకాన్ని అనుసంధానం చేసి 2017 డిసెంబర్ కల్లా తాగునీటి సరఫరా చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పంపులు, బ్యారేజీలు, షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయడం కూడా తెలంగాణకు అత్యంత ముఖ్యమన్నారు. ఈ ప్రాజెక్టును ఒక సవాలుగా తీసుకొని షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసే ఉద్దేశంతో పంపులు, మోటార్లు ఇతర సాంకేతిక పరికరాలను యుద్ధప్రాతిపదికన త్వరగా సమకూర్చుకోవాలని ఎలక్ట్రికల్ సంస్థకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పంప్ హౌజ్‌లకు సంబంధించిన సివిల్ పనులన్నీ వేగంగా తో చేయాలన్నారు. యంత్ర పరికరాలన్నీ సకాలంలో సరఫరా చేయాలని ఆయా దేశాల వ్యారు ఫ్యాక్టరీ సంస్థలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పంపులు, మోటార్లు సరఫరా చేయడంతో పాటు వాటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదన్నారు. చారిత్రాత్మక కాళేశ్వరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసి ఆసియాలోనే రికార్డు నెలకొల్పాలని మంత్రి సంబంధిత ఏజెన్సీలను కోరారు. 2018 జూన్ కల్లా ప్రాజెక్టును పూర్తిచేసి ఖరీఫ్ సీజన్లో గోదావరి జలాలు తెలంగాణ పొలాలకు తరలించాలన్నది సీఎం ఆకాంక్ష అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత కీలకమో, తెలంగాణకు ఇది జీవనాడిగా ఎలా మారనున్నదో మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు పంప్‌హౌజ్‌ల నిర్మాణం పూర్తి చేయడానికి నిర్ణీత కాల వ్యవధిని ఇది వరకే ఖరారు చేశారు. వాటికి అనుగుణంగా చేపట్టాల్సిన పనులపై కార్యాచరణ ప్రణాళికలను ఖరారు చేయాలని ఆదేశించారు. సివిల్ పనులను పూర్తి చేయడం, మూడు పంపింగ్ స్టేషన్లలోనూ పంపులు, మోటార్ల సరఫరా, వాటి బిగింపు షెడ్యూల్, మోటార్ల టెస్టింగ్, విద్యుత్ ట్రాన్స్ మిషన్ లైన్ల ఏర్పాటు, సబ్ స్టేషన్ల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్‌మిషన్ల ప్రస్తుత పరిస్థితులపై ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. డ్రై రన్ చేపట్టడానికి మొదటి పంపు ఏర్పాటు షెడ్యూల్‌తో పాటు ఇతర పంపుల నిర్మాణానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఖరారు చేసేందుకు ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశం కావాలని మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. మొత్తం మూడు పంపింగ్ స్టేషన్లు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేయాల్సిన బాధ్యత ఎంఇఐఎల్ వారి దేనని స్పష్టం చేశారు. సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎస్.కె.జోషి, ఇఎన్‌సీ ఎస్.మురళీధర్‌రావు, కాళేశ్వరం సీఈ ఎన్.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఎత్తిపోతల సలహాదారు పెంటా రెడ్డి, సీఈఓఓడీ నరేందర్‌రెడ్డి, ఓఎస్‌డీ దేశపాండేలతో పాటు పంపుల మ్యానుఫ్యాక్చర్ కంపెనీ ఆండ్రిట్జ్ (ఆస్ట్రియా), జైలం వాటర్ సొల్యూషన్స్ (అమెరికా), మోటార్ల తయారీ దారులు ఎబీబీ ఇండియా లిమిటెడ్, (ఫిన్లాండ్, స్విట్జర్లాండ్), డబ్ల్యూఇజీ ఇండస్ట్రీస్ (బ్రెజిల్), వాల్స్ తయారీదారులు సెవర్న్ గ్లూకోస్ (చైనా), హుబీ హాంగ్‌చెంగ్ (చైనా) ప్రతినిధులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న ప్రొ. కోదండరామ్

జిఎస్టీ వల్ల కొత్త బీడి కంపెనీలు రాకపోగా ఉన్న కంపెనీలు మూతపడే ప్రమాదం: కోదండరామ్

హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 31, ప్రభాతవార్త: బీడీ కార్మికులకు కనీస వేతరాలు చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ బీడీ వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ బీడీకి 160పైసలు పెంచిన ప్రభుత్వం బీడీ కార్మికుల వేతనాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 9లక్షల మంది బీడీ కార్మికులుంటే 3లక్షల 85వేల మందికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని ఆందోళణ వ్యక్తం చేశారు. బీడీ కార్మికులందరికి సముచిత వేతనం ఇవ్వడంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, పెన్షన్‌ను రూ.2000లకు పెంచాలని కోరారు. జీఎస్టీ వల్ల కొత్త బీడీ కంపెనీలు రాకపోగా ఉన్న కంపెనీలు మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విధానాల వల్ల సిగరేట్ లాంటి పెద్ద కంపెనీలకే మేలు జరుగుతుందని, చిన్న కంపెనీలు మూతపడే ప్రమాదం ఉందన్నారు. పురుషులకంటే ఎక్కువగా మహిళా నిరుద్యోగులే ఎకు ్కవగా ఉన్నారని, వారికి కుట్టుమిషన్లు వంటి వాటిపై శిక్షణ ఇస్తే స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, యూనియన్ అధ్యక్షుడు ఎం.డి.ఖాజామోహినుద్దీన్, రాష్ట్ర కోశాధికారి జి.అనురాధ, కార్యదర్శి ఆరెల్లి కృష్ణ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు: మంత్రి తలసాని



హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలకు దిగజారుతున్నారనీ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. సోమవారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దళితుల గురించి మాట్లాడే అర్హత కా ంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల సంఘటన గురించి ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ నాయకులు కావాలని దొంగ రాజకీయాలు చేస్తున్నారనీ, కొత డ్రామాకు తెరతీశారని దుయ్యబట్టారు. దళితులు బిసి, అణగారిన వర్గాల సంక్షేమాన్ని అధికారంలో ఉన్నంతకాలం విస్మరించి, నేడు దళితులపై కపటప్రేమ చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ముందుగా తమ పార్టీలో ఉన్న దళిత నాయకుల పురోభివృద్ధిని జీర్ణించుకునే స్థితిలోలేరని, వారి మనుగడకు అడ్డుపడటం మానేయాలని సూచించారు. 40 ఏళ్ల పాలనలో అణగారినవర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మీరేమి చేశారో..మూడేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఏమీ చేసిందో చర్చకు సిద్ధమా? అని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సవాల్ చేశారు. అధికారంలో ఉన్నంతకాలం నాయకులు తమ పదవులను కాపాడుకునేందుకే సరిపోయిందని విమర్శించారు. నేరెళ్లలో ఉన్న వాస్తవ పరిస్థితులనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణన దృష్టిలో పెట్టుకుని పోలీసుశాఖ అకకడ 144 సెక్షన్‌ను విధించిందని గుర్తుచేశారు. అక్కడ ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే ఇప్పటివరకు 200 కేసుల నమోదు చేశారని ఆయన చెప్పారు. గత ప్రభుత్వాలు కూడా అనేక సందర్భాల్లో శాంతిభద్రతల దృష్టా 144 సెక్షన్‌ను అమలు చేసిన విషయాన్ని గుర్త చేశారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేటీ టూ పిజీ ఉచిత నిర్బంధ విద్య అమలుల్లో భాగంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తుందని, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో అమలుజరుగుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల దేశం మొత్తం హర్షిస్తుందన్నారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోఎసం ఓవర్సీస్ పథకం అమల్లోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వం ధర్నాలను అడ్డుకోదని..సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లో జేఏసి చైర్మన్ కోదండరామ్ ఆదివారం నిర్వహించిన సభను ప్రభుత్వం అడ్డుకున్నదా? అని ఒక విలకరి అడగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి యాదవ్ సమాధానం ఇచ్చారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న కారణంగానే ప్రభుత్వ ఆదాయం పెరిగిగిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, కల్తీ పదర్థాల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. సిఎం కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తరుచూ కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ నుంచి రాహుల్‌గాంధీ వరకు కుటుంబ పాలన కొనసాగడం లేదా? అని ప్రశ్నించారు. ప్రతిరోజు పత్రికల ముందు గగ్గోలు పెట్టే పిసిసి అధ్యక్షుడి ఇంటో 2 పదవులు ఉన్న విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. సిఎం కుటుంబం ఉద్యమంలో పాలుపంచుకున్నారనీ, అధికారంలోకి వచ్చాక పదవుల్లోకి రాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతల డ్రామాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలని కాంగ్రెస్ నేతలకు శ్రీనివాస్‌యాదవ్ హితవు పలికారు.

మతోన్మాద శక్తుల వల్ల ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం: సురవరం



హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: దేశంలో మతోన్మాద శక్తుల వ్ల ప్రజాస్వామ్యం, లౌకికవాదాలకు పెను ప్రమాదం ఏర్పడిందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. సీపీఐ ప్రధాన కార్యాలయంలో ముఖ్ధూంభవన్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శుల రెండవ రోజు వర్క్‌షాప్‌లో సురవరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు ందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల బీహార్ పరిణామాలతో పాటుగు జరాత్‌లో రాజ్యసభ సీటు కోసం ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్ర భుత్వం అపహాస్యం చేస్తుందని విమర్శించారు. బీహార్ ప్రజలు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా నితీష్‌కుమార్ నేతృత్వంలోని మహా కూటమికి ప్రజలు అధికారం అప్పజెప్పితే నితీష్‌కుమార్ దాన్ని లెక్కచేయకుండా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించమే కాకుండా కూటమిలోని కాంగ్రెస్, ఆర్‌జేడీ సైతం ఖాతరు చేయకుండా మరుసటి రోజు బీజేపీతో చెట్టాపట్టాలెసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయడం అప్రజాస్వామికమన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్ఎస్, మతతత్వశక్తుల దుష్టపన్నాగాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాడాలన్నారు. పార్టీ, ప్రజా సంఘాలు గ్రామీణ ప్రాంతం నుండి విస్తరించాలని పార్టీ కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చా డ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పాతరపెట్టి నియంతృత్వ పాలనను కేసీఆర్ కొనసాగిస్తున్నా రని ఆరోపించారు. రాష్ట్రంలో భూ కుంభ కోణాలు, కల్తీ వ్యాపారం, ఇసుక మాఫియా, డ్రగ్స్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయన్నారు. వీటిని ఆరికట్టడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్క్‌షాప్‌లో పలువురు సీపీఐ నేతలు పాల్గొన్నారు.

కెటిఆర్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకు కుట్ర!

ఎంపి బాల్క సుమన్, ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్యే రమేష్

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: ఢిల్లీ యాక్షన్..గలీ యాక్షన్‌తో కేటిఆర్ ఇమేజ్‌ను డ్యామేఘ్ చేసేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయనీ టిఆర్ఎస్ ఎంపీ బాల్కసుమన్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆరోపించారు. తెలంగాణ సమాజాన్ని కులాల వారీగా చీల్చి రాజకీయ లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని వారు విమర్శించారు. టిఆర్ఎస్ఎల్పీలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేరెళ్ల ఘటనకు కులం రంగుపులిమి ప్రజలను పక్కదారి పట్టించడానికి సోమవారం సిరిసిల్లలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరును, చేసిన విషప్రచారాన్ని, ప్రభుత్వంపై కేసిఆర్ కుటుంబంపై విద్వేషపూర్వకంగా జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

60రోజులు మూడు అంశాలతో ప్రజల ముందుకు వైఎస్సార్సీ

ఆగస్టు 11 నుంచి అక్టోబరు 25వ తేదీ వరకు: ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు ఎండగడుతూ, ప్రజల్లోకి మరింత చొచ్చుకుని వెళ్లేందేకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే ఇప్పటికే అన్న వస్తున్నాడు పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు. దీంతో పాటు గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న ఆలోచనతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. మూడు అంశాల్లో 60రోజుల పాటు కార్యక్రమాలను చేయాలని నిర్ణయించారు. సోమవారం వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 175 నియోజకవర్గాల సమన్వయం కర్తలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను ఎంఎల్‌సి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న వస్తున్నాడు పేరుతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టబోయే పాదయాత్రకు ముందుకు అరవై రోజుల్లో మూడు అంశాలతో పార్టీ కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆగస్టు 11 నుంచి 29వ తేది వరకు నవరత్నాల సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార క్రమంలో భాగంగా పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న ఇళ్లను పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు కలవాల్సి ఉంటుందని, నవరత్నాల హామీల ప్రాధాన్యం గురించి ప్రజలకు వివరించాలని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఇంతకుముందు పార్టీ విడుదల చేసిన ప్రజా బ్యాలెట్ గురించి అడగాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమం ఎంతకు వచ్చిందనే దానిపై బూత్‌స్థాయి కమిటీలను పిలిచి నియోజకవర్గం కన్వినర్ విచారిస్తూ ఉండాలన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 2వ తేది వరకు వైఎస్సార్ కుటుంబం పేరుతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడు తున్నామని వివరించారు. ప్రజలను వైఎస్సా ఆర్ కుటుంబలోకి ఆహ్వానించి, సభ్యులుగా నమోదు చేసే విధంగా సంప్రదించాలని వైఎస్సార్సీ శ్రేణులకు సూచించారు. సభ్యత్వం తీసుకునేందుకు మొగ్గే చూపే వారు పార్టీ ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే వారికి తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ వాయిస్‌తో మేసేజ్ వస్తుందన్నారు. తరువాత తమ పార్టీ కార్యకర్తలు వారిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకుంటారన్నారు. సభ్యత్వానికి ఎటువంటి రుసుము అనేది లేదని స్పష్టం చేశారు. దీంతో పాటు నవరత్నాల హామి కరపత్రం ప్రతి ఇంటికి ఇవ్వడం, ప్రజా బ్యాలెట్ పేపర్ మరోసారి అభిప్రాయం తీసుకుంటారని తెలిపారు. అనుకూలంగా స్పందించిన ఇంటికి ఇక స్టిక్కర్ అతికిస్తారని, దీని ద్వారా తమకు ఎంతమంది అనుకూలంగా ఉన్నారనేది తెలుస్తుందన్నారు. వ్యతిరేకంగా ఉన్న వారిని ఆకట్టుకునేందుకు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలనే దానిపై నిర్ణయం తీసుకునేందుకు ఇది ఉపయోగపడుతుం దన్నారు. విజయశంఖరావం అక్టోబర్ 2వ తేది నుంచి 25 వరకు జరుగుతుందని ఉమ్మారెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు పోలింగ్ బూత్ పరిధిలో సమావేశాల పెట్టుకుని జగన్ పాద యాత్రపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

టిడిపి తెచ్చింది ఐటి హబ్బులు..టిఆర్ఎస్ ఇచ్చింది డ్రగ్స్ పబ్బులు!

- బంధువులను అరెస్ట్ చేయించి సిఎం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- డ్రగ్స్‌వ్యాపారాన్ని నిరసిస్తూ రేవంత్‌రెడ్డి పాదయాత్రలో ఉద్రిక్తత



సోమవారం హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: డ్రగ్స్ కేసులోని ప్రముఖుల పేర్లను బయటపెట్టవద్దని విచరణాధికారి అకున్ సబర్వాల్‌పై ఒత్తిడి తీసుక వస్తున్నది ఎవరో తేల్చాలని టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యాపారాన్ని నిరసిస్తూ సోమవారం లిబర్టీ అంబేద్కర్ విగ్రహం నుంచి నాంపల్లి అబ్కారీ భవన్‌దాకా ఆయన పాదయాత్ర నిర్వహించే ప్రయత్నం చేశారు అయితే పోలీసులు అంబేద్కర్ విగ్రహం సమీపానే రేవంత్ బృందాన్ని అడ్డుకొని అరెస్ట్‌చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా టిటిపి నాయకులు, పోలీసులకు తీవ్ర వాగ్వాదం జరిగి పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారింది. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇతరరాష్ట్రాలు నిషేధించిన డిజేషోలను హైదరాబాద్‌లో నిర్వహించడంతో పాటు వాటికి టూరిజం శాఖ నిధులను మళ్లించిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి హయంలో హైదరాబాద్‌కు ఐటి హబ్బులు తీసుకవస్తే, టిఆర్ఎస్ హయాంలో క్లబ్బులు, పబ్బులు తీసుకువచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. డ్రగ్స్ దందాపై తాము అందించిన సాక్ష్యాధారాలను ఎందుకు పట్టించుకోవడం లేదని సిఎంను నిలదీశారు. ఉమ్మడి ఏపిలో హైదరాబాద్‌లో పబ్బుల సంఖ్య 10కి మించకపోగా తన మూడేళ్ల పాలనలో టిఆర్ఎస్‌ప్రభుత్వం 57 పబ్బులకు అనుమతులిచ్చిందని విమర్శించారు. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాలన్నీ క్లబ్బులతో నిండిపోయాయన్నారు. సిఎం బంధువు, కేటిఆర్ బావమరిది రాజేంద్రప్రసాద పాకాల ఈవెంట్స్ నౌ అనే సంస్థను ఏర్పాటుచేసి దాని ద్వారా ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన డిజేల షోలను ఏర్పాటు చేయడంతోపాటు డ్రగ్స్, మద్యం తాగి ఊగి ఈకార్యక్రమాలకు 15 ఏళ్ల స్కూలుపిల్లలను కూడా అనుమతించారనే విషయం తాము సాక్ష్యాధారాలతో ప్రభుత్వం ముందు పెట్టామన్నారు రాజేంద్రప్రసాద్ పాకాల సంస్థ ఆధ్వర్యంలో గత మూడేళ్లలో 10కి పైగా అంతర్జాతీయ డిజేషోలను ఏర్పాటు చేశారని, రాష్ట్ర టూరిజం శాఖ ఈకార్యక్రమాలకు స్పాన్సర్ చేస్తూ కోట్లాదిరూ.లను ప్రజాధనాన్ని ఆడ్రగ్స్ ప్రేరిపిత వ్యాపారానికి గుమ్మరించిందని రేవంత్ ధ్వజమెత్తారు. డ్రగ్స్ వ్యాపారంలోను, డ్రగ్స్ వినయోగవేదికలైన పబ్బుల నిర్వహణలోనూ భాగస్వామ్యం కలిగిన తన బంధువులను కూడా అరెస్ట్ చేయించడం ద్వారా సిఎం కేసిఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం ఇదేనన్నారు. డ్రగ్స్ వ్యాపారంలో భాగస్వాములైన వారిని ఎవరినైనా వదిలేదిలేదని సిఎం చెబుతుంటే డ్రగ్స్ కేసులో ఇంకా అనేకమంది ప్రముఖులు ఉన్నారని అయితే వారిపేర్లు బయట పెట్టవద్దని తనపై ఒత్తిడిలు వస్తున్నాయనీ విచారణాధికారి అకున్ సబర్వాల్ చెబుతున్నారని ఆయన గుర్తచేశారు. సిఎం పట్టుకోమని చెబుతుంటే వారిపేర్లను కూడా బయటపెట్టవద్దని అధికారులపై ఒత్తిడితెచ్చే అవకాశం ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు.

అందుకే అకున్‌పై ఒత్తిళ్లు తెస్తున్నది ఎవరో బయటపెట్టాలని రేవంత్ డిమాండ్ చేశారు. ఈపాదయాత్రలో టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అధికార ప్రతి నిధులు వేం నరేందర్‌రెడ్డి, సతీష్‌మాదిగ, టిఎన్ ఎస్ఎఫ్ అధ్యక్షుడు చిలుక మధుసూధన్‌రెడ్డి, సిటీ కో కన్వీనర్ మేకల సారంగపాణి, కార్యాల య కార్యదర్శి అమర్‌నాథ్‌బాబు, టిఎన్ఎస్ఎస్ నాయకులు రవీందర్, ప్రగడపు ప్రసాద్, రంగరాజు, వినయ్, రాములు తదితరులు ఉన్నారు.

నగరంలో మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం

హైదరాబాద్ (బేగంపేట) జూలై 31,ప్రభాతవార్త: గంజాయిని ఇంట్లో నిల్వచేసి అమ్మకాలు సాగిస్తున్న ఓ ఇంటిపై సనత్‌నగర్ పోలీసులు దాడిచేసి మూడున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఓబాలుని అరెస్ట్ చేసారు.గంజాయి వ్యాపారం చేస్తున్న మరో ఇద్దరు కీలక సూత్రధారుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. సోమవారం సాయంత్రం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాలానగర్ డీసీపి సాయిశేఖర్ ఏసీపి గోవర్ధన్, ఇన్స్‌పెక్టర్ వెంకటరెడ్డిలు వివరాలను వెల్లడించారు. సనత్‌నగర్‌లోని ఓ ఇంట్లో గంజాయి వ్యాపారం జరుగుతుందంటూ సమాచారం అందుకున్న పోలీసులు ఇన్స్‌పెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆ ఇంటిపై దాడిచేసారన్నారు. రాజేశ్వరీ అనే మహిళ ఉస్మాన్ అలియాస్ జహంగీర్ అనే మరో వ్యక్తితో కల్సి పాతబస్తీనుంచి పెద్ద మొత్తంలో గంజాయిని తీసుకువచ్చి స్థానికంగా విక్రయిసొ ్తుదన్నారు. గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో ద్వారా కావాల్సిన వారికి విక్రయిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటుందన్నారు.గంజాయి అవసరమైన వారు ఫోన్ చేస్తే వెంటనే తన కుమారుడు (12)తో వారికి గంజాయిని సరఫరా చేయించేదన్నారు.ఈ సమాచారం అందుకుని పోలీసులు గంజాయి విక్రయించే బాలుడుని అదుపులోకి తీసుకుని విచారించగా ఇంట్లో దాచిన మూడున్నర కిలోల గంజాయి విషయం బయట పడిందన్నారు. ఈ సమాచారం తెల్సుకున్న రాజేశ్వరీ,ఉస్మాన్‌లు పరారయ్యారన్నారు. కేసు నమోదు చేసుకుని నిందితులకోసం గాలిస్తున్నట్లు డీసీపి సాయిశేఖర్ తెలిపారు. దాడిచేసిన గంజాయి రాకెట్ గుట్టు రట్టు చేసిన సబ్‌ఇన్స్‌పెక్టర్లు కె.కృష్ణ, జె.వెంకట్, ఈశ్వర్, సంజీవులను డీసీపి అభినందించారు.

4041 మున్సిపాలిటీల్లో స్వచ్ఛ్ సర్వేక్షన్-2018 నిర్వహణ

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: స్వచ్ఛ్ సర్వేక్షన్-2018 నిర్వహనను దేశంలో ఉన్న 4041 మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం ప్రకటించింది. 2017 స్వచ్ఛ్ సర్వేక్షన్‌ను 434 నగరాల్లో చేపట్టగా ఈ సారి 4041 నగరాల్లో పారిశుధ్య, నగరాభివృద్ధికి చేపడుతున్న స్వచ్ఛ్ కార్యక్రమాలకు 2000 మార్కులు కేటాయించి సర్వే నిర్వహించనున్నారు. అయితే 2018 స్వచ్ఛ్ సర్వేక్షణ్‌కు చేపట్టిన ప్రామణిక మార్గదర్శకాల్లో అత్యధికంగా జిహెచ్ఎంసి చేపట్టిన కార్యక్రమాలు ఉండటం గమనార్హం. 4041 పట్టణాలు, నగరాలను జనాభా, విస్తీర్ణం ఆధారంగా పలు విభాగాలుగా విభజించి స్వచ్ఛ్ సర్వేక్షణ్ నిర్వహించే అంశంలో మరింత స్పష్టత రావాల్సి ఉంది. 2018 సర్వేకుగానూ ప్రజాభిప్రాయ సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. 2017లో మొత్తం రెండు వేలమార్కులకు ఉండగా, ప్రస్తుతం 4000 మార్కులు చేపట్టనున్నారు. కేటాయించారు. నాలుగువేల మార్కుల్లో ప్రధానంగా స్వచ్ఛ్ కార్యక్రమాలపై నగరవాసుల ఫీడ్‌బ్యాక్‌కు అత్యధికంగా 40శాతం(1600)మార్కులు, నగరంలో చేపట్టిన పలు స్వచ్ఛ్ కార్యక్రమాలు, వాటి ప్రభావంపై అందజేసే నివేదికలకు 35(1400), స్వచ్ఛ్ సర్వేక్షన్‌కు సమర్పించిన డాక్యుమెంట్లకు, క్షేత్రస్థాయి పరిశీలనలో తేడా ఉంటే నెగటీవ్ మార్కులు కూడా ఉండటం ప్రత్యేకత, 2017లో స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో జిహెచ్ఎంసి అమలు చేసిన పలుల వినూత్న కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. ఓపెన్ గార్బేజ్ పాయింట్ల ఎత్తివేత, రెండు డస్ట్‌బిన్‌ల పంపిణీ విధానం, స్వచ్ఛ్ ఆటోల ద్వారా చెత్తను వేర్వురుగా సేకరణ, దోమల నివారణపై చైతన్య కార్యక్రమాలు, స్వచ్ఛ్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కల్పించే ప్రచార అవగాహన కార్యక్రమాలు ప్రత్యేకంగా మార్కులను కేటాయిస్తూ స్వచ్ఛ్ భారత్ మిషన్ ప్రకటించింది. మొదటి సారిగా జనవరి 2016లో 73 నగరాల్లో మైసూర్ మెదటి స్థానం, 2017లో 434 కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో జిహెచ్ఎంసి మొదటి స్థానంలో నిలిచింది. 2018 స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో దేశంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లలో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ్ భారత్ మిషన్ ప్రకటించింది.

విక్రంగౌడ్ కాల్పుల కేసులో మరో కోణం

- సినీ పక్కీలో సుఫారి ఇచ్చి తనపైనే కాల్పులు చేయించుకున్నట్లు పోలీసులకు ఆధారాలు
- టాస్క్‌ఫోర్స్ అదుపులో ముగ్గురు కిరాయి హంతకులు, నేడు మిస్టరీ వీడే అవకాశం?

హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి ముఖేష్ కుమారుడు యువజన కాంగ్రెస్ నేత విక్రం గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనలో కొత్త ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. ఈ కాల్పుల ఘటనలో విక్రం గౌడ్ తూటాల గాయాలతో ఆసుపత్రి పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనను మొదట ప్ర త్యర్థులు కావాలని విక్రం గౌడ్‌ను కాల్చినట్లు అనుమానించిన పోలీసులు ఆ కోణంలో విచారించగా ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో ఆత్మహత్య కోణంలో ద ర్యాప్తు చేబట్టారు. విక్రం గౌడ్ చేతికి, చొక్కాకు గౌన్ ఫౌడర్ అంటి వుండడంతో ఇది ఆత్మహత్య యత్నంగా పోలీసులు భావించి ఇదే కోణంలో విచారణ చేబట్టారు. అ యితే కాల్పులకు కారణమైన తుపాకి లభించక పోవడంతో కేసు మిస్టరీగానే వుండి పోయింది. కాల్పుల ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా ఎలాంటి ఫలితాలు రా లేదు. మరోవైపు తనపై గుర్తు తెలియని ఇద్దరు దుండగులు హెల్మెట్లు ధరించి వచ్చి కాల్పులు జరిపారని విక్రం గౌడ్ పోలీసులకు వాంగ్మూలం ఇవ్వగా అతని సతీమణి షిఫాలి కూడా ఇదే మాటకు కట్టుబడి వుంది. విక్రం గౌడ్ దంపతులను ఒక దగ్గర వుంచి వేరు వేరుగా వుంచి విచారించినా పోలీసులకు వారి నుంచి ఇతర వివరాలపు రాబట్టలేక పోయారు. కాగా తాజాగా ఎపిలోని అనంతపురం వాసి స్థానికంగా కిరాయి హంతకుడుగా పేరున్న ఓ నేరగాడిని అనుమానంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అ దుపులోకి తీసుకుని విచారించగా విక్రం గౌడ్ తనపై సుఫారి ఇచ్చి కాల్పులు జరిపించుకున్నాడని చెప్పినట్లు తెలుస్తోంది. సినీ పక్కీలోనే ఇదంతా జరిగిందని, విక్రం గౌడ్ చనిపోకుండా వుండేందుకు గాయపడే విధంగా తాము అతని చేతులపై కాల్పులు జరిపామని, అయితే అనుకోకుండా ఒక బుల్లెట్ వీపు భాగంలో దూసుకు పోయిం దని ఇందుకుగానూ తనతో పాటు మరో ఇద్దరు వచ్చామని అతను చెప్పాడని సమాచారం. కాల్పులు జరిగే సమయంలో ఇంట్లోని సిసి కెమెరాలను స్విచాఫ్ చేయించా మని, దీంతో పాటు ఆ సమయంలో రోడ్డుపై పోలీసులు అమర్చిన సిసి కెమెరాలు పనిచేయకుండా వైర్లు కత్తిరించామని కిరాయి హంతకులు చెప్పారని తెలిసింది. తమ ఆదేశాల మేరకే కాల్పులు జరిగిన తరువాత ఇంట్లోని రక్తం మరకలను తుడిచి వేశారని వారు వెల్లడించారని సమాచారం. పీకలలోతు అప్పుల్లో కూరుకుపోయిన విక్రం గౌడ్ తనకు అప్పులు ఇచ్చిన వారి నుంచి తప్పించుకునేందుకు అవసరమైతే వారి నుంచి కొంత కాల వ్యవధి పొందేందుకు ఇలా చేసి వుంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కొంత కాలంగా తండ్రితో దూరంగా వుంటున్న విక్రం తన తండ్రిని బెదిరించడంతో పాటు ఇతర కుటుంబ సభ్యులను కూడా బెదిరించే క్రమంలోనే ఈ అఘాయిత్యానికి పాల్పడి వుంటాడని పోలీసులు భావిస్తున్నారు. అయితే టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో వున్న నిందితులు చెబుతున్న విషయాలను శాంతి భద్రతల పోలీసులు అన్ని కోణాల్లో పరిశీలిస్తూ బేరీజు వేస్తున్నారు. కాగా కిరాయి హంతకుల నుంచి ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో విక్రం గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనపై పోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదిక మంగళవారం పోలీసులకు అంద నుంచి. ఈ నివేదిక అందిన తరువాత కిరాయి హంతకుల వద్ద వున్న ఆయుధాలను పరిశీలించి కాల్పుల ఘటనపై పోలీసులు తుది అభిప్రాయానికి వచ్చే వీలుంది. మంగళవారం దీనిపై నెలకొన్న మిస్టరీ వీడే అవకాశాలున్నాయి.



కోహ్లీ సేనతో పోరుకి చండీమాల్ సిద్ధం

కొలంబో: భారత్-శ్రీలంక మధ్య జరిగిన తొలిటెస్టులో పలువురు లంక ఆటగాళ్లు గాయపడిన సంగతి తెలిసిందే. గాయాల కారణంగా ఇద్దరు ఆటగాళ్లు బ్యాటింగ్ కూడా చేయలేకపోయారు. టెస్టు ప్రారంభానికి ముందే ఆజట్టు సారథి దినేశ్ చండీమాల్ అనారోగ్యంతో దూరమయ్యాడు. న్యుమోనియాతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అనారోగ్యం నుంచి పూర్గిఆ కోలుకున్న ఛండీమాల్ రెండో టెస్టుకి అందుబాటులో ఉండే అవకాశాలు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఆగస్టు 3 నుంచి భారత్-శ్రీలంక మధ్య రెండో టెస్టు కొలంబోలో జరగనుంది. ఈసందర్భంగా శ్రీలంక క్రికెట్ మేనేజర్ సెలెక్టర్ అసంక గురుసిన్హా మాట్లాడుతూ తదుపరి టెస్టులో ఆడేందుకు దినేశ్ ఛండీమాల్ సిద్ధమవుతున్నాడు. గత రెండు రోజుల నుంచి బ్యాటింగ్ సాధన చేస్తున్నాడు. ఛండీమాల్ స్థానంలో బాధ్యతలు అందుకున్న రంగన హెరాత్ గాయం కారణంగా రెండో టెస్టులో ఆడేది లేనిదీ అనుమానమే అన్నారు. తొలి టెస్టులో వేలికి గాయం కారణంగా హెరాత్ బ్యాటింగ్‌కు దిగలేదు. తదుపరి టెస్టు ప్రారంభానికి సమయం ఉండటంతో హెరాత్ ఆడేదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తే చివరి నిమిషంలోనైనా అతన్ని జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.



మాన్‌సూన్ రెగెట్టాలో విజేతలు వైష్ణవి, గగన్

హైదరాబాద్: హైదరాబాద్ యాచ్ క్లబ్ నిర్వహించిన డెలాయిట్ మాన్‌సూన్ రెగెట్టా 2017 ఛాంపియన్ షిప్ ఆదివారం ముగిసింది. ఆప్టిమిస్ట్ గ్రీన్ ఫ్లీట్ విభాగంలో వైష్ణవి (యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్), గగన్ (త్రిష సెయిలింగ్ క్లబ్) విజేతలుగా నిలిచారు. మెయిన్ ఫ్లీట్ విభాగంలో నిత్య బాలచందర్, నీలానంద్ (తమిళనాడు సెయిలింగ్ సంఘం) ఛాంపియన్లయ్యారు. ఒమెగా విభాగంలో విజేతగా నిలిచిన వైజాగ్ జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కూడా సాధించింది. వైజాగ్ జట్టు తరుపున కోచ్ చిన్నారెడ్డి ట్రోఫీని అందుకున్నారు. ట్రోఫీల ప్రధానోత్సవ కార్యక్రమానకిఇ ముఖ్య అతిథిగా హాజరైన డెలాయిట్ ఇండియా ప్రతినిధి హరి కర్రా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పద్మశ్రీ శాంతి సిన్హా, అభిమన్యు పటాంకర్ పాల్గొన్నారు.



క్రికెట్ దక్షిణాఫ్రికాకు బిసిసిఐ షాక్

ముంబయి: మాదేశంలో మీ జట్టు పర్యటనను వెంటనే ఖరారు చేయండి. లేకుంటే మా ఆటగాళ్లను మీ ఐపిఎల్‌లో ఆడనివ్వం అంటూ రెండు నెలల కిందట దక్షిణాఫ్రికా (సిఎస్‌ఏ)...బిసిసిఐకి హెచ్చరికలు జారీ చేయడం గుర్తుండే ఉంటుంది. ఐతే అప్పుడేమి బదులివ్వకుండా వూరుకున్న బిసిసిఐ ఇప్పుడు సఫారీలకు పెద్ద షాకే ఇచ్చేలా ఉంది. ఈ ఏడాది చివర్లో మొదలవ్వాల్సిన భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటనపై సందేహాలు రేకెత్తించే నిర్ణయం తీసుకునేలా ఉంది బిసిసిఐ. ప్రస్తుతం భారత జట్టు శ్రీలంకలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి బదులుగా శ్రీలంక వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భారత్‌కు రావాల్సి ఉండగా ఈ ఏడాది నవంబరు-డిసెంబర్ నెలల్లోనే ఈ సిరీస్‌కు సన్నాహాలు చేస్తోంది బిసిసిఐ. ఈపర్యటనలో భారత్‌తో మూడుటెస్టులు, ఐదువన్డేలు, ఒక టీ20ఆడనుంది లంక. పాలనా పరమైన సంక్షోభం, అంతర్గత సమస్యలకారణంగా మునుపటితో పోలిస్తే బిసిసిఐలో దూకుడు తగ్గిననేపథ్యంలో క్రికెట్ దక్షిణాఫ్రికా సహా కొన్నిబోర్డులు తమను తేలిగ్గా తీసుకుంటుండటం గమనించే బోర్డు వైఖరి మార్చుకున్నట్లు తెలుస్తోంది. దక్షిణాఫ్రికాలో భారతజట్టు పర్యటనను సందిగ్ధతలోకి నెట్టడం ద్వారా ఆ దేశ బోర్డును కట్టడి చేయాలని బోర్డు భావిస్తున్నట్లుగా సంకేతాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో సిఏఎస్‌ఏ ఎలా స్పందిస్తుందో చూడాలి.

సఫారీలపై ఇంగ్లండ్ ఆధిపత్యం

మూడో టెస్టులో 239పరుగుల తేడాతో

సౌతాఫ్రికాపై ఇంగ్లండ్ విజయం

నాలుగు టెస్టుల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఇంగ్లండ్

లండన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఆధిపత్య పోరులో సొంతగడ్డపై ఇంగ్లాండ్ మళ్లీ పైచేయి సాధించింది. సుదీర్ఘ సిరీస్‌లో ఇప్పటికీ వన్డే, టీ20 సిరీస్‌లను చేజిక్కించుకున్న ఇంగ్లాండ్ తాజాగా నాలుగు టెస్టుల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. తొలి టెస్టులో ఇంగ్లాండ్ గెలిస్తే రెండో టెస్టులో భారీ తేడాతో గెలిచిన దక్షిణాఫ్రికా ఆ జట్టుకి గట్టి సవాల్ విసిరింది. దీంతో కెన్నింగ్టన్ ఓవల్ వేదికగా జరిగిన మూడో టెస్టుపై అమితాసక్తి నెలకొంది. కానీ సోమవారం ముగిసిన ఈ టెస్టులో 492పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా చివరికి 252 పరుగులకే కుప్పకూలింది. ఈ టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు బెన్ స్టోక్స్(112), అలిస్టర్ కుక్ (88) నిలకడగా ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో 353 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం బౌలర్ జోన్స్ (5/57) ధాటికి దక్షిణాఫ్రికా కేవలం 175 పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో 178 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించిన ఇంగ్లాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌ని 313/8 వద్ద డిక్లేర్ చేసి 492 పరుగుల లక్ష్యాన్ని సఫారీలకి నిర్దేశించింది. భారీ ఛేదనలో అందరూ విఫలమైనా, డీన్ ఎల్గర్ 228బంతుల్లో 20ఫోర్లతో 136 పరుగులతో ఒంటరి పోరాటంతో ఆకట్టుకున్నాడు. నాలుగో టెస్టు శుక్రవారం నుంచి జరగనుంది.



జుల్ఫికర్‌ను 45 సెకన్లలో ఓడిస్తా : విజేందర్



న్యూఢిల్లీ: ప్రొఫెషనల్ బాక్సర్‌గా మారిన తర్వాత ఇప్పటివరకు ఓటమంటూ ఎరగని విజేందర్ సింగ్ తన ప్రత్యర్థిపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబయిలో ఆగస్టు 5న జరిగే బిగ్‌ఫైట్‌లో తన చైనా ప్రత్యర్థి జుల్ఫికర్ మైమైతియాలిని 45 సెకన్లలో ఓడిస్తానన్నాడు. ఈ ఫైట్‌పై సోమవారం మీడియాతో మాట్లాడిన విజేందర్ చైనా వస్తువులతో బాక్సర్ జుల్ఫికర్‌కు సరిపోల్చాడు. చైనా వస్తువులు ఎక్కువకాలం మన్నవని, తాను కూడా 45సెకన్లలో మ్యాచ్ ఫినిష్ చేయడానికి ట్రై చేస్తానని స్పష్టం చేశాడు. ప్రత్యర్థిని 45 సెకన్లలో ఓడించేందుకు ప్రయత్నిస్తా. ఎందుకంటే చైనా ఉత ్పత్తులు ఎకు ్కవకాలం మన్నికగా ఉండవు మరి అని విజేందర్ అన్నాడు. విజేందర్ ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ ఛాంపియన్ కాగా, జుల్ఫికర్ ఓరియంటల్ సూపర్ మిడిల్ వెయిట్ ఛాంపియన్. డబ్ల్యుబిఓ ఆసియా పసిఫిక్ మిడిల్ వెయిట్ ఛాంపియన్ విజేందర్ గెలుపోటముల రికార్డు 8-0గా ఉండగా, డబ్ల్యుబిఓ ఓరియంటల్ సూపర్ మిడిల్ వెయిట్ ఛాంపియన్ జుల్ఫికర్ మైమైతియాలి నెంబర్ వన్ బాక్సరే. ఇద్దరూ ప్రొఫెషనల్ బాక్సర్లుగా మారిన తర్వాత ఓడిపోలేదు.

దీంతో వీరిద్దరూ తలపడే పోరుపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. మరోవైపు బౌట్ ముందే అతనిపై మానసికంగా పైచేయి సాధించడానికి విజేందర్ మాటల యుద్ధానికి దిగాడు. ఇద్దరూ ఈ బౌట్‌లో తమ టైటిల్స్‌ను పణంగా పెట్టి తలపడనున్నారు. గెలిచిన వాళ్లకు రెండు టైటిల్స్ దక్కనున్నాయి.

ఒలింపిక్స్ క్రికెట్‌కు ఐసిసి ప్రతిపాదన: ఆందోళనలో బిసిసిఐ



లండన్: ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉన్న ఆటల్లో క్రికెట్ ఒకటి. అలాంటి క్రికెట్‌కు ఒలింపిక్‌సలో మాత్రం చోటు దక్కలేదు. చివరిసారి 1900లో పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు లభించింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు 2024 ఒలింపిక్స్‌లో టీ20 క్రికెట్‌కు చోటు కల్పించాలని ఐసిసి భావిస్తోంది. ఈ విషయాన్ని ఐసిసి, ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసి) దృష్టికి తీసుకెళ్లింది. అయితే క్రికెట్ ఆడే దేశాలు అంగీకరిస్తే ఐఓసి బిడ్డింగ్ వేయాలని స్పష్టం చేసింది. దీని ప్రకారం ఐసిసిలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న బిసిసిఐ ఓకే చెబితేనే, ఐసిసి ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోనుంది. ఆదాయం పంపిణీ విషయంలో ఐసిసి తాను అడిగిన మొత్తంలో చెల్లించలేదు కాబట్టి ఒలింపిక్స్‌లో క్రికెట్ అనే అంశంపై బిసిసిఐ స్పందన అంతంత మాత్రంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు తమ అవసరం కోసం వచ్చి అడిగితే ఎలా అంగీకరిస్తామని బిసిసిఐలోని ఓ అధికారి స్పష్టం చేశారు. బోర్డులో చాలా మంది అధికారులు దీనిపై ఆసక్తి చూపడం లేదని ఆయన అన్నారు. బిసిసిఐని ఒప్పిస్తేనే ఈవిషయంలో ఐసిసి ముందడుగు వేయగలదు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత సులువుగా కనిపించడం లేదు. మరోవైపు క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో చేరిస్తే తమ స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతామన్న ఆందోళన కూడా బిసిసిఐలో ఉంది. ఒకవేళ ఒలింపిక్స్‌లో చేరితే, బిసిసిఐ కూడా ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ (ఐఓఏ) కిందికి రావాల్సి ఉంటుంది.

రవిశాస్త్రి రాకతో రూల్స్ మాయం



న్యూఢిల్లీ: భారత్ జట్టు దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం మాజీ కోచ్ అనిల్ కుంబ్లే పెట్టిన రూల్స్ క్రమంగా కనుమరుగు అవుతున్నాయా? అంటే అవుననే అంటున్నాయి టీమిండియా వర్గాలు. ఆటగాళ్లలో ఫిట్‌నెస్, క్రమశిక్షణ పెంచేందుకు గత ఏడాది కోచ్‌గా ఎంపికైన కొత్తలోనే అనిల్ కుంబ్లే కొన్ని రూల్స్‌ని జట్టులో ప్రవేశపెట్టాడు. ఎవరైనా ఒక ఆటగాడు గాయం కారణంగా జట్టుకి దూరమైతే, గాయం అనంతరం దేశవాళీ మ్యాచ్‌ల్లో ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకుని టీమిండియాలోకి పునరాగమనం చేయాలి. ఈ నియమంలో భాగంగానే సీనియర్ ఓపెనర్లు రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌లు సైతం దేశవాళీమ్యాచ్‌లు ఆడి ఛాంపియన్‌స ట్రోఫీ ఎంపికకి అర్హత సాధించారు. గత ఏడాది నవంబర్‌లో టెస్టు జట్టు వికెట్ కీపర్ సాహా సైతం ఈ పరీక్ష ఎదుర్కోకతప్పలేదు. అతను ఫిట్‌నెస్ నిరూపించుకునే వరకు పార్థీవ్‌కి టెస్టుల్లో అవకాశం కల్పించారు. కానీ తాజాగా గాయంతో దాదాపు నాలుగు నెలలు భారత్ జట్టుకి దూరమైన ఓపెనర్ కెఎల్‌రాహుల్ ఎలాంటి దేశవాళీ మ్యాచ్‌లు ఆడకుండానే డైరెక్ట్‌గా శ్రీలంకతో టెస్టులు ఆడేందుకు సిద్ధమయ్యాడు. జట్టు ప్రాక్టీస్ విషయంలో కూడా రవిశాస్త్రి ఎలాంటిరూల్స్ పెట్టడం లేదని స్వేచ్ఛగా వదిలేస్తున్నట్లు టీమిండియా సెలెక్టర్లు గత రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టింగ్‌లను బట్టే అర్థమవుతోంది.

అభిమానికి గుత్తా జ్వాల సీరియస్ వార్నింగ్

న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాల సోషల్ మీడియాలో ఓ అభిమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిక్కింలోని డోక్లామ్‌లో భారత్-చైనా సైన్యాల మధ్య ప్రతిష్టంభన నేపథ్యంలో గుత్తా జ్వాలపై కొందరు నెటిజన్లు విరుచుకపడ్డారు. ఆమెను దేశద్రోహి అనిఅభివర్ణిస్తూ ట్వీట్లు చేశారు. గుత్తా జ్వాల తల్లిది చైనా. టియాన్ జిన్‌లో ఆమె జన్మించారు. ఈనేపథ్యంలో కొందరు నెటిజన్లు ఆమెపై విరుచుకపడ్డారు. ఈ క్రమంలోనే గుత్తా జ్వాలకు, నెటిజన్లకు మధ్య ట్విట్టర్‌లో మాటల యుద్ధం నడిచింది. మీ తల్లి చైనీస్ కాబట్టే, మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారా? అని ఓ అభిమాని జ్వాలను అడగటంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. మాట్లాడేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించు అని గుత్తా జ్వాల అతడిని గట్టిగానే హెచ్చరించింది. వివరాల్లోకి వెళితే కొద్దిరోజుల క్రితం గుత్తా జ్వాల ఓ వీడియోని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అందులో జ్వాల తన సోదరితో కలిసి పాట పాడుతూ ఉండగా, వారి తల్లి ఇన్సి గుత్తా కూడా వీడియోలో కన్పిస్తారు. ఈ వీడియోను చూసిన ఓ అభిమాని మీ తల్లి చైనా నుంచి వచ్చారు కనుకే మీరు ఎల్లప్పుడూ ప్రధాని నరేంద్ర మోడీ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారు కదా అని ప్రశ్నించాడు. అంతేకాదు ఆ అభిమాని మీరు యాంటీ నేషనల్, యాంటీ మోడీ అని ఆరోపించాడు. దీంతో గుత్తా జ్వాల, ఆ అభిమాని మధ్య ట్వీట్ల యుద్ధం నడిచింది.

గుత్తా జ్వాల తీవ్ర ఆగ్ర హంతో ఏదైనా మాట్లాడే ముందు పలుమార్లు ఆలోచించుకో అనిఘాటుగా సమాధానం ఇచ్చారు. నీపై ఉన్న గౌరవం పోయింది. ఇకపై నా నుంచి నీకు ఎలాంటి సమాధానం లభించదు. నువ్వు ఏదైనా అడగదలుచుకుంటే నేరుగా ప్రశ్నించు. మన మధ్య సంభాషణల్లో నా తల్లిదండ్రుల గురించి ప్రస్తావన తీసుకవస్తే, నాలో మరో కోణం చూస్తావు. గుర్తుపెట్టుకో అని పేర్కొంది.



ఇలాంటి స్వాగతం ఊహించలేదు

సొంత గ్రామానికి చేరిన హర్మన్ ప్రీత్

మోగా: మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భారత్ ఫైనల్ చేరుకోవడంలో కీలకపాత్ర పోషించింది హర్మన్ ప్రీత్ కౌర్. ఇంగ్లాండ్ పర్యటన ముగించుకుని స్వదేశం చేరుకున్న హర్మన్ ఆదివారం తన సొంతింటికి చేరుకుంది. పంజాబ్‌లోని మోగాలో ఆమెకి ఘనస్వాగతం లభించింది. మోగా శివారులో నివసించే హర్మన్ కుటుంబం ఆమె రాక కోసం ఎంతగానో ఎదురు చూసింది. హర్మన్ వచ్చిన అనంతరం సోదరుడు గుర్జీందర్ ఆమెను ప్రేమతో కౌగిలించుకున్నాడు. బ్రదర్ ఎలా ఉన్నావు అంటూ హర్మన్ అతన్ని ఆప్యాయంగా పలకరించింది. అనంతరం కుటుంబసభ్యులతో హర్మన్ సరదాగా గడిచింది. ఈసందర్భంగా హర్మన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఈ తరహాలో నాకు ఘన స్వాగతం నాకు దక్కలేదు. నా సారథ్యంలో ఆసియా కప్ (టీ20 టోర్నమెంట్) గెలిచిన సమయంలో కూడా ఇంత స్పందన లేదు. నాకు అంతా కొత్తగా ఉంది. అభిమానులు బ్రహ్మరథం పడతారని నేను అసలు ఊహించలేదు. ఇప్పుడు చాలా గర్వంగా ఉంది. నా స్వంత గ్రామంలో జరిగిన ఈ ఘన స్వాగతాన్ని నేనెప్పటికీ మరిచిపోలేను అని చెప్పింది. విమానాశ్రయం నుంచి మోగా వచ్చే దారిలో పలువురు నన్నుగుర్తుపట్టారు. నా వాహనాన్ని ఆపి సెల్ఫీలు దిగాలని కోరారు. ఇప్పుడు నన్ను అందరూ గుర్తుపడుతున్నారు. మోగాలో ఉంటూ ఎన్నో టోర్నీలు ఆడాను. కానీ ఎన్నడూ ఇలా లేదు. ఇలాంటి అనుభూతి నా ఒక్కదానికే కాదు. ప్రపంచకప్ ఆడి వచ్చిన మహిళా క్రికెటర్లందరూ ఇలాంటి అనుభూతినే పొందుతున్నారు. చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుతం నా దృష్టి అంతా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ పైనే. దీన్ని మేము గెలవాలి. ఇది మా కల అని హర్మన్ వివరించారు. హర్మన్‌ను చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో అభి మానులు తరలివచ్చారు. హర్మన్ రాకను పురస్కరించుకుని స్థానికులు, రాజకీయ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రపంచకప్ టోర్నీలో భాగంగా సెమీ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆసీస్‌పై హర్మన్ 171 పరుగులతో అజేయంగా నిలిచి భారత్‌ను ఫైనల్‌కు చేర్చడంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం ఫైనల్లో ఆతిథ్య ఇంగ్లాండ్ చేతిలో 9 పరు గుల తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. ఫైన ల్లో ఓడిపోయినప్పటికీ మిథాలీసేన అద్భుత పోరాట ప్రదర్శన కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది.





జెంటిల్మన్‌గా ఉందాం: కోహ్లీ

న్యూఢిల్లీ: విలాసవంతమైన చేతి గడియారాల సంస్థ విడుదల చేసిన ఓ వీడియోలో మగవాళ్లు జెంటిల్‌మెన్‌గా ప్రవర్తించాలని విరాట్ కోరాడు. మహిళలు నాతో ఎప్పుడూ చెప్పే మాట..విరాట్ ఇది నీ టైం అని.. చరిత్ర పుటల్లో ఎక్కిన మనిషిగా నేను అందుకు గర్వపడతాను. కానీ...ఇప్పుడు సిగ్గుపడుతున్నా. మగవాళ్లు మహిళలతో ఎలా ప్రవర్తించాలో మరిచిపోతున్నారు. సమయం ఆసన్నమైంది. మనందరం జెంటిల్మన్‌గా ఉందాం అని ఆ వీడియోలో విరాట్ సందేశం ఇచ్చాడు.

ప్రత్యామ్నాయ అడవుల పెంపకంకోసం 2709 ఎకరాల భూసేకణ

హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రత్యామ్నాయ అడవుల పెంపకంకోసం 2709 ఎకరాల భూములను సేకరించాలని మంత్రులు టి.హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అడవులకోసం భూములను యుద్ధప్రాతిపదికన సేకరించాలన్నారు. ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణతోపాటు ప్రత్యామ్నాయ అడవుల పెంపకంకోసం సేకరించాల్సిన భూముల గురించి సచివాలయంలో మంత్రులు సోమవారం సమీక్షించారు. మొత్తం 2709 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి హరీష్‌రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియకోసం ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని సీతారామతో పాటు రోళ్లవాగు, పాలెంవాగు మీడియం ప్రాజెక్టులు ఇంకా ఎలిమినేటి మాధవరెడ్డి, దేవాదుల, కల్వకుర్తి, డిండి తదితర ప్రాజెక్టులు ఇంకా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణకు అటవీ అనుమతుల సమస్యలపై మంత్రులు సమీక్షించారు. ఈ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి హరీష్‌రావు కోరారు. సమావేశంలో ఇరిగేషన్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎస్‌కె.జోషి, ఈఎన్‌సీ మురళీధర్‌రావు, ఆటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఝా అదనపు పీసీసీఎఫ్ శోభ, వివిధ ప్రాజెక్టుల సిఇలు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, జూలై 31 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ ఫస్టు ఇయర్ విద్యార్థులకు శుభవార్తను తాజాగా అందించింది జేఎన్‌టియూ. ఇటీవల ప్రకటించిన ఈకోర్సు ఫలితాల్లో అనేక మంది విద్యార్థులు డిటెన్యూ అయ్యారు. దాంతో విద్యార్థులు, రాజకీయ పార్టీల నుంచి పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. దీంతో నిబంధనలను సడిలించి..కేవలం ఫస్టు ఇయర్ సెకండ్ సెమిస్టర్ విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు సోమవారం నిర్ణయించింది. ఈమేరకు ఒక ప్రకటనను కూడా విడుదల చేసింది. ఈపరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు జేఎన్‌టియూ రిజిస్ట్రార్ యాదయ్య వెల్లడించారు. సెకండ్, థర్డ్, ఫోర్తు ఇయర్ విద్యార్థులకు ఈవెసులుబాటును కల్పించే యోచన చేస్తున్నట్లు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.